www.jagritiweekly.com
సంపుటి : 76 సంచిక : 20 పుటలు : 52

# జాగృతి

కలి 5125 - శ్రీ శోభకృత్ ఫాల్గుణ పూర్ణిమ
25-31మార్చి 2024
వెల : ₹20/-



ముస్లిం మహిళల జీవితాలకు వెలుగునిచ్చినవారు మోదీయే!




- విభజన తప్పిదానికి విరుగుడు
- తమ రాష్ట్రాల్లో అమలు చేయరట!
- లక్ష మంది శరణార్థుల పడిగాపులు
- వ్యతిరేకులంతా దళిత ద్వేషులే!

## భారత్‌లో సీఏఏ

# వాస్తవాలు, వాగుళ్లు

జాగృతి చందాను చెల్లించడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను మీ మొబైల్‌తో స్కాన్ చేయండి. లేదా http://payit.cc/S18970 అని బ్రౌజర్‌లో టైప్ చేయండి.

76 ఏళ్లుగా వెలువడుతున్న జాతీయ తెలుగు వారపత్రిక



మా అమ్మానాన్న

శ్రీమతి&శ్రీ కాశెట్టి వసంత & కుమార్ లకు

# వివాహ వార్షికోత్సవ

(29 మార్చి) శుభాకాంక్షలు

Son:
**Dr. Kranthi Kiran,**
General Surgeon, M.S.

Daughter & Son-in-law
**Srilakshmi**
**Shravan Kumar**

# కాశెట్టి వారి వివాహ మహోత్సవ ఆహ్వానం







***Venue :***
***P.M. Convention Hall,***
***Near D Mart, Sitarampur,***
***Karimnagar.***

***Reception:***
***On Sunday 31st March 2024***
***at 7-00 pm. C.R.R. Gardens,***
***Balapur 'X' Roads,***
***RCI Road, Hyderabad.***

*We Solicit your gracious presence with family & friends on the auspicious marriage occasion of*

***Our Only Son***

Chi. ***Dr. Kranthi Kiran*** (MS General Surgery)

with

Chi.La.Sow. Dr. Pravinya MD (Pulmonology)

**(Eldest D/o. Smt. & Sri Pittala Padma-Ravinder)**

**Sumuhurtham:**

On Saturday 30th March 2024
at 11-35 a.m. "Mithuna Lagnam

*Invited by*
Smt. Kashetty Vasantha
Sri Kashetty Kumar

**డాక్టర్ కాశెట్టి కుమార్** MBA. L.L.B.. **Contact:9392644666, 9908671999**

ప్రజాస్వామ్య పరిరక్షణ సమితి అధ్యక్షులు, తెలంగాణ, ఆం.ప్ర. | మెర్సి ఫౌండేషన్ అధ్యక్షులు | కౌ ఫౌండేషన్ చైర్మన్

బిల్డర్ & సామాజిక వేత్త, **కాశెట్టి వసంత** B.A. - కె.వి.కె. ఎంటర్‌ప్రైజెస్ ప్రొపరెటర్

**Modern Education Rehabilitation Child and Youth (Foundation) | www. mercyeducation.org | http://organizationsavedemocracy.com/**

**A/No: 13411100002333, UNION BANK OF INDIA, Meerpet Branch, R.R.District, IFSC Code: UBIN0813419. Swift code: ANDBINBBHYD**


# జాగృతి.. ఒక మేలుకొలుపు.. ఒక వేకువ పిలుపు.

జాగృతిని చదువుదాం.. చదివిద్దాం..
జాతీయ భావనను బలోపేతం చేద్దాం..
సాంస్కృతిక వారసత్వాన్ని నిలుపుకుందాం..


ఐదు సం.రాల చందా రూ.4000/-
http://payit.cc/S18973

సం. చందా రూ.850/-
http://payit.cc/S18970

జాగృతి చందాను ఆన్‌లైన్‌లో
మీ మొబైల్ నుంచి చెల్లించడానికి
ఇక్కడ ఉన్న క్యు.ఆర్. కోడ్‌లను
గూగుల్ సెర్చ్‌బార్‌లో ఉండే గూగుల్ లెన్స్‌తో
స్కాన్ చేయండి. లేదా క్రిందనున్న
లింక్‌లను ఉపయోగించండి.




విడి ప్రతి
రూ.20/-




తక్షణ, చారిత్రక అవసరం

## ఉమ్మడి పౌరస్మృతి

వెల : రూ.20/-

ప్రతులకు:
సాహిత్య నికేతన్, హైదరాబాద్-27
040-27563236, 9290127329

తక్కువ ఖర్చుతో జాగృతి సంచికను రిజిస్టర్డ్ పార్సిల్ (మ్యాగజైన్ పోస్టు) ద్వారా అందుకోవడానికి పక్కనున్న క్యు.ఆర్.కోడ్‌ను ఉపయోగించాలి.
(సంవత్సర చందా రూ.850/- + మ్యాగజైన్ పోస్టు సం॥నికి రూ.624/- )

వెల : రూ.1474/-
https://payit.cc/S32796

**Bank A/c details :**
Jagriti Prakashan Trust,
A/c No.920010061405325,
Axis Bank, Kothapet Branch,Hyderabad,
IFSC : UTIB0002157,PAN : AAATJ3829L

వివరాలకు సంప్రదించండి సర్క్యులేషన్ మేనేజర్ :
040-27561453 / 9959997013

jagritiweekly.com facebook.com Jagriti Telugu Weekly youtube.com/@Jagrititv 3-4-228/4/1, Kachiguda, Hyderabad-027.

Printed & Published by **Nagol Sreenivas Reddy** on behalf of **Jagriti Prakashan Trust** and printed at Kala Jyothi Process Pvt. Ltd, CFC 1&2, Raviryala, Maheswaram, Rangareddy - 501 359. and published at Jagriti Bhavan, 3-4-228/4/1, Lingampalli, Kachiguda, Hyderabad - 500 027.

**Editor : Dr. Goparaju Narayana Rao.**

**సర్క్యులేషన్ వివరాలు, ఫిర్యాదులు, వ్యాపార ప్రకటనల వివరాల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య) సంప్రదించండి.**

జి. తుకారాం సర్క్యులేషన్ మేనేజర్ **040-27561453/9959997013**

**సంపాదక మండలితో సంప్రదింపుల కోసం (ఉ॥11 నుండి సా॥ 6 గంటల మధ్య)**

కె. దుర్గారెడ్డి అసోసియేట్ ఎడిటర్

సబ్ ఎడిటర్ **9959991304**

డిజైనర్ : చిగుళ్ల కుమార్, ఎర్ల కృష్ణ



ముఖపత్ర కథనం

**భారత్‌లో సీఏఏ**

**వాస్తవాలు, వాగుళ్లు**

6లో

## చందాదారులకి గమనిక

చందాలను ఎవ్వరికి వ్యక్తిగతంగా చెల్లించవద్దు. మీ దగ్గరకు వచ్చే బల్క్ మెంబర్లకు (కార్యకర్తలకు) మాత్రమే చెల్లించి రసీదు తీసుకోగలరు. లేదా కింద ఇచ్చిన అంకౌంట్ ద్వారా చెల్లించగలరు.

ఫోన్ పే, గూగుల్ పే నుండి చెల్లించడానికి జాగృతి అకౌంట్ "To Bank / UPID" ఆప్షన్ వాడండి.

**Link / QR Code** ద్వారా మీ చందా చెల్లించినప్పుడు Remarks దగ్గర కట్టించిన కార్యకర్త పేరు ఫోన్ నెం. తప్పకుండా రాయించండి.

**5 సం॥ల చందా రూ.4000** | **విడి ప్రతి రూ.20** | **సంవత్సర చందా రూ.850**

**బ్యాంకు ఖాతా వివరాలు**

**A/c Name & No. Jagriti Prakashan Trust, 92001006140525, Axis Bank, Kothapet Branch. IFSC : UTIB0002157, PAN : AAATJ3829L**

– సర్క్యులేషన్ మేనేజర్, జాగృతి

పద్దెనిమిదో లోక్‌సభ సమరానికి ఎన్నికల సంఘం ముహూర్తం పెట్టింది. నిర్దిష్టమైన, నిర్మాణాత్మకమైన ఉద్దేశాలతో కదులుతున్నది ఎన్‌డీఏ కూటమి. తన సమీపానికి కూడా ఎవరూ చేరలేనంత ఎత్తుకు ఎదిగిన నేతతో ఎన్‌డీఏ కూటమి నాయక హోదాలో నిలిచినది బీజేపీ. ఇవాళ దేశంలో ఆ పార్టీ ఒక ప్రభంజనం. రెండు తెలుగు రాష్ట్రాలలోను మే 13న పోలింగ్ జరుగుతుంది. బీజేపీ నాయకత్వంలోని ఎన్‌డీఏ; కాంగ్రెస్, డీఎంకే, ఆర్‌జేడీ వంటి పార్టీల ఇండీ కూటమి తలపడడం నిశ్చయమైపోయింది.

మార్చి 16వ తేదీన ఎన్నికల ప్రకటన వెలువడగా, తరువాతి రెండు రోజులు–17,18 తేదీలలో ప్రధాని నరేంద్ర మోదీ తెలుగు రాష్ట్రాలలోనే ఉన్నారు. గుంటూరు జిల్లా చిలకలూరిపేట (బొప్పూడి)లో తెలుగుదేశం, జనసేన, బీజేపీ పార్టీల ఎన్నికల సభ జరిగింది. జూన్ 4న ఎన్నికల ఫలితాలు వస్తాయి. ఎన్‌డీఏ కూటమికి నాలుగు వందల స్థానాలు వస్తాయని ఇదే సంకేతిస్తున్నదని, శుభ సూచకమని దిశానిర్దేశానికి సమయస్ఫూర్తిని జోడించి ఆ సభలోనే ప్రధాని అన్నారు. మరునాడు జరిగిన జగిత్యాల సభలో ఈ పోటీ శక్తి ఆరాధకులకీ, శక్తి ద్వేషులకీ మధ్య సమరమని నిశ్చయంగా ప్రకటించారాయన. పరోక్షంగానే కావచ్చు ఆ రెండు అంశాలే ఈ ఎన్నికల సమరాన్ని నడిపిస్తాయని రూఢి అయింది. కాబట్టి ఓటర్లు ఈ విషయాన్ని దృష్టిలో ఉంచుకోవాలి. హిందూ 'శక్తి' మీద కాంగ్రెస్ నేత రాహుల్ నోరుజారిన నేపథ్యంలో ప్రధాని ఈ మాట అన్నారు.

ఎన్‌డీఏ కూటమికి నాలుగు వందల స్థానాలు రావాలని ప్రధాని కొద్దిరోజుల నుంచి పార్టీ శ్రేణులను సమాయత్తం చేస్తున్నారు. తమ కూటమికి అంతటి విజయం చేకూర్చాలని దేశ ప్రజలకు విజ్ఞప్తి చేస్తున్నారు. ఇందులో బీజేపీ 370 స్థానాలు గెలవాలని ఆయన ఆకాంక్షిస్తున్నారు. మళ్లీ 370 సీట్ల సంఖ్యను ఆర్టికల్ 370 రద్దుకు గుర్తుగా చూడాలని ఆయన పిలుపునిస్తున్నారు. నిజమే, కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని కట్టబెట్టే ఆర్టికల్ 370 రద్దుతో ఎన్‌డీఏ, బీజేపీ, మోదీల పట్ల దేశ ప్రజలలో విశ్వాసం పరిపూర్ణ స్థాయికి చేరుకుందనే

**శాలివాహన 1945 శ్రీ శోభకృత్ : ఫాల్గుణ పూర్ణిమ**

### లోపలి పేజీలలో...

రక్షణ

**ఆత్మనిర్భర 'భారత శక్తి' అగ్ని-5**

20లో





ముఖాముఖి

**ముస్లిం మహిళల జీవితాలకు వెలుగునిచ్చినవారు మోదీయే!**

30లో

వేదిక

**సజ్జనశక్తి ఐక్యతే సామాజిక పరివర్తనకు పునాది**

44లో



# జాగృతి

## సంపాదకీయం

చెప్పాలి. నిజంగా అదొక సాహసోపేత రాజకీయ నిర్ణయం. అయితే ఆ సాహసానికి ఒక నిర్దిష్ట లక్ష్యం ఉంది. రాజ్యాంగాన్నీ, రాజ్యాంగకర్తల ఆశయాన్నీ, అన్నింటికీ మించి దేశ సమగ్రతనీ సమున్నతంగా గౌరవించాలన్న ఆశయం కనిపించింది. అంతేగాని అది ఓట్ల రాజకీయం కాదు. ఆర్టికల్ 370 రద్దు తరువాత కశ్మీర్‌లో ఏర్పడిన వాతావరణాన్ని చూసి ప్రజలు మోదీలో అలాంటి నమ్మకాన్ని పెంచుకున్నారు. కశ్మీర్‌కు ప్రత్యేక ప్రతిపత్తిని రద్దు చేస్తే దేశం భగభగ మండిపోతుందన్న వాగాడంబరాన్ని ఆయన లెక్క చేయలేదు. అంతేనా! ఒక్క తూటా కూడా పేల్చకుండా ఆ అధికరణం రద్దు ప్రక్రియను పూర్తి చేశారు.

## ఎన్నికలు.. రెండు ముఖ్యాంశాలు

మోదీ వస్తే దేశం శాంతిభద్రతలతో ఉంటుంది అన్న మాట సాధారణ భారతీయుల నోటి నుంచి వెలువడడం అందుకే. మోదీ హయాంలో ముంబై తరహా పేలుళ్లు లేవు కదా అని కొందరు ఆనందం వ్యక్తం చేయడమూ అలాంటిదే. ముంబై పేలుళ్లు, హైదరాబాద్ పేలుళ్లు చాలామంది దురదృష్టవంతులను పొట్టన పెట్టుకున్నాయి. సుదూరంగానే ఉన్నా కూడా ఎందరో ఈ దేశ సాధారణ ప్రజల గుండెను కూడా ఆ అమానుష చర్యలు దారుణంగా గాయపరిచాయి. బుజ్జగింపు రాజకీయాలతో ఆ బాధను గుర్తించడం దగ్గర ఈ దేశ విపక్షాలు ఘోరంగా విఫలమయ్యాయి. మోదీ సాధారణ భారతీయుడి హృదయాన్నే కాదు, మైనారిటీల మనసులను కూడా గెలుచుకున్నారు. భారతదేశ ఉత్తర ప్రాంత పార్టీ నాయకుడన్న మాట పరిపూర్ణంగా కాలగర్భంలో కలసిపోయింది. విపక్షాలు ఎన్ని అవాకులూ చెవాకులూ పేలినా కొవిడ్ సమయంలో మోదీ ప్రదర్శించిన విజ్ఞత, సామర్థ్యం భారతీయులకు గుర్తుంది. అయోధ్యలో రామమందిర నిర్మాణం 21వ శతాబ్దపు భారతదేశం మీద గొప్ప ముద్ర. భారత నాగరికతా ప్రస్థానంలో మైలురాయి. మనదైన జీవన విధానం చీకటియుగాల నుంచి బయపడుతున్నదన్న నమ్మకాన్ని కలిగించింది. ఇదంతా మోదీ వలన సాధ్యపడిందని సాధారణ హిందువు నిశ్చితాభిప్రాయం. సాంస్కృతిక జాతీయవాదం, సర్వజన సంక్షేమం, శాస్త్ర సాంకేతిక పురోగతి, సమరసత కలగలసిన భారతదేశాన్ని ఆయన నిర్మిస్తున్న సంగతి వెల్లడవుతున్నది. తాజాగా సీఏఏ కూడా ఆయన కీర్తిని పెంచేదే.

విపక్ష కూటమి ఎలా ఉంది? అదొక విధ్వంసక శిబిరమన్న అభిప్రాయం సర్వత్రా వినిపిస్తున్నది. భారత్ జోడో న్యాయ్ యాత్ర ముగింపు సందర్భంగా కూడా కాంగ్రెస్ ప్రముఖుడు రాహుల్ గాంధీ మెజారిటీ ప్రజల మనోభావాలను దెబ్బతీయడానికే మొగ్గు చూపారు. ఆ ఆరోపణను నిరూపించుకున్నారు. హిందూ ధర్మంలో శక్తి అన్న మాట ఉంది, దానిని ధ్వంసం చేయాలనే రాహుల్ అన్నారు. ఆయన పక్కనే కూర్చున్నవారు డీఎంకే నేత ఎంకే స్టాలిన్. ఈయన, ఈయన కుమారుడు ఉదయనిధి ఆశయం సనాతన ధర్మాన్ని పెకలించడమే. నిజానికి ఇప్పుడు ఇండీ కూటమిని నడిపిస్తున్నవి ఈ రెండు పార్టీలే. అవి మేము హిందూ వ్యతిరేకులమని నీళ్లు నమలకుండానే ప్రతి సందర్భంలోను ప్రకటించుకుంటున్నాయి. భారత ప్రజల కల అయోధ్యలో రామాలయం. అది ఆ రెండు పార్టీలకు నచ్చడం లేదు. భారతమాతకు జై అనడానికి సిద్ధంగా లేవు.

ఓటు హక్కు ఒక ఆయుధం. ఆ సంగతి ఎప్పటికీ గుర్తుంచుకోవలసిన వారు హిందువులు. ఓటు హక్కు వినియోగించుకొనడంలో వారు నిరంతరం జాతీయ స్పృహతో మెలగడం అవసరం. ఓటు హక్కును సరిగా వినియోగించుకోకపోతే మన ధర్మమే కాదు, మన నేల కూడా మనకు దక్కదు. ఆ వాతావరణం పొంచి ఉంది. దీనిని గుర్తించాలి. మాతృభూమి రక్షణ, స్వధర్మ రక్షణ, ప్రజాస్వామ్య పరిరక్షణ ఓటు హక్కు వినియోగించే సమయంలో గుర్తుకు రావాలి. ★

25 మార్చి 2024, సోమవారం

అసతో మా సద్గమయ తమసో మా జ్యోతిర్గమయ మృత్యోర్మా అమృతంగమయ – బృహదారణ్యకోపనిషత్




38లో

కథ

**బిడ్డతల్లి**

– జిల్లేళ్ల బాలాజీ





| | | |
|---|---|---|
| అప్పుడు శాసించాడు.. ఇప్పుడు ఘోషిస్తున్నాడు (తెలంగాణ) | - | 14 |
| డబుల్ ఇంజన్ సర్కార్‌తోనే శీఘ్ర ప్రగతి (ఆంధ్రప్రదేశ్) | - | 16 |
| నర్తనాభినేత్రి 'గాయత్రి' (మహిళ) | - | 24 |
| ఆంధ్రనాటకకళ – రంగస్థలము (ప్రత్యేక వ్యాసం) | - | 26 |
| జమిలి ఎన్నికలే శ్రేయస్కరం (జాతీయం) | - | 28 |
| అది విశ్వకావ్యం (నాగరికత) | - | 34 |
| మేరీ కోమ్ 'క్రీడా' కథ అలా ముగిసింది! (క్రీడ) | - | 42 |
| నగ్నసత్యాలకు వాస్తవరూపం 'రజాకార్' (సినిమా) | - | 43 |




# విభజన విషాదానికి, తప్పిదానికి విరుగుడు

డిసెంబర్ 11, 2019న పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) పార్లమెంట్ ఆమోదం పొందింది. అప్పటి రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ సంతకం చేశారు. అయితే ఈ చట్టంపై తీవ్ర వ్యతిరేకత వ్యక్తం కావడంతో నిబంధనలు, విధివిధానాలు మాత్రం కేంద్రం రూపొందించలేదు. నాలుగేళ్ల తరువాత ఇప్పుడు అమల్లోకి తీసుకువస్తున్నట్లు ప్రకటించింది. తాజా చట్టం 1955నాటి పౌరసత్వ చట్టానికి సవరణ. 2014కు ముందు పాకిస్తాన్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్తాన్ దేశాల నుంచి భారత్‌కు వచ్చిన ముస్లిమేతరులకు భారత పౌరసత్వం కల్పించడమే ఈ చట్టం ఉద్దేశం. 2014 కంటే ముందు భారత్‌కు వలస వచ్చిన హిందువులు, క్రైస్తవులు, సిక్కులు, జైనుల, బౌద్ధులు, పార్సీలు (ఆరు మతాలు) మన దేశ పౌరసత్వానికి అర్హులు. అంటే దేశ విభజనలో జరిగిన ఘోరమైన తప్పిదాన్ని సవరించే ప్రయత్నమే. దశాబ్దాలుగా లేని మత స్వేచ్ఛను తిరిగి ప్రసాదించడమే.

### నెహ్రూ, గాంధీ, పటేల్, ముఖర్జీ ఏమన్నారంటే..

ఆగస్టు 15, 1947న స్వాతంత్ర్యం వచ్చింది. దేశం ముక్కలైంది. విభజనతో తూర్పు పాకిస్తాన్, పశ్చిమ పాకిస్తాన్ ఏర్పడ్డాయి. రాత్రికి రాత్రి లక్షలాది మంది హిందువులకు భారత్ పరాయి దేశమైంది. తాముంటున్న దేశంలో వారు మైనారిటీలు. వారందరికి రక్షణ కల్పించడమేకాక సుఖశాంతులతో కూడిన జీవనాన్ని కలిగించడం మన బాధ్యత అంటూ గాంధీజీ, నెహ్రూ గట్టిగానే చెప్పారు.

'రాజకీయ సరిహద్దుల మూలంగా మన నుండి వేరుపడిపోయిన మన సోదరసోదరీమణులు ఈ సంతోష సమయాన్ని మనతో పంచుకోలేక పోతున్నారు. వాళ్లు ఎప్పటికీ మనవాళ్లే. వారి బాగోగులు ఎప్పటికీ మనవే..' అని ప్రథమ ప్రధాని నెహ్రూ ఆగస్ట్ 15, 1947న ఇచ్చిన ఉపన్యాసంలో చెప్పారు. ఆ తర్వాత నవంబర్ 15,1950న పార్లమెంట్‌లో ప్రసంగిస్తూ 'విభజన సమయంలో ఇక్కడికి వచ్చిన వారందరికి పౌరసత్వం ఇవ్వాల్సిందే. అందుకు చట్టపరమైన అడ్డంకులు ఏవైనా ఉంటే చట్టాన్ని సవరించవలసిందే..' అన్నారు.

'పాకిస్తాన్‌లో నివసిస్తున్న హిందువులకు, సిక్కులకు అక్కడ సుఖంగా, శాంతియుతంగా జీవించడానికి తగిన పరిస్థితులు లేవనిపిస్తే వారు

# భారత్‌లో సీఏఏ
# వాస్తవాలు, వాగుళ్లు

కాలు తొక్కినప్పుడే కాపురం సంగతి తెలిసిపోతుందంటారు. 1947 నాటి దేశ విభజన తొలి క్షణాలలోనే పాకిస్తాన్‌లో మిగిలిన మైనారిటీల భవిష్యత్తు తేలిపోయింది. హిందువులు, సిక్కులు, క్రైస్తవులు, బౌద్ధులు, జైనులు, పార్సీలు భారత్ వైపు చూడక తప్పని పరిస్థితి వచ్చింది. దీనిని గాంధీజీ, ప్రథమ ప్రధాని నెహ్రూ, తొలి హోంమంత్రి సర్దార్ పటేల్, జనసంఘ్ వ్యవస్థాపకుడు డాక్టర్ శ్యామాప్రసాద్ ముఖర్జీ 75 ఏళ్ల క్రితమే ఊహించారు. ఆ దేశాల నుంచి వచ్చిన ఈ 'చరిత్ర శాపగ్రస్థుల'ను ఆదుకోవాలనే గట్టిగా కోరుకున్నారు. ఆ పనిని ఇప్పుడు వేగవంతం చేయవలసి వచ్చింది. అందుకే బీజేపీ నాయకత్వంలోని ఎన్‌డీఏ ప్రభుత్వం నాలుగేళ్ల నాడు పౌరసత్వ సవరణ చట్టం తీసుకువచ్చింది. పాకిస్తాన్‌లో పెరిగిన మత ఛాందసవాదం, ఉగ్రవాదం ఫలితంగా పరిస్థితులు మారాయి. మైనారిటీలు భారత్‌వైపు చూశారు. కానీ ఇక్కడి పరిస్థితులు మారాయి. పాక్‌లో మతోన్మాదం, ఛాందసవాదం పెచ్చరిల్లాయి. ఇక్కడ బుజ్జగింపు, సెక్యులరిజం పెచ్చరిల్లాయి. ఫలితం ఒక్కటే హిందువులంటే ద్వేషం. బాధితులైన హిందువులను, మతోన్మాదంతో రెచ్చిపోతున్న ముస్లిం ఉగ్రవాదులను ఒకే విధంగా చూడాలన్న రీతి. ఫలితమే ఇవాళ సీఏఏకు ఎదురైన వ్యతిరేకత. గాంధీ, నెహ్రూ ఏమన్నా అనవచ్చు. కానీ ముస్లింలను దేశంలోకి అనుమతించాలంటోంది కుక్కమూతి పిందె కాంగ్రెస్. దీనికి కమ్యూనిస్టులు, బీజేపీ వ్యతిరేకత పేరుతో భారత్‌ను వ్యతిరేకించే శక్తులు, హిందూత్వను పెకలించే పనిలో ఉన్న విధ్వంసక గణాలు వంత పాడుతున్నాయి. సీఏఏతో బాగా లాభపడేది పాకిస్తాన్‌లో మిగిలిపోయిన దళితులే. సీఏఏ అమలుపై స్టే విధించవలసిందిగా విపక్షాలు కోరినా భారత సుప్రీంకోర్టు సుస్పష్టంగా తిరస్కరించింది. అయినా కొన్ని పక్షాలు ఈ చట్టాన్ని వ్యతిరేకిస్తున్నాయి. మరొకసారి చరిత్రలో తమ హీన స్థానాన్ని సిద్ధం చేసుకుంటున్నాయి.

వెంటనే నిరభ్యంతరంగా భారత్‌కు రావచ్చును. అలాంటివారిని భారత్ ఆహ్వానించాలి..' అని మహాత్మా గాంధీ సెప్టెంబర్ 26, 1947న తన ఉపన్యాసంలో స్పష్టం చేశారు.

'దేశ స్వాతంత్ర్య సంగ్రామంలో పాల్గొని అనేక త్యాగాలు చేసిన మన తోటివాళ్లు కేవలం భౌగోళిక మైన సరిహద్దులు మారినందువల్ల హఠాత్తుగా విదేశీయులు అయిపోరు. ఈ విషయాన్ని మనం మరచిపోరాదు' అని తూర్పు బెంగాల్ శరణార్థులను ఉద్దేశించి తొలి హోమ్ మంత్రి పటేల్ అన్నారు.

నవంబర్ 25, 1947న కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ ఆమోదించిన తీర్మానంలో 'తమ మాన ప్రాణాలు, గౌరవాన్ని కాపాడుకునేందుకు పాకిస్తాన్ నుంచి వచ్చిన ముస్లిమేతరులందరికి భద్రత కల్పించడానికి కాంగ్రెస్ సిద్ధంగా ఉంది. వీరేకాదు ఇకముందు వచ్చేవారికి కూడా ఆశ్రయం కల్పించాలి.' అని స్పష్టంగా ఉంది.

'తూర్పు బెంగాల్‌లోని హిందూ జనాభా రక్షణను భారత్ విస్మరించరాదు. మానవత్వం, స్వలాభం మాత్రమే కాకుండా స్వాతంత్ర్యానికి, మేధోవికాసానికి తరతరాలుగా వారి త్యాగాలు, పడిన బాధలను దృష్టిలో ఉంచుకోవడం సముచితం' అని జనసంఘ్ వ్యవస్థాపకుడు డా. శ్యామాప్రసాద్ ముఖర్జీ అన్నారు. అంటే అక్కడ మైనారిటీలుగా బాధపడుతున్న హిందువులను, ఇతరులను కాపాడుకోవడం మన బాధ్యత అన్నది చారిత్రక సత్యం. ఈ పెద్దలెవరూ ముస్లింల గురించి ప్రస్తావించకపోవడం గమనార్హం.

### నెహ్రూ - లియకత్ ఒప్పందం

తమ దేశాల్లోని మైనారిటీలకు రక్షణ కల్పించాలని భారత్, పాకిస్తాన్ మధ్య ఒప్పందం జరిగింది. ప్రథమ ప్రధానులు జవహర్ లాల్ నెహ్రూ, లియాకత్ అలీ 1950 ఏప్రిల్‌లో ఆ ఒప్పందంపై సంతకాలు చేశారు. దాని ప్రకారం:

1. శరణార్థులకు ఎలాంటి హాని తలపెట్టకూడదు
2. ఎత్తుకుపోయిన స్త్రీలను, దోచుకున్న సొత్తును తిరిగి ఇచ్చివేయాలి
3. బలవంతపు మతమార్పిడులకు గుర్తింపు ఇవ్వరాదు
4. మైనారిటీల హక్కులను కాపాడాలి

ఒప్పందాన్ని పాకిస్తాన్ గౌరవించలేదు. పాక్‌లోని దళితులను వెళ్లకుండా అడ్డుకుంది. అదే ఇవాల్టి సత్యం కూడా.

### మైనారిటీలపై మారణకాండ

ఇస్లామిక్ ఛాందసవాదం పెరగడం వల్ల, పాక్, బంగ్లాలు ఇస్లామిక్ రిపబ్లిక్‌లుగా ప్రకటించుకోవడంతో అక్కడి మైనారిటీలపై దాడులు, అణచివేత పెరిగిపోయాయి. మత మార్పిడులు, బాలికల అపహరణ, ప్రార్థనా మందిరాల విధ్వంసం, దైవదూషణ పేరుతో చంపివేయడం వంటివి నిత్యకృత్యమయ్యాయి. ముస్లిమేతరుల సంఖ్య క్రమంగా తగ్గిపోయింది. విపరీతమైన అణచివేతకు గురైన హిందువులు పెద్ద సంఖ్యలో భారత్‌కు తరలివచ్చారు. ఆ శరణార్థుల్లో ఎక్కువ శాతం దళితులే. శరణార్థులకు ఆశ్రయం కల్పించడం భారత్ కనీస బాధ్యత అయింది. ఈ విషయాన్ని ఇటీవలి తరం కాంగ్రెస్ నేతలు అంగీకరించారు కూడా. డిసెంబర్18, 2003లో రాజ్యసభలో నాటి ప్రతిపక్షనేత మన్మోహన్ సింగ్ ఈ శరణార్థులకు ఆశ్రయం కల్పించి పౌరసత్వాన్ని ఇవ్వాలంటూ ఎన్‌డీఏ ప్రభుత్వాన్ని కోరారు.

ద్విజాతి సిద్ధాంతాన్ని సమర్ధించి విభజనకు కారణమైన కమ్యూనిస్టులు ఆ దేశాలలో ముస్లిమే తరుల అణచివేతను చూసి చలించిపోయారు. మే 22, 2012న అప్పటి ప్రధాని మన్మోహన్ సింగ్‌కు ఒక లేఖ రాస్తూ సిపిఐ(ఎం) ప్రధాన కార్యదర్శి ప్రకాష్ కారత్, మతపరమైన అణచివేతకు గురై బంగ్లాదేశ్ నుంచి తరలివచ్చిన లక్షలాది శరణార్ధులకు ఆశ్రయం కల్పించాలని, పౌరసత్వం ఇచ్చే ప్రక్రియను వేగవంతం చేయాలని కోరారు. ముఖ్యంగా షెడ్యూల్ కులాలకు చెందిన నామశూద్రులు, పౌంద్రక్షత్రియ, మాఝి మొదలైన వారికి రక్షణ కల్పించాలని కోరారు.

**పాక్, బంగ్లాల నుంచే ఎందుకు?**

పౌరసత్వ సవరణ చట్టంలో పాకిస్తాన్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్తాన్‌లను మాత్రమే ప్రస్తావించ డానికి కారణం ఏమిటి అనే ప్రశ్నకు కూడా సమాధానం ఉంది. ఈ దేశాలు నాటి అఖండ భారత్ భాగాలు. విదేశీ దండయాత్రలు, రాజకీయ, మత కారణాల వల్ల క్రమంగా మన దేశం నుంచి విడి పోయాయి. కానీ ఈ దేశాల సాంస్కృతిక మూలాలు ప్రధాన భూభాగమైన భారత్ తోనే ముడి పడి ఉన్నాయి. ఈ కారణంగా ఆ దేశాలల్లో సనాతన ధర్మాన్ని నమ్ముకొని అణచివేతలకు గురవుతూ మైనారిటీలుగా మిగిలిపోయినవారు భారత దేశం వైపు ఆశగా చూస్తున్నారు. వీరి ప్రయోజనాలను కాపాడాల్సిన బాధ్యత భారత్‌పై ఉంది.

**హిందువులకు ప్రత్యేక దేశం లేదు**

ప్రపంచంలో క్రైసవం, ఇస్లాంల తర్వాత మూడో అతిపెద్ద మతం హిందూత్వం. క్రిస్టియన్లకు, ముస్లింలకు ప్రపంచంలో ఎన్నో దేశాలున్నాయి. కొన్ని దేశాలు మతం ప్రాతిపదికనే ఏర్పడ్డాయి. హిందువు లకు ప్రత్యేకంగా ఒక్క దేశం కూడా లేదు. ఒకప్పుడు నేపాల్ హిందూ దేశంగా ఉన్నా కమ్యూనిస్టు నేత ప్రచండ అధికారంలోకి వచ్చాక ఆ హోదా తొలగిం చారు. హిందువుల మత విశ్వాసాలకు, ఆచార వ్యవహారాలకు మూలం మన దేశమే. ప్రపంచంలో ఏ దేశంలో నివసిస్తున్న వారే అయినా హిందువు అంటే వారి మూలాలు భారత్‌లోనే ఉంటాయి.

**పౌరసత్వ సవరణ చట్టం నేపథ్యం**

పాకిస్తాన్, అఫ్ఘానిస్తాన్, బంగ్లాదేశ్‌లలో ఇస్లాం అధికారిక మతం. ఆ దేశాల మైనారిటీలు హిందు వులు, సిక్కులు, బౌద్ధ, జైన్, పార్సీ, క్రైస్తవులు క్రమంగా మత స్వేచ్ఛకు దూరమయ్యారు. హింస, అత్యాచారా లతో చాలామంది ఆ దేశాల నుంచి పారిపోయి భారత్‌కు వచ్చేశారు. చాలామంది దగ్గర సరైన గుర్తింపు పత్రాలు కూడా లేవు. ఒకవేళ ఉన్నా వాటి కాలవ్యవధి ఎప్పుడో పూర్తైపోయింది. ఇలాంటివారికి సరైన గుర్తింపు ఇవ్వడం కోసం 1955 చట్టానికి సవరణ చేయవలసి వచ్చింది. దీని ప్రకారం డిసెంబర్ 31, 2014కి ముందు ఆ మూడు దేశాల నుంచి మైనారిటీలు భారత్‌లో ప్రవేశించి ఉంటే అక్రమ చొరబాటుదారులుగా పరిగణించరు.

**సవరణ ఎందుకు?**

విదేశీయులకు పౌరసత్వాన్ని మంజూరు చేయడానికి ప్రత్యేకమైన చట్టం ఉండగా ఈ మూడు దేశాల శరణార్థుల కోసం ప్రత్యేక సవరణ ఎందుకు? డిసెంబర్ 31, 2014 ముందు ఇక్కడకు వచ్చిన శరణార్థులకు పౌరసత్వం ఇవ్వడానికి ప్రత్యేక సవరణ అవసరమైంది. వారిలో చాలామంది ఎంతోకాలం క్రితమే ఇక్కడికి వచ్చారు. కాబట్టి వారికి పరిచ్ఛేదం 5 ప్రకారం వెంటనే పౌరసత్వం ఇవ్వడానికి ఈ సవరణ వీలు కల్పిస్తుంది. ఆ మూడు దేశాల మైనారిటీ వర్గాల వారు కనీసం ఐదు సంవత్సరాలు (ఇంతకు ముందు 11 సంవత్సరాలు) భారత్‌లో ఉంటున్నట్లు చూపితే వారికి పౌరసత్వం లభిస్తుంది.

**అడ్డుకునే లక్ష్యంతో దుష్ప్రచారం**

2019 డిసెంబర్‌లో పౌరసత్వ సవరణ చట్టం ఆమోదం పొందిన తర్వాత దేశంలోని వివిధ ప్రాంతాలలో భారీగా హింసాత్మక నిరసనలు చెలరేగడం తెలిసిందే. ఈ చట్టం ద్వారా దేశంలోని ముస్లింల హక్కులను భంగం కలుగుతుందంటూ దుష్ప్రచారాన్ని మొదలు పెట్టాయి విపక్షాలు. సరైన పత్రాలు లేకుండా దేశంలోకి అక్రమంగా చొరబడిన సిద్ధాంతాలకు వ్యతిరేకమని కేరళ ప్రభుత్వ వాదన. 2019లో పౌరసత్వ సవరణ చట్టాన్ని ఆమోదించిన కేంద్ర ప్రభుత్వం 2024లో నిబంధనలు రూపొందిం చిందని, అందువల్ల వీటి అమలు అత్యవసరమేమీ కాదని భావిస్తోందని కేరళ సర్కారు తెలిపింది.

## తమ రాష్ట్రాల్లో అమలు చేయరట!

అధికారం పరిధులు తెలియపోతే అంధత్వం వస్తుంది. మూడు రాష్ట్రాల ముఖ్యమంత్రులు సీఏఏని అమలు చేయబోమని ప్రగల్భిస్తున్నారు. ఇదో పెద్ద అబద్ధం. అసలు వారి చేతిలోనే పౌరసత్వం వ్యవహారం ఉండదు. అది కేంద్రానిది. పౌరసత్వ సవరణ చట్టాన్ని తమ రాష్ట్రాల్లో అమలు చేయబోం అంటున్నవారు – మమతా బెనర్జీ (పశ్చిమ బెంగాల్), ఎంకె స్టాలిన్ (తమిళనాడు) పినరయి విజయన్ (కేరళ). అరవింద్ కేజ్రీవాల్ (ఢిల్లీ) కూడా వ్యతిరేకిస్తున్నారు. ప్రజల మధ్య విభజన సృష్టించడమే లక్ష్యంగా కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం లోక్‌సభ ఎన్నికల ముందు సీఏఏ అమలు చేస్తోందని మండిపడ్డారు మమత. ఈ చట్టం బహుళవాదం, లౌకికవాదం, మైనారిటీ వర్గాలకు, శ్రీలంక తమిళ శరణార్థులకు కూడా వ్యతిరేకమేనని తేల్చారు స్టాలిన్. సీఏఏ దేశ ప్రజల మధ్య మతపరమైన వివక్షకు దారి తీస్తుందని పినరయ్ విజయన్ ఆరోపణ. పాకిస్తాన్, బంగ్లాదేశ్‌ల నుంచి పేద మైనారిటీలు మన దేశంలోకి వెల్లువెత్తేందుకు బీజేపీ ప్రభుత్వం గేట్లు తెరిచిందని కేజ్రీవాల్ నింది. సీఏఏ నిబంధనలు భారత రాజ్యాంగానికి విరుద్ధంగా ఉన్నాయనని కూడా వీరు చెబుతున్నారు. దేశ పౌరులు జీవనోపాధి కోసం బయటి దేశాలకు వెళుతున్నారని, పౌరసత్వ చట్టంతో జరిగేదేమీ ఉండదని సమాజ్‌వాదీ నేత అఖిలేష్ యాదవ్ అంటున్నారు. ఈ చట్టాన్ని రద్దు చేయాల్సిందేనని ఈ నాయకులంతా డిమాండ్ చేస్తున్నారు

**సీఏఏపై స్టే ఇవ్వండి: కేరళ**

పౌరసత్వ సవరణ చట్టం నిబంధనలు అమలు కాకుండా స్టే ఇవ్వాలని కోరుతూ కేరళ ప్రభుత్వం సుప్రీంకోర్టులో పిటిషన్ దాఖలు చేసింది. ఈ నిబంధనలు వివక్షా పూరితం, ఏకపక్షం, లౌకికవాద సిద్ధాంతాలకు వ్యతిరేకమని కేరళ ప్రభుత్వ వాదన. 2019లో పౌరసత్వ సవరణ చట్టాన్ని ఆమోదించిన కేంద్ర ప్రభుత్వం 2024లో నిబంధనలు రూపొందిం చిందని, అందువల్ల వీటి అమలు అత్యవసరమేమీ కాదని భావిస్తోందని కేరళ సర్కారు తెలిపింది.

**కోర్టుకెక్కిన అసదుద్దీన్**

సీఏఏను మొదటి నుంచీ వ్యతిరేకిస్తున్న ఎంఐఎం అధినేత, ఎంపీ అసదుద్దీన్ ఒవైసీ కూడా సుప్రీం కోర్టును ఆశ్రయించారు. ఈ చట్టంపై స్టే విధించాలని పిటిషన్ వేశారు. తన పిటిషన్‌పై విచారణ పెండింగ్‌లో ఉండగా సీఏఏ ప్రకారం కొత్తగా ఎవరికీ భారత పౌరసత్వం ఇవ్వవద్దని ఒవైసీ సర్వోన్నత న్యాయస్థానాన్ని కోరారు. సీఏఏ, ఎన్‌పీఆర్‌తో కలిపి చూడాలని ఓవైసీ కోరారు. దేశంలోని ముస్లింలను లక్ష్యంగా చేసుకుని కేంద్ర ప్రభుత్వం ఈ చట్టాన్ని తీసుకొచ్చిందని ఆరోపించారాయన. ఈ వాదనలనే సుప్రీం కొట్టేసింది.

**కాంగ్రెస్‌లో తలో మాట..**

లోక్‌సభ ఎన్నికలను దృష్టిలో పెట్టుకొని పౌరసత్వ సవరణ చట్టంతో బీజేపీ విభజన రాజకీయాలు చేస్తోందని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే విమర్శించారు. ఈ చట్టం వివక్షతో కూడుకున్నదని, రాజ్యాంగంలోని ప్రాథమిక సూత్రాలకు, అసలు రాజ్యాంగ స్ఫూర్తికి విరుద్ధమని తేల్చారు.. ఆ పార్టీ

రోహింగ్యాల వంటివారిని వారి దేశాలకు తిప్పి పంపాలన్న యోచన ప్రభుత్వానికి ఎప్పటి నుంచో ఉన్న మాట వాస్తవం. సీఏఏను బూచిగా చూపి సంతుష్టీకరణ రాజకీయాల ద్వారా లబ్ధి పొందడమే వారి లక్ష్యం. దేశంలోని ముస్లింలందరూ బాధితులవుతారని కొని దేశ వ్యతిరేక శక్తులు అంతర్జాతీయంగా ప్రచారం చేస్తున్నాయి. దేశ ప్రతిష్టను దిగజార్చడమే వారి ప్రధాన ఎజెండా.

ముఖ్యంగా దేశ రాజధాని ఢిల్లీలోని షాహీన్‌బాగ్ ప్రాంతంలో 69 రోజులపాటు కొనసాగిన నిరసనలు ప్రపంచం దృష్టిని ఆకర్షించాయి. పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ), నేషనల్ రిజిస్టర్ ఆఫ్ సిటిజన్ (ఎన్ఆర్‌సి), నేషనల్ పాపులేషన్ రిజిస్టర్ (ఎన్‌పిఆర్) మూడూ కూడా ముస్లిం వ్యతిరేకమని.. వీటిని రద్దు చేయాలని వారి వాదన. ఈ ఆందోళనకారుల వెనుక అంతర్జాతీయ విద్రోహశక్తులు ఉన్నాయనేది బహిరంగ రహస్యమే. పనీ పాట చేయకుండా ఎవరూ మూడునెలలు ఆందోళనల్లో కూర్చోరు. భారత దేశంలో ప్రజాస్వామ్య ప్రభుత్వాన్ని పడగొట్టడమే తన ఎజెండా అని ప్రధాని మోదీ మీద బహిరంగంగానే విషం కక్కిన జార్జి సోరోస్ లాంటి వారి నుంచి నిధులు అందాయనే ఆరోపణలు ఉన్నాయి. ఈ సందర్భంగా జరిగిన ఘర్షణలలో 100మందికి పైగా మరణించారు.

## అవగాహన లేని మాటలొద్దు: అమెరికాకు భారత్ హితవు

సీఏఏ అమలు నోటిఫికేషన్‌పై అమెరికా ఆందోళన వ్యక్తం చేయడం గమనార్హం. ఈ చట్టం అమలును అమెరికా నిశితంగా పరిశీలిస్తోందని అమెరికా విదేశాంగ అధికార ప్రతినిధి మాథ్యూ మిల్లర్ అన్నారు. ఈ చట్టం అమలుపై తాము ఆందోళన చెందుతున్నామని మిల్లర్ ఒక ప్రశ్నకు సమాధానంగా చెప్పారు. “ఈ చట్టాన్ని ఎలా అమలు చేస్తారో నిశితంగా పరిశీలిస్తున్నాం. మత స్వేచ్ఛను గౌరవించడం, చట్టం ప్రకారం అన్ని వర్గాలను సమానంగా చూడటం ప్రాథమిక ప్రజాస్వామిక సూత్రాలు” అని ఆయన వ్యాఖ్యానించారు. తాము 2019లో చెప్పినట్టుగానే సీఏఏ ప్రాథమికంగా వివక్షతో కూడుకున్నదని, దీని పట్ల ఆందోళన చెందుతున్నట్టు ఐరాస మానవ హక్కుల హైకమిషనర్ కార్యాలయ అధికార ప్రతినిధి రాయిటర్స్ వార్తాసంస్థకు వెల్లడించారు.

**మీ ఉపన్యాసాలు మాకు అక్కర్లేదు: భారత్**

పౌరసత్వ సవరణ చట్టం సీఏఏ అనేది భారతదేశ అంతర్గత వ్యవహారమని భారత విదేశాంగ శాఖ అమెరికాకు స్పష్టం చేసింది. అమెరికా ప్రకటనపై భారత విదేశాంగ మంత్రిత్వ శాఖ ప్రతినిధి రణధీర్ జైస్వాల్ స్పందిస్తూ మీరు చేసిన వ్యాఖ్యలు అవగాహన లేనివి అని తెలిపారు. భారత బహుళ సంస్కృతులు, దేశ విభజన అనంతర చరిత్రపై పరిమిత జ్ఞానం ఉన్నవారు అనవసర ఉపన్యాసాలు ఇవ్వొద్దని ఆయన పేర్కొన్నారు.

**అమెరికా పౌరసత్వం ఇస్తుందా?: హరీశ్ సాల్వే**



భారత్ పౌరసత్వ సవరణ చట్టం (సీఏఏ) అమలు చేయడంపై ఇటీవల అమెరికా ఆందోళన వ్యక్తం చేయడాన్ని సీనియర్ న్యాయవాది, మాజీ సోలిసిటర్ జనరల్ హరీశ్ సాల్వే తప్పుపట్టారు. ప్రపంచ వ్యాప్తంగా వేధింపులకు గురవుతున్న మైనార్టీల కోసం అమెరికా సరిహద్దులు తెరుస్తుందని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. ‘పాకిస్తాన్‌లో వేధింపులకు గురయ్యే అహ్మదీయులు, మయన్మార్‌లోని రొహింగ్యాలు, దారుణంగా ప్రాణాలు కోల్పోతున్న పాలస్తీనావాసులకు అమెరికా పౌరసత్వం ఇస్తుందా..?’ అని హరీశ్ ప్రశ్నించారు.


మమత


పినరయ్


స్టాలిన్

సీనియర్ నేతలు జైరామ్ రమేశ్, కేసీ వేణుగోపాల్ తదితరులు సీఏఏను వ్యతిరేకించినా.. కాంగ్రెస్ ముఖ్యనాయకుడు రాహుల్ గాంధీ మాత్రం ఈసారి ఆచితూచి మాట్లాడుతున్నారు. భారత్ గౌరవ్ యాత్రలో పెద్దగా మాట్లాడకపోవడం ఆశ్చర్యాన్ని కలిగించింది. ఇదే రాహుల్ నాలుగేళ్ల క్రితం ప్రగల్భాలు పలికారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో తమ పార్టీ అధికారంలోకి రాగానే సీఏఏను రద్దు చేస్తాం అనేంతవరకు వెళ్లారు. అలా అని విపక్షాల మధ్య ఈ విషయంలో గొప్ప సయోధ్య ఏమీ లేదు. కాంగ్రెస్ వైఖరి పినరయ్‌కి నచ్చలేదు. ఆ పార్టీ సీఏఏ విషయంలో ద్వంద్వ వైఖరి అవలంబిస్తోందని తప్పుపట్టారు. రాహుల్ ఎందుకు మౌనంగా ఉన్నారని ప్రశ్నించారు. ఈ అంశం మీద బీజేపీ ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఐక్య పోరాటానికి కాంగ్రెస్ ఎందుకు చొరవ తీసుకోవడం లేదు? అని ఆయన అసహనం వ్యక్తం చేశారు.

**రోహింగ్యాల సమస్యేమిటి?**


మయన్మార్ (బర్మా) రోహింగ్యాలకు పౌరసత్వం ఎందుకు ఇవ్వరని సీఏఏ వ్యతిరేకులు అడుగుతున్నారు. ఇది పూర్తిగా వితండ వాదమే. మయన్మార్ రోహింగ్యాలు అక్కడి ప్రభుత్వంపై తిరుగుబాటు చేశారు. వారితో మొదటి నుంచి శాంతి భద్రతల సమస్య ఉంది. ఈ కారణంగానే అనేక ఇస్లాం దేశాలు వారిని అనుమతించడం లేదు. బెంగాలీ ముస్లింలుగా చెప్పుకునే రోహింగ్యాలు చివరకు బంగ్లాదేశ్‌కు కూడా సమస్యగా మారారు. ఇప్పటికే మన దేశంలోకి లక్షలాది మంది రోహింగ్యాలు అక్రమంగా ప్రవేశించారు. మయన్మార్ ప్రభుత్వ రోహింగ్యాలను అణచివేస్తోందని ప్రచారం జరుగుతున్నా, వారి ఆగడాలను మాత్రం ప్రస్తావిం చడం లేదు. రోహింగ్యాల బాధితుల్లోమయన్మార్ హిందువులు ఉన్నారు.

**తమిళుల ప్రస్తావన ఎందుకు?**

శ్రీలంక సమస్య సునితమైనది. తమిళుల కోసం ప్రత్యేక దేశం (ఈలం) పేరుతో లిబరేషన్ టైగర్స్ ఆఫ్ తమిళ్ ఈలం (ఎల్టీటీఈ) అక్కడ దశాబ్దాల పాటు సాయుధ పోరాటం చేసింది. ఆ సంస్థ ఓడిపోయింది. తమిళులపై అక్కడ చిత్రహింసలు, అణచివేత వాస్తవమే అయినా దీని వెనుక రాజకీయ కారణాలు ఉన్నాయి. తమిళనాడులోని కొన్ని సోకాల్డ్ ద్రావిడవాద పార్టీలు, శక్తులు ఈలం అంశాన్ని అడ్డం పెట్టుకొని వేర్పాటువాదాన్ని ప్రోత్సహించే ప్రయత్నం చేస్తున్నాయి..

మయన్మార్, శ్రీలంక బౌద్ధుల ఆధిక్యత ఉన్న దేశాలే అయినా మత రాజ్యాలు కావు. చైనాతో మన దేశానికి ముప్పు పొంచి ఉన్న నేపథ్యంలో ఈ రెండు దేశాలతో మనకు వ్యూహాత్మక భాగస్వామ్య సంబంధాలున్నాయి.. మత రాజ్యాలైన పాకిస్తాన్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్తాన్‌లలోని మైనారిటీలకు, మయన్మార్, శ్రీలంకలతో పోలిక పెట్టడం ఏమాత్రం సమంజసం కాదు. ★

# ఎవరికీ వ్యతిరేకం కాదు: అమిత్‌షా



భారత పౌరసత్వాన్ని పొందడమనేది ప్రభుత్వ సార్వభౌమ నిర్ణయమని, దాని విషయంలో తాము ఎప్పటికీ రాజీ పడబోమని కేంద్ర హోంమంత్రి అమిత్‌షా నిష్కర్షగా చెప్పారు. సీఏఏ వెనక్కి తీసుకోబోమని, కచ్చితంగా అమలు చేసి తీరుతామని కేంద్ర హోంమంత్రి స్పష్టం చేశారు. మైనారిటీలు లేదా ఇతర వర్గాలు భయపడనక్కరలేదనీ, ఎవరి పౌరసత్వాన్ని రద్దు చేయడానికి చట్టంలో నిబంధన లేదనీ అన్నారు. కాంగ్రెస్, వామపక్షాలు, ఇతర ప్రతిపక్షాలు చేసిన ఆరోపణలను తోసిపుచ్చారు. మైనార్టీల ఓట్ల కోసం అనేక మంది బుజ్జగింపు రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. 2019లో బీజేపీ మేనిఫెస్టోలో సీఏఏ తీసుకొచ్చి అఫ్ఘానిస్తాన్, బంగ్లాదేశ్, పాకిస్తాన్ శరణార్థులకు పౌరసత్వం ఇస్తామని చెప్పింది. 2019లో దీనిని ఉభయ సభలు ఆమోదించాయి. కానీ కొవిడ్ కారణంగా ఆలస్యమైందన్నారు అమిత్‌షా.

రాజ్యాంగం ప్రకారం పౌరసత్వానికి సంబంధించిన చట్టాలను రూపొందించే హక్కు పార్లమెంటుదే. చట్టం, దానిని అమలు చేసే అధికారం కేంద్రానిది. ఇందులో రాష్ట్రాలకు సంబంధం లేదు. ఆర్టికల్ 11 ప్రకారం పౌరసత్వానికి సంబంధించిన నిబంధనలను రూపొందించడానికి పార్లమెంటుకు అన్ని అధికారాలు ఉన్నాయి.

రాహుల్ గాంధీ, మమతా బెనర్జీ, కేజ్రీవాల్, స్టాలిన్, పినరయి విజయన్, ఉద్ధవ్ ఠాక్రే, అసదుద్దీన్ ఓవైసీ తదితరులు అబద్ధపు ప్రచారాలు చేస్తున్నారని ఆరోపించారు. కాంగ్రెస్ మాజీ అధ్యక్షుడు రాహుల్ గాంధీ ఓ బహిరంగ వేదికపైకి వచ్చి పౌరసత్వ సవరణ చట్టం గురించి తమ వాదన వినిపించాలని కేంద్రహోంమంత్రి అమిత్‌షా సవాలు విసిరారు. ఈ సమస్య గురించి ఎవరైనా రాహుల్ గాంధీని వివరంగా ఇంటర్వ్యూ చేయాలని, సీఏఏను వ్యతిరేకించడానికి గల కారణాన్ని ఆయన ద్వారా చెప్పించాలని మీడియా ముఖంగా కోరారు అమిత్‌షా.

### ఈ చట్టం ముస్లింలకు వ్యతిరేకమా?

ఎంతమాత్రం కాదు. ఈ సవరణతో ప్రస్తుతం భారత్‌లో ఉన్న ముస్లింలు, ఇతర పౌరులకు కూడా ఎలాంటి సంబంధం లేదు. ఆ మూడు దేశాలలో ఇస్లాం అధికారిక మతం కాబట్టి అక్కడి ముస్లింలను ఈ జాబితాలో చేర్చలేదు. ఇస్లామిక్ దేశాలలో ముస్లింలపై మతపరంగా అణచివేత, అత్యాచారాలు జరిగే అవకాశం లేదు. ఈ చట్టం రాజకీయ, ఆర్థిక శరణార్థులకు సంబంధించినది కూడా కాదు. అందువల్ల కూడా ముస్లింలకు ఇందులో స్థానం కల్పించలేదు.

చట్టంలో ఏముందో తెలియనివారు కూడా దేశానికి ఏదో అనర్థం జరుగుతోందని వాదిస్తున్నారు. ఇది కొత్తగా పౌరసత్వాన్ని ఇస్తుంది. ప్రస్తుతం ఉన్న వాటిని రద్దు చేయదు.

### రాజ్యాంగ నిబంధనలను ఉల్లంఘిస్తోందా?

సీనియర్ న్యాయవాది హరీష్ సాల్వే ఇలా చెప్పారు –"ఈ బిల్లు ముస్లింలకు వ్యతిరేకం కాదు. అలాగే కొందరు చెపుతున్నట్లుగా అధికరణం 14,15 లను అతిక్రమించడం లేదు. దేశీయకరణ లేదా పౌరసత్వ గుర్తింపు ఇవ్వడంలో మూడు దేశాలలో అణచివేతకు గురైన మైనారిటీ వర్గానికి చెందినవారికి కలిగిస్తున్న ప్రత్యేక సదుపాయం, హోదా మాత్రమే. దీనికి ఇతర వర్గానికి చెందినవారి దేశీయకరణ లేదా పౌరసత్వ మంజూరు ప్రక్రియతో ఎలాంటి సంబంధం లేదు. ఈ సవరణలు అధికరణం 14ను ఏమాత్రం ఉల్లంఘించడం లేదు."

### తస్లీమా, అద్నాన్ సమీలకు పౌరసత్వం

పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లో జీవించడానికి ఇష్టపడకుండా, భారతదేశంపై ప్రేమతో ఇక్కడకు వచ్చేయాలని భావించే ముస్లింలు ఎవరైనా ఉంటే తప్పకుండా రావచ్చు. 'లజ్జ' నవల రాసి తన దేశంలో బెదిరింపులకు గురైన రచయిత్రి తస్లీమా నస్రీన్ అలా వచ్చిన వారే. ప్రముఖ గాయకుడు అద్నాన్ సమీ కూడా పాకిస్తాన్ పౌరసత్వం వదులుకొని భారత దేశానికి వచ్చేశారు.

### ఈశాన్య రాష్ట్రాల ప్రయోజనాలకు రక్షణ

సీఏఏతో ఈశాన్య రాష్ట్రాలకు నష్టం జరుగుతుందనే ప్రచారంతో అక్కడ పెద్ద ఎత్తున ఆందోళనలు జరుగుతున్నాయి. వాస్తవానికి ఇన్నర్ లైన్ పర్మిట్ (ఐఎల్‌పీ) నిబంధనల పరిధిలోకి వచ్చే అరుణాచల్‌ప్రదేశ్, మిజోరాం, నాగాలాండ్‌లకు పౌరసత్వ సవరణ బిల్లులోని నిబంధనలు వర్తించవు. రాజ్యాంగంలోని ఆరో షెడ్యూల్లో పేర్కొన్న అస్సాం, మేఘాలయ, మిజోరాం, త్రిపురలోని గిరిజన ప్రాంతాలకు కూడా ఈ నిబంధనలు వర్తించవని బిల్లు స్పష్టం చేస్తోంది.

అస్సాంలోని గిరిజనేతర ప్రాంతాలు పౌరసత్వ సవరణ బిల్లు పరిధిలో ఉన్నాయి. అస్సాంలోకి అక్రమంగా ప్రవేశించిన చాలా మంది ప్రధానంగా బంగ్లాదేశ్ నుంచి వచ్చినవారు ఈ బిల్లుతో ప్రయోజనం పొందుతారని, ఇక వీళ్లు తమ రాష్ట్రంలో అధికారికంగా స్థిరపడిపోతారని అస్సాంలోని గిరిజనేతర ప్రాంతాల ప్రజలు ఆందోళన చెందుతున్నారు. ఈ అపోహలను తొలగించాల్సి ఉంది.

బంగ్లాదేశ్ అక్రమ వలసదారులతో ఎక్కువ సమస్యలు ఎదుర్కొంటున్న రాష్ట్రం అస్సామే. 1971లో తూర్పు పాకిస్తాన్ బంగ్లాదేశ్‌గా మారక ముందు నుంచే పెద్ద సంఖ్యలో హిందువులు భారత్‌కు వలస రావడం మొదలైంది. వీరు బంగ్లాదేశ్‌లోని పాకిస్తాన్ సైనికుల దురాగతాల బాధితులు. హిందువులను శరణాగతులుగా, అక్రమ వలసదారులను బయటివారిగా వర్గీకరించే ప్రయత్నం జరిగింది. ఈ అక్రమ వలసదారుల్లో అత్యధికులు ముస్లింలు.

ఇలా పాకిస్తాన్, బంగ్లాదేశ్‌లలో వివక్షకు గురవుతున్న ముస్లిమేతరులకు ఆశ్రయం కల్పించి పౌరసత్వం ఇవ్వాలని కోరిన ఈ కాంగ్రెస్, కమ్యూనిస్ట్ పార్టీలే ప్రస్తుతం అందుకు వీలుకల్పించే విధంగా పౌరసత్వ సవరణ చట్టాన్ని తెస్తే గగ్గోలు పెట్టడం విచిత్రం. అది రాజ్యాంగ వ్యతిరేకమని, ముస్లిం వ్యతిరేకమని, మానవహక్కులకు వ్యతిరేకమంటూ నానా రాద్ధాంతం చేస్తున్నాయి. వీటి వైఖరి మూలంగా దేశంలోని అనేక ప్రాంతాల్లో అల్లర్లు, హింస చెలరేగాయి.

పైన మనం అధ్యయనం చేసిన వాస్తవాలను అందరికీ తెలియజేయాల్సిన బాధ్యత మనందరిపై ఉంది. పౌరసత్వ సవరణ చట్టంపై అపోహలను తొలగించి, మన దేశానికి వ్యతిరేకంగా జరుగుతున్న కుట్రలను తిప్పి కొడదాం. ★

# లక్ష మంది శరణార్థుల పడిగాపులు

'చరిత్ర శపించినవారు'–హిందూ శరణార్థులకు హిందూ అమెరికన్ ఫౌండేషన్ పెట్టిన పేరు ఇది. మార్చి 31,2013న ఆ సంస్థ సంచాలకుడు సమీర్ కాల్రా విడుదల చేసిన విషయాలు దిగ్భ్రమ గొలుపుతాయి. ఇది అమెరికాలోని హిందువులు ఏర్పాటు చేసిన హక్కుల రక్షణ సంస్థ (హెచ్ఏఎఫ్). ప్రపంచ వ్యాప్తంగా హిందువులు ఎదుర్కొంటున్న సమస్యల గురించి పోరాడుతున్నది. మిగిలిన దేశాలలో హిందువులు ఎదుర్కొంటున్న సమస్యలకీ, పాకిస్తాన్‌లో హిందువులు ఎదుర్కొంటున్న పీడనకూ ఎంతో తేడా ఉంది. అక్కడ హిందువుల మీద పథకం ప్రకారం హింసాకాండ సాగుతున్నది. మత వివక్ష సుస్పష్టం. పాకిస్తాన్ మైనారిటీల మీద, వారి మతాచారాల మీద తీవ్ర అణచివేత కొనసాగుతున్నది. ఇటీవలి కాలంలో దాదాపు 1,00,000 మంది భారతదేశానికి శరణార్థులుగా వచ్చారని ఆ సంస్థ వెల్లడించింది.

పాకిస్తాన్‌కు సమీపంగా ఉన్న రాజస్తాన్‌లోని జోధ్‌పూర్‌లో శరణార్థులు ఎక్కువగా ఉన్నారు. అందుకే 2023 (జనవరి 14–16) ఆరంభంలోనే హెచ్ఏఎఫ్ ఈ నగరాన్ని సందర్శించింది. సంస్థ సంచాలకుడు సమీర్, అమెరికాలో ఉంటున్న కొందరు భారతీయ వైద్యులు అక్కడకు వెళ్లారు. స్థానికంగా ఉన్న కొన్ని హిందూ సంస్థలు వీరికి సహకరించాయి.

1947, దేశ విభజన సమయంలో తమ దేశంలో మైనారిటీలను (హిందువులు, సిక్కులు, క్రైస్తవులు తదితరులు) భద్రంగా చూసుకుంటామని పాకిస్తాన్ స్థాపకుడు మహమ్మదలీ జిన్నా హామీ ఇచ్చాడు. కానీ ఆది నుంచి అక్కడ హిందువులు, మైనారిటీలు వివక్షకు గురి అవుతూనే ఉన్నారు. నాటి నుంచి సరిహద్దులు దాటి భారతదేశంలోకి వస్తున్నారు. ఇది దశల వారీగా జరిగింది. 1965, 1971 (యుద్ధాల వేళ), 1992 తరువాత భారత్‌కు పాక్ శరణార్థులు వెల్లువెత్తారు. అయితే 1971 తరువాత వచ్చిన వారినే శరణార్థులు అని పిలుస్తారు. 1965లో ఒక్క రాజస్తాన్‌కే 8000 మంది వచ్చారు. 1971లో 90,000 మంది భారత్‌కు వచ్చారు. 1992 తరువాత 20,000 మంది వచ్చారు. భారత్–పాక్ యుద్ధాల సమయంలో అక్కడి హిందువులను 'దేశ వ్యతిరేకులు'గా ప్రకటించారని హెచ్ఏఎఫ్ నివేదిక చెబుతున్నది. అప్పటి నుంచి వారి మీద ఆంక్షలు మరింత తీవ్రమయినాయి. ఒక పక్క పాక్ ప్రభుత్వం, మరొకవైపు జిహాదీలు లేదా ఉగ్రవాదులు, ముస్లిం మత గురువులు కూడా వారిని వేధించే పనిని యథేచ్ఛగా సాగిస్తున్నారు. కాలీబెరీ (రాజస్తాన్) శరణార్థి శిబిరంలో ఉంటున్న ఒక మహిళ చెప్పినదాని ప్రకారం రహీంయార్‌ఖాన్ జిల్లాలో ముస్లిం మత గురువులు హిందువులు మతం మార్చుకోకపోతే ఇక్కడ ఉండక్కరలేదు అని బాహాటంగానే ప్రకటిస్తున్నారు. హిందువులుగా ఉండదలుచుకున్న వాళ్లకి పాకిస్తాన్‌లో చోటు లేదని చెబుతున్నారు. అసలు హిందూ వివాహాల రిజిస్ట్రేషన్‌కు సంబంధించి ఎలాంటి చట్టాలు లేకపోవడం వల్ల వివాహితలను కూడా అపహరించి మతం మార్చి వేరే పెళ్లిళ్లు చేస్తున్నారు. పైగా అపహరించుకుపోయిన వాళ్లే ఆమె చేత ఇష్టపూర్వకంగా మతం మార్చుకున్నట్టు, పెళ్లి చేసుకున్నట్టు సంతకాలు చేయిస్తారు. ఇందులో పోలీసుల జోక్యం ఉండదు. ఈ వ్యవహారానికి ఎదురు చెబితే ఆమె కుటుంబంలోని వారందరినీ చంపేస్తామని బెదిరిస్తారు. ఈ తరహా బాధితులు కూడా రాజస్తాన్‌కు వచ్చారు.

ఇక్కడ 1992 ప్రస్తావన అయోధ్యకు సంబంధించినది. ఆ సంవత్సరం ఇక్కడ వివాదాస్పద కట్టడాన్ని కూలిస్తే అక్కడి హిందువులను లక్ష్యం చేసుకుని హింసాకాండ సాగించారు. ఆ సమయంలో ఉపఖండమంతటా కూడా హిందువులను హింసించారు. ముస్లిం మూకలు హిందువుల మీద, వారి ఆలయాల మీద దాడులు చేశాయి. ఆ తరువాత భారీగా హిందువులు తరలి వచ్చారు. 2009లో 6000 మంది భారత్‌లో తలదాచుకోవడానికి వచ్చారు. అప్పటి నుంచి ఏటా వేయి మంది రాజస్తాన్‌కు వస్తున్నారని రాజస్తాన్‌కు చెందిన హిందూ సింగ్ శోధ్ తెలిపింది. పాకిస్తాన్‌కు పక్కనే ఉండడం వల్ల కావచ్చు, రాజస్తాన్‌లోనే 400 హిందూ శరణార్థి శిబిరాలు ఉన్నాయి. రాజస్తాన్‌లోని ప్రతి జిల్లాలోను హిందూ శరణార్థులు కనిపిస్తారని హిందూ సంఘాలు చెబుతున్నాయి. ఈ శరణార్థులు ఎక్కువగా పాక్‌లోని సింధు ప్రాంతం, రహీమ్‌యార్ ఖాన్, బహావల్పూర్ జిల్లాల వారే. పంజాబ్, హరియాణా, గుజరాత్, ఢిల్లీలలో కూడా పాక్ నుంచి వచ్చిన హిందువులు దీనస్థితిలో కనిపిస్తారు.

శరణార్థి శిబిరాలలో ఉంటున్నవారి నోట సాధారణంగా ఒకే రకం మాటలు వినిపిస్తాయి. సామాజిక వివక్ష, హిందూ దేవాలయాల ధ్వంసం, మత స్వేచ్ఛ లేకపోవడం, ఆర్థిక దోపిడీ, భూకామందుల పీడన; రైతుల వేధింపు, దీనితో పాటు పాఠశాలల్లో హిందువుల పట్ల చూపే ధోరణి వారిని ఇక్కడికి చేర్చాయి. పాఠశాల ఉపాధ్యాయులు హిందువుల పిల్లలతో బలవంతంగా ఖురాన్ చదివిస్తారు. సాధారణంగా ఆడపిల్లకు 16 ఏళ్లు వస్తే ఇక భయం మొదలు. అది అక్కడ వివాహ అర్హత వయసు. బాలికలను అపహరించి, మతం మార్చి వృద్ధులకు ఇచ్చి పెళ్లి చేస్తారు.

నిజమే, భారత్ ఆశ్రయమిస్తుందని వారు ఆశించి వచ్చారు. కానీ ఇంతకాలం వారి ఆశ నెరవేరలేదు. రాజస్తాన్‌లో అశోక్ గెహ్లాట్ ప్రభుత్వం వారిని అష్టకష్టాలు పెట్టింది కూడా. మండు టెండలలో వారి శిబిరాలను కూల్చివేయించినట్టు వార్తలు వచ్చాయి. ఇప్పుడు సీఏఏ ఇలాంటి వారికి పౌరసత్వం ఇవ్వాలని అనుకుంటున్నది. వారికి సగౌరవమైన జీవితం ఇవ్వాలని చూస్తున్నది. ఇది తప్పా? ★



## జోగ్దాస్ మహరాజ్

భద్రత కోసం, పౌరసత్వం కోసం వందలాదిమంది పాకిస్తానీ హిందువులు భారతదేశానికి వచ్చారు.కానీ ఇక్కడ పౌరసత్వం ఇవ్వడానికి ఉన్న అనేక నియమ నిబంధనలు వారిని ఏళ్ల తరబడి ఏ దేశానికీ చెందని పౌరులుగానే ఉంచేస్తున్నాయి. జోగ్దాస్ మహరాజ్ రెండు దశాబ్దాల పాటు భారత పౌరసత్వం కోసం నిరీక్షించారు. ఆయన వయసు 82 సంవత్సరాలు. పాకిస్తాన్ నుంచి రాజస్థాన్‌లోని కాలిబేరి ప్రాంతానికి వలసిన వచ్చిన హిందువులలో ఎంతో మన్నన మర్యాద కలిగిన వ్యక్తి. ఆఖరికి గడచిన మాసంలో తాను ఏ దేశానికీ చెందని పౌరునిగా కన్ను మూశారు. ఆగస్ట 2000 సంవత్సరంలో మహరాజ్ తన తొమ్మిదిమంది కుటుంబ సభ్యులతో కలసి సరిహద్దు దాటి భారత్ చేరుకున్నారు. పాకిస్తాన్‌లోని పంజాబ్ ప్రాంతంలోని, రహీంయార్ ఖాన్ జిల్లాలో చవిచూసిన వివక్ష, అనుభవించిన కష్టాలు, డబ్బు ఇబ్బందుల దృష్ట్యా భారతదేశంలో ఉండిపోవాలని ఆయన భావించారు. చివరికి ఇలా జరిగింది. 'పౌరసత్వం కోసం ఎదురు చూసి చూసి మా నాన్న కన్నుమూశారు. మేం ఎక్కడికి పోలేని పరిస్థితిలో ఉన్నాం' అన్నారు మహరాజ్ కుమారుడు హర్జీరామ్ భీల్. **(ది హిందు, జూన్ 12,2021)**

## గాము రామ్

గాము రామ్ (40), ఆయన కుటుంబం మంచి జీవితం కోసం పదేళ్ల క్రితం పాకిస్తాన్ నుంచి జోధ్‌పూర్ వలస వచ్చింది. మీ కష్టాలు మేం తీరుస్తాం అంటూనే కాంగ్రెస్ ప్రభుత్వం (నాడు ఉన్నది) కనీసం పట్టించుకోలేదు. జోధ్‌పూర్‌కు పది కిలోమీటర్ల దూరంలో ఉన్న భీల్ బస్తీలోనే (గంగనారోడ్) ఆయన కుటుంబంతో కలసి నివాసం ఉంటున్నారు. పాకిస్తాన్‌లోని దుర్భర పరిస్థితులను తట్టుకోలేక వచ్చిన వేలాది మంది హిందువులు అక్కడే ఉంటున్నారు. ఇలా అత్యధిక సంఖ్యలో పాకిస్తాన్ హిందూ శరణార్థులు నివాసం ఉన్న ప్రాంతం జోధ్‌పూర్. **(ది హిందు, నవంబర్ 14,2023)**

## నిరాశతో వెనక్కి

భారత పౌరసత్వాన్ని ఆశిస్తూ పాకిస్తాన్ నుంచి రాజస్తాన్ వచ్చిన దాదాపు 800 మంది హిందువులు మళ్లీ 2021లో తమ ఆశ నెరవేరక పాకిస్తాన్ వెళ్లిపోయారు. వీరంతా అక్కడ జరుగుతున్న మత వివక్ష బాధితులే. ఈ సంగతి పాకిస్తాన్ నుంచి వచ్చిన హిందూ శరణార్థుల హక్కుల కోసం పోరాడుతున్న న్యాయవాదుల బృందం సీమంత్ లోక్ సంఘటన్ వెల్లడించింది. పాకిస్తాన్ ప్రభుత్వం హిందువులకు పౌరసత్వం ఇచ్చే ఆలోచనలో ఉందన్న విషయం తెలిసి వీరంతా వెళ్లారు. **(ది హిందు, మే 8,2022)**

## పాక్ నేషనల్ అసెంబ్లీలో..

'ఏటా 5,000 మంది హిందువులు పాకిస్తాన్ నుంచి భారత్‌కు శరణార్థులుగా వలసపోతున్నారు'. ఇది పాకిస్తాన్ అత్యున్నత చట్టసభ నేషనల్ అసెంబ్లీలో అధికార పక్షం ముస్లింలీగ్ నవాజ్ (పీఎంఎల్-ఎన్) సభ్యుడు డాక్టర్ రమేశ్ కుమార్ వాంక్వాని చేసిన ప్రకటన. శాంతిభద్రతల పరిస్థితి గురించి చర్చ జరిగినప్పుడు డాక్టర్ వాంక్వానీ ఈ మాట చెప్పారు. సింధ్ ప్రాంతంలో గడచిన రెండు మాసాలలోనే మత చిహ్నాలను అపవిత్రం చేసే సంఘటనలు, ఎక్కువగా మైనారిటీల మత గ్రంథాలను దహనం చేయడం వంటి ఘటనలు జరిగాయని ఆయన చెప్పారు. మేము పాకిస్తాన్‌లో భాగం కాదా అని ఆయన సూటిగానే ప్రశ్నించారు. **('డాన్' మే 13, 2014)**

# సీఏఏ వ్యతి

**డిసెంబర్ 31, 2014 ముందు వరకు పాకిస్తాన్, బంగ్లాదేశ్, అఫ్ఘానిస్తాన్ అనే మూడు ముస్లిం దేశాల నుండి వచ్చిన అల్పసంఖ్యాకులకు (హిందూ, పార్సి, క్రిస్టియన్, సిక్కులు, బౌద్ధ, జైన్) పౌరసత్వం ఇచ్చేందుకు ఉద్దేశించిన పౌరసత్వ సవరణ చట్టం 2019ని అమలులోకి తెస్తూ కేంద్రం తీసుకున్న నిర్ణయం చరిత్రాత్మకం. హర్షించదగ్గ విషయం. ఆ దేశాలలో మతపరమైన వివక్ష, హింసను ఎదుర్కొంటున్న అభాగ్యులకు దీని ద్వారా భారత్‌లో గౌరవప్రదమైన సామాజిక జీవితం దక్కుతుంది.**

మత ప్రాతిపాదికన జరిగిన దేశ విభజన హిందువులకు అన్ని రకాలుగా నష్టం కలిగించింది. పాకిస్తాన్ నుండి భారత్‌కు వచ్చిన హిందువుల బాధలు వర్ణనాతీతం. ఆస్తులు, బంధువులు, భూములు కోల్పోయి; ముస్లింలు జరిపిన అత్యాచారాలలో తమ భార్యాపిల్లలను కోల్పోయి నిజంగానే కట్టుబట్టలతో వారు భారతదేశానికి తరలివచ్చారు. కానీ ఆర్థికంగా, సామాజికంగా వెనుకబడిన ఒక పెద్ద సమూహం మాత్రం ఆనాడు పాకిస్తాన్ విడిచి రాలేక పోయింది. నిజానికి వారిని రానివ్వలేదు. వారంతా దళితులే.


ఉద్దేశపూర్వకంగా పాకిస్తాన్ ప్రభుత్వం దళితులను అక్కడే ఆపింది. మరుగుదొడ్లు కడగడం, రోడ్లు ఊడవడం వంటి పనుల కోసమే వారంతా భారతదేశానికి రాకుండా అడ్డుకుంది. ప్రముఖ బ్రిటిష్ చరిత్రకారిణి అలిస్ అల్బినియా తన పుస్తకం 'ఎంపైర్స్ ఆఫ్ ఇండస్: ది స్టోరీ ఆఫ్ ఎ రివర్'లో ఈ పరిణామాలను నమోదు చేశారు.

విభజన తర్వాత సింధ్‌లో మతపరమైన అల్లర్లు ప్రారంభమయ్యాయి. భారత ప్రభుత్వం జనవరి, 1948లో తరలింపు చర్యను ప్రారంభించింది. ప్రతిరోజూ దాదాపు 3,000 మంది హిందువులు కరాచీని వీడడం ప్రారంభించారు. నగర పాలక సంస్థలో స్వీపర్లుగా, మురుగుకాల్వలను శుభ్రం చేసే పనిలో ఉన్న నిమ్న కులాల హిందువులు వేగంగా, అంటే అప్పటికి ఒక నెలలోనే భారతదేశానికి బయలుదేరుతున్నారని పాకిస్తాన్ ప్రభుత్వం గ్రహించింది. కరాచీ నగరంలోని పారిశుద్ధ్య విభాగంలో 2,000 ఉద్యోగాలు ఉన్నాయి. అయితే ఈ ఖాళీలను భర్తీ చేయడానికి తగినంత మంది లేరు.



లియాఖత్

# రేకులంతా దళిత ద్వేషులే!



> దళితుల పక్షాన ఉంటాం, మాట్లాడుతాం, దళితుల కోసం పోరాడుతామనే కమ్యూనిస్టు పార్టీలు, డీఎంకే, బీఎస్పీ, ఆమ్ ఆద్మీ పార్టీ వంటివి ఇప్పుడు సీఏఏని వ్యతిరేకించడం దేనికి సంకేతం?

ఎందుకంటే ముస్లింలు ఆ ఉద్యోగాలు చేయాలని ఎప్పుడూ ఆలోచించలేదు. ఫిబ్రవరి 1948లో, పాకిస్తానీ ప్రభుత్వం తన పరిపాలనా విధానాలను సమీక్షించవలసి వచ్చింది. ఇది పారిశుద్ధ్య సేవలలో నిమగ్నమైన 'అణగారిన తరగతుల' వలసలను అడ్డుకునేందుకు దారితీసింది.

దీనిపై అప్పటి భారత హైకమిషనర్, ప్రధాని లియాఖత్ అలీఖాన్‌కు ఫిర్యాదు చేయగా, 'వారు (పారిశుద్ధ్య కార్మికులుగా పనిచేస్తున్న హిందువులు) వెళ్లిపోతే కరాచీ వీధులు, మరుగుదొడ్లు ఎవరు శుభ్రం చేస్తారు?' అని స్పందించారు. ఈ విధంగా పాకిస్తాన్‌లో మిగిలిపోయిన హిందువులలో ముఖ్యంగా దళితుల సంఖ్యే ఎక్కువ. ప్రముఖ వార్తాపత్రిక జరిపిన పరిశోధనలో ఇప్పటి వరకూ పౌరసత్వం కోసం దరఖాస్తు చేసుకున్న 5,764 శరణార్థులలో 70 శాతం మంది దళితులే అని తేలింది.

విభజన తరువాత తూర్పు పాకిస్తాన్ (నేటి బంగ్లా)లో దళితుల పరిస్థితుల గురించి అప్పటి పాకిస్తాన్ న్యాయ, కార్మిక శాఖ మంత్రి జోగేంద్ర నాథ్ మండల్ ఆ దేశ ప్రధాని లియాకత్ అలీఖాన్‌కి రాసిన లేఖలోని కొన్ని అంశాలను గుర్తు చేసుకుందాం.

దళితులంటే పడని ముస్లింలు చేసిన ఫిర్యాదును అటువంటి విచారణ జరపకుండానే దళితులను అరెస్ట్ చేసేవారు (గోపాల్ గంజ్ సంఘటన). సిల్హెట్ జిల్లాలో ఆర్మీ, పోలీసులు అక్కడ దళిత మహిళలను ఆర్మీ క్యాంపులకు తీసుకొని వెళ్లి ఆర్మీ ఆఫీసర్లను శారీరకంగా సుఖపరచాలని ఒత్తిడి తీసుకువచ్చేవారు. లేకుంటే వారిని భౌతికంగా గాయపరిచేవారు. నాచోలే జిల్లాలో పోలీసులు ముస్లింలతో కలిసి అక్కడున్న దళితుల ఆస్తులను దోచుకోవడమే కాకుండా ఇళ్లు తగలబెట్టడం, చేపలు పట్టే వలలను ధ్వంసం చేయడం, మహిళల మీద అత్యాచారాలు విస్తృతమయ్యాయి. 350 ఇండ్లు గల కలిశ్రా గ్రామంలో అక్టోబర్ 28, 1950న జరిగిన విధ్వంసం వల్ల మూడు ఇళ్లు మాత్రమే మిగిలాయి. మిగిలినవాటిని తగలబెట్టారు, లేదా ధ్వంసం చేశారు. బారిసాల్ జిల్లా , చుట్టుపక్కల గ్రామాలలో ముస్లింలు జరిపిన దాడుల్లో దాదాపు పదివేల మంది దళితులు చనిపోయారు. ఆస్తులు కోల్పోయిన హిందువులకు వాటిని ఢిల్లీ ఒప్పందంలో భాగంగా తిరిగి ఇప్పించాల్సిన ప్రభుత్వం ఆ బాధ్యతను నిర్వర్తించలేదు.

సింధు పాకిస్తాన్‌లో లక్షల మంది దళితుల మతం మార్చారు. దళిత అమ్మాయిలను చెరపట్టారు. వందల గురుద్వారాలు, మందిరాలు మసీదులుగా మారాయి. పాకిస్తాన్ హిందువుల పాలిట శాపభూమిగా మారింది. ఈ విధంగా దేశ విభజన మిగిల్చిన ఆ దారుణ విషాదంలో, దుఃఖంలో ఎక్కువ మంది దళితులే నష్టపోయారు.

ఈ అత్యాచారాలు తట్టుకోలేక భారతదేశానికి వలసవచ్చిన శరణార్థుల మీద ఇక్కడి నాటి ప్రభుత్వం కూడ ఎన్నో అత్యాచారాలు జరిపింది. బంగ్లాదేశ్ నుంచి వచ్చిన నామశూద్రులు, ఇతర దళిత ప్రజలు పశ్చిమబెంగాల్లోని మార్చిజాపి లో శరణార్థులుగా ఉంటే, వారి మీద నాటి కమ్యూనిస్టు ప్రభుత్వం 1979 సంవత్సరంలో దారుణమైన దాడులు జరిపింది (State sponsored dalit assassination by West Bengal Communist Government in 1979).

ప్రస్తుత పశ్చిమబెంగాల్ సందేశ్ ఖాలిలో తృణమూల్ కాంగ్రెస్ నేత షేక్ షాజహాన్ దళిత గిరిజన మహిళల మీద అనేక సంవత్సరాలుగా జరుపుతున్న అత్యాచారాలు గురించి కొన్నిరోజులుగా వింటూనే ఉన్నాం. ఇలా మనసులను కలిచి వేసే సంఘటనలు ఎన్నో!

తరతరాలుగా కష్టాలనే, విషాదాలనే చూస్తున్న, ఎదుర్కొంటున్న, కనీస మానవ హక్కులకు నోచుకోని శరణార్థులకు పౌరసత్వం ఇవ్వడానికి ఉద్దేశించిన సీఏఏని బీజేపీయేతర పక్షాలు, హక్కుల నేతలు, వామపక్షాలు, ఒక వర్గం మీడియా వ్యతిరేకించడం సిగ్గుచేటు. అమానుషం కూడా. జర్నలిస్ట్ దిలీప్ మండల్, అడ్వకేట్ నితిన్ మేశ్రం వంటి దళిత మేధావులు ఈ చట్టాన్ని స్వాగతిస్తున్నారు. దళితుల పక్షాన ఉంటాం, మాట్లాడుతాం, దళితుల కోసం పోరాడుతామనే కమ్యూనిస్టు పార్టీలు, డీఎంకే, బీఎస్పీ, ఆమ్ ఆద్మీ పార్టీ వంటివి ఇప్పుడు సీఏఏని వ్యతిరేకించడం దేనికి సంకేతం? అందుకే 70 నుండి 80 శాతం వరకు దళితులు లబ్ధి పొందే ఈ చట్టాన్ని వ్యతిరేకించడం దళితులను వ్యతిరేకించడమే.

**కృష్ణబాబు నాయక్**

8522849697

krishnajnu1@gmail.com



**ఒకప్పుడు కనుచూపుతోనే శాసించారు. సైగలతోనే శాసనాలు చేశారు. ప్రగతిభవన్‌ను గడీలాగా తయారుచేశారు. ప్రజలు ఎన్నుకున్న వారినే కాదు... శాసనాల్లో భాగస్వాములయ్యే మంత్రులను కూడా ఈ గడీలోకి అనుమతించలేదు. తెలంగాణను పదేళ్లపాటు ఒంటిచేత్తో పాలించారు. తమ కుటుంబానికి, తాము అనుకున్నవాళ్లకు మాత్రమే తెలంగాణ అధికార సౌలభ్యాలు, ఫలాలు అందాలనుకునేంతగా ఓ రకంగా నియంతృత్వ పాలన సాగించారు. అంతేకాదు.. 'తెలంగాణ బాపు'గా పిలిపించుకున్నారు. ఈ వర్ణన అంతా ఒకరి గురించే.. ఆయనకు సంబంధించిన ఒక కుటుంబం గురించే.. అంటే.. ఆ స్థాయిలో ఓ వెలుగు వెలిగిన కల్వకుంట్ల చంద్రశేఖర రావు. ఇంటి నుంచి బయటకు రాలేని, జనాలకు.. కనీసం మీడియాకు కూడా ముఖం చూపించలేని పరిస్థితికి చేరుకున్నారు. కల్వకుంట్ల కుటుంబసభ్యులు కూడా ఢిల్లీలో రోడ్లమీద పడిగాపులు కాయాల్సిన అవస్థలు తెచ్చుకున్నారు. అందుకే అంటారు 'కాలం బలీయమైనద'ని. పరిస్థితులు పగబడితే తట్టుకోలేరని. ఇప్పుడదే జరుగుతోంది. ఒకప్పుడు ఆ కుటుంబం చెప్పిందే.. శాసనంగా, మాటే.. ఆదేశంగా పాటించాల్సిన అనివార్య పరిస్థితుల నుంచి.. జరుగుతున్న పరిణామాలను ఓ ప్రదర్శన మాదిరిగా చూస్తోంది తెలంగాణ సమాజం.**

రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ కూతురు కవితను ఎన్ ఫోర్స్‌మెంట్ డైరెక్టరేట్ (ఈడీ) అధికారులు అరెస్ట్ చేశారు. ప్రత్యేక రాష్ట్రం ఆవిర్భవించిన నాటి నుంచి హైదరాబాద్‌లో తాము ఏది చెబితే అదే జరిగింది. ఏది కావాలంటే అది చెంతకు చేరింది. తాము ఏది చేయాలంటే ఎదుటివాళ్లు అదే చేశారు. ఓ రకంగా హైదరాబాద్‌ను తమ అడ్డాగా అనుకున్నారు. కానీ, అదే హైదరాబాద్ అడ్డాలో కవితను ఈడీ అధికారులు అరెస్ట్ చేసి, అప్పటికప్పుడు రాత్రికి రాత్రే ప్రత్యేక విమానంలో ఢిల్లీకి తరలించారు. మరుసటిరోజు న్యాయస్థానంలో హాజరు పరిచారు.

దాదాపు రెండేళ్లుగా ఢిల్లీ లిక్కర్ వ్యవహారానికి సంబంధించి ఈడీ, సీబీఐ,ఆదాయపు పన్ను శాఖల అధికారులు హైదరాబాద్‌లో పలు దఫాలుగా సోదాలు నిర్వహించారు. అక్కడి పలువురి ఇళ్లు, కార్యాలయాలపై దాడులు చేసి, తనిఖీల అనంతరం పలువురిని అరెస్ట్ చేశారు. ఈ వ్యవహారంలో వాళ్లు వాడిన పదజాలం ఆధారంగా వాళ్లందరినీ 'సౌత్ గ్రూప్' అని ఈడీ పేర్కొంది. అనేక ఆధారాలు సంపాదించి, ఆ మేరకు పలువురిని అరెస్ట్ చేసింది. వారందరినీ కేసీఆర్ కూతురు కవితకు వ్యాపార, ఆర్థిక వ్యవహారంలో సన్నిహితులుగా దర్యాప్తు సంస్థలు తేల్చాయి. చివరగా కవిత వంతు వచ్చింది. ఢిల్లీ లిక్కర్ కేసులో సౌత్ గ్రూపునకు చెందిన పలువురి విచారణ సమయంలోనే కవిత ప్రమేయం ఉన్నట్లు ఆధారాలు సంపాదించిన ఈడీ, ఇప్పటికే అరెస్ట్ అయిన పలువురు అప్రూవర్లుగా మారడంతో కవిత పాత్రపై మరిన్ని బలమైన ఆధారాలు సేకరించింది. ఆమెకు ఈడీ,సీబీఐలు పలుమార్లు నోటీసులు జారీ చేశాయి. కానీ, కవిత రెండు,మూడుసార్లు మాత్రమే ఈడీ విచారణకు హాజరయ్యారు. సీబీఐ విచారణకు హాజరుకాకపోగా, అవసరమైతే తనను తన ఇంట్లోనే విచారించాలని, అలా అయితే విచారణకు సహకరిస్తానని జవాబు ఇచ్చింది. దీంతో, సీబీఐ అధికారులు ఓ దఫా అలానే చేశారు. పలు ఆధారాలు సేకరించారు. ఈ క్రమంలోనే పలుమార్లు నోటీసులు ఇచ్చినా విచారణకు హాజరు కాకపోవడంతో ఈడీ అధికారులే స్వయంగా రంగంలోకి దిగారు. ఢిల్లీ నుంచి వచ్చిన ప్రత్యేక విచారణ బృందం ఆమె ఇంట్లో సోదాలు చేపట్టి, కవితను పలు కోణాల్లో ప్రశ్నించారు. దాదాపు నాలుగు గంటల విచారణ తర్వాత ఆమెను అరెస్ట్ చేస్తున్నట్లు ప్రకటించారు. ఆ వెంటనే ప్రత్యేక విమానంలో ఢిల్లీకి తరలించారు. మరుసటిరోజు న్యాయస్థానంలో హాజరు పరచగా, న్యాయస్థానం కవితను ఏడు రోజుల కస్టడీకి అనుమతించింది.

కవిత అరెస్టు సమయంలో చోటు చేసుకున్న పరిణామాలు కూడా తీవ్ర చర్చను లేవనెత్తాయి. ఇప్పటిదాకా తెలంగాణలో, హైదరాబాద్ గడ్డపై తమకు ఎదురే లేదన్న ధీమాతో ఉన్న కేసీఆర్ కుటుంబసభ్యులు, బంధువులు ఇంకా అదే ఆలోచనలో ఉన్నారు. కవితను ఈడీ అరెస్టు చేస్తున్నప్పుడూ ఇదే గర్వం కేటీఆర్‌లో కనిపించింది. 'కవితను ఎలా అరెస్టు చేస్తారు?ఇదంతా కోర్టు ధిక్కరణ? అత్యుత్సాహం ప్రదర్శిస్తున్నారు'అంటూ ఈడీ అధికారుల పట్ల దురుసుగా ప్రవర్తించారు. చివరకు ఈడీ అధికారి ఒకరు 'ఇతన్ని కూడా అరెస్ట్ చేయండి' అనేంతదాకా పరిస్థితి వెళ్లింది. ఆ అధికారి అలా వ్యాఖ్యానించడం బయటికి వచ్చిన ఆడియోలో వినవచ్చు.

మరోవైపు, కన్న కూతురును అరెస్టు చేస్తున్న సమయంలో కేసీఆర్ ఇంట్లోంచి బయటకు రాలేదు. తండ్రీ కూతుళ్ల నివాసాల మధ్య కూతవేటు దూరమే అని చెప్పొచ్చు. కేటీఆర్, హరీష్ రావు మాత్రమే అక్కడ కనిపించారు తప్ప కేసీఆర్‌కు వీరాభిమానులం, ఆయన కుటుంబ సన్నిహితులమని చెప్పుకునే ఏ నాయకుడూ అక్కడ కనిపించలేదు. పార్టీ శ్రేణులు కూడా పెద్దగా ఆ ప్రాంతంలో కనిపించలేదు. అంతేకాదు.. మరుసటిరోజు తెలంగాణ వ్యాప్తంగా బీఆర్ఎస్ శ్రేణులు నిరసనకు పిలుపునిచ్చినప్పటికీ తూతూ మంత్రంగానే సాగిన పరిణామాలను తెలంగాణ సమాజం చూసింది.

ఇక కేసీఆర్ స్థాపించిన తెలంగాణ రాష్ట్రసమితి.. ఇప్పుడు భారత రాష్ట్రసమితిగా పేరు మార్చుకోవడం కూడా ఒకరకంగా దయనీయంగానే తయారయ్యింది. సాక్షాత్తూ పార్టీ తరపున గెలిచిన ఎంపీలే కండువాలు మార్చేసుకున్నారు. పార్టీ అధికారం కోల్పోగానే.. వాళ్లలో నివురుగప్పిన నిప్పులా దాగిన అసంతృప్తి బాహాటమయ్యింది. పార్టీ ఎంపీలు ఒక్కొక్కరుగా జంపింగ్ జపాంగ్ లయ్యారు. సగానికిపైగాఎంపీలు బీఆర్ఎస్ ను వీడి ఇతర పార్టీల్లో చేరిపోయారు. తొలుత పెద్దపల్లి ఎంపీ వెంకటేష్ నేత కాంగ్రెస్ పార్టీ తీర్థం పుచ్చుకున్నారు. ఆ తర్వాత జహీరాబాద్ ఎంపీ బీబీపాటిల్ కూడా బీజేపీ కండువా కప్పుకున్నారు. ఆ తర్వాత నాగర్ కర్నూలు ఎంపీ రాములు కూడా బీఆర్ఎస్ నుంచి జంప్ అయ్యారు. బీజేపీలో చేరారు. ఇక, వరంగల్ ఎంపీ పసునూరి దయాకర్ కూడా కాంగ్రెస్ పార్టీలో చేరారు. తాజాగా చేవెళ్ల ఎంపీ రంజిత్ రెడ్డి కూడా బీఆర్ఎస్ కు గుడ్ బై చెప్పారు. కాంగ్రెస్ పార్టీ కండువా కప్పుకున్నారు. దీంతో, మొత్తం తొమ్మిది మంది బీఆర్ఎస్ ఎంపీల్లో ఇప్పుడు ఆ పార్టీలో నలుగురే మిగిలారు. అంటే.. ముగ్గురు కాంగ్రెస్ పార్టీలో చేరగా.. మరో ఇద్దరు ఎంపీలు బీజేపీలో చేరారు. దీంతో, ఇప్పుడు బీఆర్ఎస్ పార్టీ

సుజాత గోపగోని, 6302164068

# అప్పుడు శాసించాడు.. ఇప్పుడు ఘోషిస్తున్నాడు


కవిత అరెస్టు

తరఫున పోటీచేయడానికి లోక్ సభ అభ్యర్థులు కరువయ్యారు.

మరోవైపు.. బీఆర్ఎస్ పార్టీ తరఫున గెలిచిన ఎమ్మెల్యేలు పక్క చూపులు చూడటం మొదలెట్టారు. కొందరు ఎమ్మెల్యేల ఫిరాయింపులు కూడా మొదలయ్యింది. ఇన్నాళ్లుగా పలువురు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు స్వయంగా పీసీసీ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని కలిశారు. ఇంకా కలుస్తూనే ఉన్నారు.కానీ, వాళ్లందరికీ కాస్త ఆగాలనే సంకేతాలు వచ్చినట్లు సమాచారం. తొలుతగా ఖైరతాబాద్ ఎమ్మెల్యే దానం నాగేందర్ కు పార్టీ మారే అవకాశం లభించింది. ఆ మరుసటిరోజు రేవంత్ తన వంద రోజుల పాలన సందర్భంగా నిర్వహించిన 'మీట్ ది మీడియా' కార్యక్రమంలో తాము గేట్లు తెరిచామని, ఇక బీఆర్ఎస్ ఖాళీ అవడం ఖాయమని నిర్మొహమాటంగా వ్యాఖ్యానించారు. దీంతో, ఇన్నాళ్లుగా అధికారం ఉంది కదా అని, కేసీఆర్ దృష్టిలో పడకూడదని కుక్కిన పేనుల్లా పడి ఉన్న ఎమ్మెల్యేలు దాదాపుగా పార్టీ మారిపోవడం ఖాయమయ్యిందన్న ప్రచారం జోరుగా సాగుతోంది.

రాష్ట్రంలో లోక్‌సభ ఎన్నికల పోరు రసవత్తరంగా మారబోతోంది. ఇటు కాంగ్రెస్, అటు బీజేపీ కూడా బీఆర్ఎస్‌కు చెందిన నాయకులను ఎగరేసుకుపోతున్నాయి. నిన్నటి వరకు కాంగ్రెస్-బీజేపీని ఖాళీ చేశానని సంబరపడిన కేసీఆర్.. ఇప్పుడు సొంత పార్టీ ఖాళీ అవుతున్నప్పటికీ గుడ్లప్పగించి చూడాల్సిన పరిస్థితి. వంద రోజుల క్రితం బీఆర్ఎస్ పార్టీ నాయకులతో కిటకిటలాడింది. ఇప్పుడు సిట్టింగ్ ఎంపీలు కూడా కేసీఆర్‌కు బై బై చెబుతూ బీజేపీ, కాంగ్రెస్ తరఫున పోటీ చేయబోతున్నారు. ప్రజా విశ్వాసం కోల్పోయినప్పుడు మంద బలం ఎంతగా ఉన్నప్పటికీ ఎన్నికల్లో ఓటమి తప్పదని శాసనసభ ఎన్నికల్లో తెలంగాణ ప్రజలు రుజువు చేశారు.

ఇప్పుడు రాష్ట్రంలో కాంగ్రెస్ తరఫున గెలిచిన శాసనసభ్యులలో పలువురు మహా నాయకులేమీ కాదు. ప్రజా ఆకాంక్షలను, మనోభావాలను గుర్తించకుండా అధికారాన్ని చలాయిస్తే కేసీఆర్ కుటుంబానికి ప్రస్తుతం ఎదురవుతున్న చేదు అనుభవాలే కాచుకొని ఉంటాయి. శాసనసభలో ప్రతిపక్షాలకు మిగిలిన కొద్దిమంది సభ్యులు కూడా గొంతు ఎత్తలేని పరిస్థితిని కల్పించిన కేసీఆర్ విజయగర్వంతో విర్రవీగారు.

ఒకప్పుడు తెలంగాణ సమాజమే తనది.. తన వెనుకే తెలంగాణ జనం అని విర్రవీగిన కేసీఆర్ ఓ రకంగా ఇప్పుడు ఒంటరి అయ్యారు. ఆయన ఇప్పుడున్న పరిస్థితికిగానీ, కవిత అరెస్ట్ అయినందుకు గానీ, రాజకీయ వర్గాల నుంచి, ప్రజలనుంచి కూడా పెద్దగా స్పందన రావడం లేదు. కేసీఆర్ ఖర్మఫలంగా లైట్ గా తీసుకుంటున్నారు. అంతేకాదు.. ఇన్నాళ్లుగా ఎవరు తనకు వ్యతిరేంగా ఉన్నా.. ఎవరు విమర్శించినా.. కేసీఆర్ మాత్రం తెలంగాణ సెంటిమెంట్‌ను ఎత్తుకునే వారు. తెలంగాణ ద్రోహులంటూ ఎదురు తిరిగేవారు. తెలంగాణ ప్రజల్లో సెంటిమెంట్ రెచ్చగొట్టేవారు. టీఆర్ఎస్‌ను బీఆర్ఎస్‌గా మార్చేయడంతో ఇప్పుడా అవకాశం లేకుండా పోయింది.

ఇక, అసెంబ్లీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీకి ఓటు వేసిన వారిలో కొంతమంది లోక్‌సభ ఎన్నికల్లో మాత్రం బీజేపీకి ఓటు వేయాలన్న ఆలోచనలో ఉన్నట్లు అంచనాలు, సర్వేలు తేటతెల్లం చేస్తున్నాయి. దీనికితోడు ప్రధాని మోదీ ప్రభావం కూడా ఉండనే ఉంది. రాష్ట్రంలో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ఒకవైపు, ప్రజా బలాన్ని పెంచుకుంటూ, బీజేపీ మరోవైపు మోహరించి ఉన్నందున కేసీఆర్ పార్టీ పరిస్థితి ఏంటనే సందేహం సహజంగానే కలుగుతుంది. గతంలో చంద్రబాబును అరెస్టు చేసి జైల్లో పెట్టినపుడు హైదరాబాద్‌లో ధర్నాలు చేసిన వారిని ఉద్దేశించి కేటీఆర్ చేసిన వ్యాఖ్యలను ఇప్పుడు నెటిజన్లు గుర్తు చేస్తున్నారు. కవితను ఢిల్లీకి తీసుకుపోయారు కనుక అక్కడ ధర్నాలు చేసుకోండని కేటీఆర్ ను హేళన చేస్తున్నారు. స్వరాష్ట్రం సిద్ధించిన తర్వాత తెలంగాణ రాజకీయాలను కలుషితం చేయడంతో పాటు అవినీతి మయం చేసిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందన్న విశ్లేషణ ఉంది. ఆయన పుణ్యమా అని ఇప్పుడు ప్రతిపక్షంలో ఉన్న వాళ్లు అధికారం లేకుండా, డబ్బు లేకుండా ఉండలేని పరిస్థితులు ఏర్పడ్డాయి. తెలంగాణ అంటే కల్వకుంట్ల కుటుంబం కాదని ఇప్పటికైనా కేసీఆర్ గ్రహిస్తేనే రాజకీయాల్లో మనగలుగుతారన్న వాదన ఉంది. ఉద్యమ సమయంలో తమ ఆకాంక్షలను నెరవేర్చగలిగే నాయకుడ్ని కేసీఆర్‌లో చూశారు. అధికారంలోకి వచ్చాక ఆయనలోని నియంతను, ఫ్యూడల్‌నూ చూశారు. కుటుంబ సభ్యుల దర్పాన్ని, అధికార దుర్వినియోగాన్ని గమనించారు. ఫలితంగా కేసీఆర్ ఇప్పుడు ఒంటరి వాడయ్యారు. తెలంగాణ సమాజాన్ని తాను మాత్రమే కాచి వడపోశానని చెప్పుకొనే కేసీఆర్, తెలంగాణ ప్రజలకు ఆత్మగౌరవం అత్యంత ప్రధానం అన్న వాస్తవం ఎందుకు గ్రహించలేకపోయారన్న చర్చ ఇప్పుడు జరుగుతోంది. ప్రజలతో మమేకం అవుతూ సంస్థాపరంగా పార్టీ బలోపేతంపై దృష్టి పెడితే ఎన్ని ఒడుదొడుకులనైనా ఎదుర్కోవచ్చన్న వాస్తవాన్ని కేసీఆర్ గ్రహించలేదు. వాస్తవంగా తెలంగాణ ఉద్యమంలో సర్వస్వం వదులుకొని, త్యాగాలు చేసి కొట్లాడిన వాళ్లందరినీ తన అహంకారంతో దూరం చేసుకున్న కేసీఆర్.. తెలంగాణ ఉద్యమకారులను జైలుకు పంపించిన, తెలంగాణను బాహాటంగానే వ్యతిరేకించిన వాళ్లను పార్టీలో చేర్చుకొని అందలం ఎక్కించిన పరిస్థితులను, అనుభవాలను ఇప్పుడు రాజకీయ శ్రేణులు, ప్రజలు కూడా బేరీజు వేసుకుంటున్నారు.


వ్యాసకర్త : సీనియర్ జర్నలిస్ట్

నేషనల్‌డెమొక్రటిక్ అలయెన్స్(ఎన్‌డిఏ) భాగస్వామ్య పక్షాలు బీజేపీ, తెలుగుదేశం, జనసేన పార్టీలు ఆంధ్రప్రదేశ్‌లోని చిలకలూరిపేట బొప్పూడిలో మార్చి 17న నిర్వహించిన ప్రజాగళం సభ రాష్ట్ర రాజకీయ పరిస్థితులు, వైసీపీ ప్రభుత్వం అనుసరిస్తున్న ప్రజావ్యతిరేక పాలనపై ప్రజల ఆగ్రహాన్ని వెల్లడించింది. ఇప్పుడు ఈ అంశాలపైనే రాష్ట్రంలో చర్చ జరుగుతోంది. ఈ సభకు అశేష ప్రజానీకం హాజరైంది. వైసీపీ ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలు, అవినీతి, వనరుల దోపిడి, అశాంతి, రౌడీయిజం, మతవివక్షలను అయిదేళ్లుగా ఎదుర్కొన్న ప్రజానీకం ఈ సభకు హాజరై ప్రతిపక్షాలకు మద్దతు ప్రకటించింది. ప్రధానమంత్రి నరేంద్రమోదీ, టీడీపీ, జనసేన అధినేతలు చంద్రబాబునాయముడు,పవన్ కల్యాణ్, బీజేపీ రాష్ట్ర అధ్యక్షురాలు దగ్గుబాటి పురందేశ్వరి వంటి నాయకుల ప్రసంగాలు ఆసాంతం విన్నారు. వారు వైసీపీపై చేస్తున్న విమర్శలకు సభికులు గళం కలిపి ప్రభుత్వం పట్ల వ్యతిరేకతను తెలియచేశారు.



# డబుల్ ఇంజన్ సర్కార్

మరో ప్రధాన అంశం టీడీపీ తిరిగి ఎన్‌డిఏ కూటమి చేరడం. ఒకప్పుడు బీజేపీ ప్రభుత్వాన్ని, ప్రధాని మోదీని విమర్శించిన టీడీపీ ఇప్పుడు తప్పు తెలుసుకుని ప్రధాని మోదీ లేకపోతే అధికారం మాట అటుంచి రాష్ట్రంలో మనలేమని గ్రహించింది. తమను, రాష్ట్రాన్ని రక్షించాలని ప్రధానిని అభ్యర్థించింది. ప్రధానిని ఎన్నికల ప్రచారానికి తీసుకువచ్చి తమకు ఆయన అభయం ఉన్నదని అధికార వైసీపీకి హెచ్చరిక చేయించుకుంది. అవినీతిలో మునిగిన వైసీపీ పాలనను తీవ్రంగా ప్రధాని నరేంద్రమోదీ విమర్శించారు. వైసీపీ, కాంగ్రెస్ వేర్వేరు కావని స్పష్టం చేశారు. ఆంధ్రప్రదేశ్ ప్రజలు వైసీపీని ఇంటికి సాగనంపాలని పిలుపునిచ్చారు. అధికారంలో ఉన్న వైసీపీ వ్యతిరేక ఓట్లను చీల్చేందుకు కాంగ్రెస్ ప్రయత్నిస్తోందని, ఇది గమనించి ప్రజలు తమకు ఓటు వేయాలని కీలక వ్యాఖ్యలు చేశారు. ఎన్డీయే ప్రాంతీయ పార్టీలను కలుపుకుని వెళ్తూ వారి అభివృద్ధిని కోరుకుంటుందన్నారు. చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం, రాష్ట్ర ప్రజల కోసం రాత్రింబవళ్లు కృషి చేస్తున్నారని మోదీ కితాబిచ్చారు. రాష్ట్రంలో ఎన్డీఏ మనం గెలిస్తే డబుల్ ఇంజిన్ సర్కార్ ఏర్పడి, అప్పుడే వికసిత ఆంధ్రప్రదేశ్ సాధ్యం అన్నారు.



**వల్లూరు జయప్రకాష్ నారాయణ**
చైర్మన్,సెంట్రల్ లేబర్ వెల్ఫేర్ బోర్డు, కేంద్ర కార్మిక, ఉపాధి మంత్రిత్వశాఖ

**వైసీపీ సర్కార్‌ను సాగనంపాలి**

రాష్ట్రంలో అవినీతి సర్కారుకు చరమగీతం పాడాలని ప్రధాని మోదీ పిలుపు నిచ్చారు. జగన్ పార్టీ, కాంగ్రెస్ పార్టీ వేర్వేరు కాదని.. వీటిని ఒకే కుటుంబం నడువుతోందని విమర్శించారు. ప్రభుత్వ వ్యతిరేక ఓటు చీల్చాలని కాంగ్రెస్ కుట్ర పన్నుతోందని అన్నారు. ప్రజలు ఓటు వేసే ముందు రెండు సంకల్పాలు తీసుకోవాలని సూచించారు. ఒకటి...కేంద్రంలో మరోసారి ఎన్డీఏ ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడం, రెండోది.. ఏపీలో అవినీతి వైసీపీ ప్రభుత్వానికి చరమగీతం పాడటం అని మోదీ అన్నారు. ఏపీ మంత్రులు అవినీతి, అక్రమాల్లో ఒకరితో మరొకరు పోటీపడుతున్నారని.. అందుకే గత ఐదేళ్లు రాష్ట్రంలో అభివృద్ధి జరగలేదని విమర్శించారు. దేశంతో పాటు, ఏపీ అభివృద్ధి కాంక్షించే వారంతా ముందుకొచ్చి ఎన్డీయేకు ఓటేయాలి. రాబోయే ఐదేళ్లు చాలా కీలకం. ఎన్డీయేతోనే రాష్ట్ర అభివృద్ధి సాధ్యమని అన్నారు.

**త్రికూటేశ్వరుని ఆశీస్సులు**

'చంద్రబాబునాయుడు, పవన్ కళ్యాణ్ ఆంధ్రప్రదేశ్ అభివృద్ధి కోసం, రాష్ట్ర ప్రజల కోసం రేయింబవళ్లు కృషి చేస్తున్నారు. వీరి కృషి, పోరాటాన్ని గుర్తించాలి. కోటప్పకొండ దగ్గర బ్రహ్మ, విష్ణు మహేశ్వరుల ఆశీర్వాదం లభించినట్టు భావిస్తున్నా. ముచ్చటగా మూడోసారి అధికారంలోకి వచ్చి దృఢమైన నిర్ణయాలు తీసుకోవాలి. ఈసారి ఎన్నికల ఫలితాలు జూన్ 4న రాబోతున్నాయి. అంటే ఎన్డీయే కూటమికి 400 పైచిలుకు సీట్లు వస్తాయని సూచనలా కనిపిస్తోంది. ప్రాంతీయ భావాలతోపాటు, జాతీయ భావాలను కలుపుకొని కూటమి ముందుకెళ్తుంది. ఇందులో భాగస్వాముల సంఖ్య పెరిగితే మరింత బలం పెరుగుతుంది. ఏపీలో డబుల్ ఇంజిన్ సర్కారు రావాలి. అప్పుడే వికసిత ఆంధ్రప్రదేశ్ సాధ్యం.

**కాంగ్రెస్‌ను ఎన్టీఆర్ మట్టికరిపించారు**

తెలుగు వారికి కాంగ్రెస్ చేసిన అవమానంతోనే తెలుగుదేశం పార్టీ పుట్టిందని, దాని వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు (ఎన్టీఆర్)కాంగ్రెస్ పార్టీని మట్టి కరిపించారని మోదీ అన్నారు. ఆయన పోషించిన రాముడు, కృష్ణుడి పాత్రలు అజరామరమని, ఆయా పాత్రలను తెలుగు సమాజంలో సజీవంగా ఉంచారని అన్నారు. ఆయన శతజయంతిని పురస్కరించుకొని కేంద్రం రూ. 100 వెండి నాణెం విడుదల చేసిందని గుర్తు చేశారు. తెలుగువారి ముద్దుబిడ్డ పీవీ నరసింహారావును



# తోనే శీఘ్ర ప్రగతి

ఎన్డీయే ప్రభుత్వం భారతరత్నతో గౌరవించిందన్నారు. ఎన్డీఏ పార్టీలకు అతీతంగా అందరిని గౌరవిస్తుందన దానికి ఇదే నిదర్శనం అని చెప్పారు.

**వైసీపీ, కాంగ్రెస్ రెండూ ఒకటే**

'రాష్ట్రం ప్రగతి సాధించాలంటే, వైసీపీ ప్రభుత్వం పోయి, ఎన్డీయే నెగ్గాలి. డబుల్ ఇంజిన్ సర్కార్ వస్తే అంతా సవ్యంగా సాగుతుంది. వైఎస్ జగన్, వైఎస్ షర్మిల ఒకే కుటుంబానికి చెందినవారు. అంటే వైసీపీ, కాంగ్రెస్ ఒకటే ఒరలో ఉన్న కత్తులు. వైసీపీపై ఉన్న వ్యతిరేకతను కాంగ్రెస్‌వైపు మళ్లించడానికి కుట్ర చేస్తున్నారు. ప్రజలు అభివృద్ధి కోరుకుంటే ఎన్డీయేకు ఓటు వేసి ఆశీర్వదించాలి. గత ఐదేళ్లలో రాష్ట్రం ఎంతో వెనకబడి పోయింది. దాన్ని అధిగమించడం ఎన్‌డియే వల్లే సాధ్యం. ఇక్కడ కూటమి, కేంద్రంలో ఎన్డీయే సర్కార్ ఉంటే రాష్ట్రంలో మౌలికవసతుల కల్పన, పేదలకు సంక్షేమం అందించడం సాధ్యమని గుర్తించాలి. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఓ పండుగ లాంటి వాతావరణం కోసం టార్చ్‌లైట్ వేసి వెలుగులు నింపాలి. ఢిల్లీకి ఏపీ ప్రజలు తమ సందేశాన్ని పంపించాలంటే ఎన్‌డీయేకు ఓటు వేసి గెలిపించాలి' అని ప్రధాని పిలుపునిచ్చారు..

**ఇండియాకూటమి స్వార్థపరుల బృందం**

ఇండియా కూటమి అవసరాల కోసం ఏర్పాటైన స్వార్థపరుల బృందం. ఇండియా కూటమిలోని పార్టీలు పరస్పరం విరుద్ధంగా మాట్లాడుతుంటాయి. కేరళలో లెఫ్ట్, కాంగ్రెస్ పార్టీ నేతలు పరస్పరం ఆరోపణలు చేసుకుంటారు. ఢిల్లీలో మాత్రం కలిసిపోతాయి. పశ్చిమ బెంగాల్‌లో తృణముల్, లెఫ్ట్ పార్టీలు విమర్శించుకుంటాయి. పంజాబ్‌లో కాంగ్రెస్, ఆప్ కాంగ్రెస్, మార్గాలు వేరు. కాంగ్రెస్, ఇండియా కూటమి మిత్రులను వాడుకుని వదిలేస్తుంది. ఆ కూటమిలోని పార్టీలకు ఏకాభిప్రాయం ఉండదు.

**వచ్చే ఐదేళ్లు అవకాశం ఇవ్వండి..**

దేశంలో ఎన్నికలు షెడ్యూలు వెలువడగానే ఆంధ్రప్రదేశ్‌కు వచ్చాను. ఈ సభకు హాజరైన జనసందోహాన్ని చూస్తుంటే కూటమిపై అభిమానం, వైసీపీ ప్రభుత్వంపై వ్యతిరేకత కనిపిస్తోంది. మీ ఓటు అభివృద్ధికి పడాలి తప్ప అరాచకానికి కాదు. బీజేపీ నేతృత్వంలోని ఎన్డీయే ప్రభుత్వం పేదల కోసం పనిచేస్తుంది. ఏపీలో అభివృద్ధి జరగాలంటే రాష్ట్రంలో డబుల్ ఇంజిన్ సర్కార్ రావాలి. పేదుల, యువత, మహిళా సంక్షేమానికి పునరంకితమవుతాం. రాష్ట్రంలో మౌలికవి వసతులు మెరుగుపరుస్తాం. నౌకాశ్రయాలు నిర్మిస్తాం. నీలి విప్లవానికి పునాదులు వేస్తాం. పీఎం ఆవాస్ యోజన కింద ఏపీలో 10 లక్షల ఇళ్లు నిర్మించి ఇచ్చాం. ఈ పల్నాడు జిల్లాలో దాదాపు 5 వేల ఇళ్లు ఇచ్చాం. ఆయుష్మాన్ భారత్‌తో ఏపీలో కోటి 25 లక్షల మందికి లబ్ధి చేకూరింది. జలజీవన్ మిషన్ కింద కోటి ఇళ్లకు మంచినీటి కనెక్షన్లతో నీరు ఇచ్చాం. రైతుల కోసం ఎన్డీయే ఎంతగానో కృషిచేస్తోంది. కిసాన్ సమ్మాన్ నిధితో పల్నాడు జిల్లా వారికి రూ.700 కోట్లు ఇచ్చాం. ఆంధ్రప్రదేశ్‌ను ఎడ్యుకేషన్ హబ్‌గా మార్చాం. విశాఖలో ఐఐఎం, ఐఐపీఈ ఏర్పాటు చేశాం. తిరుపతిలో ఐఐటీ, ఐసర్ నిర్మించాం. మంగళగిరిలో ఎయిమ్స్, విజయ నగరంలో గిరిజన విశ్వ విద్యాలయం లాంటివి ఎన్నో ఏర్పాటు చేశాం. ఏపీలో నీలి విప్లవానికి ఎన్డీయే ప్రభుత్వం అండగా ఉంటుంది. యువతకు, మహిళలకు ఉద్యోగాలతో పాటు కొత్త అవకాశాల కల్పనకు ప్రణాళిక వేస్తున్నాం. వచ్చే ఐదేళ్లూ డబుల్ ఇంజిన్ సర్కారుకే అవకాశం ఇవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రజలను మోదీ కోరారు.


**సంక్షేమానికి చిరునామా మోదీ**

సంక్షేమానికి, అభివృద్ధికి ప్రధాని నరేంద్రమోదీ చిరునామా అని, భారత్‌ను విశ్వగురువు స్థానంలో నిలిపి ప్రపంచం మెచ్చిన నాయకుడిగా ఎదిగారిన తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబునాయుడు అన్నారు. అంతర్జాతీయ ఆర్థిక వ్యవస్థలో 11వ స్థానంలో ఉన్న దేశాన్ని ఆయన అయిదేళ్లలో ఐదవ స్థానానికి తీసుకవచ్చారని, సమీప భవిష్యత్‌లో మూడవ స్థానానికి చేరతామని అన్నారు. వికసిత్ భారత్ ప్రధాని కల అని, వికసిత్ ఆంధ్రప్రదేశ్ మనందరి కలని, దాని సాధనకు మనమంతా ప్రధాన ఆశయాలతో అనుసంధానం కావాలని పిలుపు నిచ్చారు.

దేశానికి సరేన సమయంలో ప్రధాని మోదీ లాంటి నాయకుడు దొరికారని, ఆయన చేసే ప్రతి ప్రయత్నంలో తాము వెంట ఉంటామని స్పష్టం చేశారు. రాష్ట్ర విభజన తరువాత ఎన్డీఏలో భాగస్వామిగా ఉంటూ కేంద్ర ప్రభుత్వ సహకారంతో 11 జాతీయ విద్యా సంస్థలను రాష్ట్రంలో నెలకొల్పామని, వైసీపీ ప్రభుత్వ సుమారు అయిదేళ్ల పాలనలో రాష్ట్రం బాగా వెనుకబడి పోయిందని ఆందోళన వ్యక్తం చేశారు. మళ్లీ ఎన్డీఏతో పరిస్థితి చక్కబడుతుందని ఆశాభావం వ్యక్తం చేశారు.

**ప్రజల భుజం కాయడానికే...**

అరాచకపాలనతో అల్లాడుతున్న రాష్ట్ర ప్రజల భుజం కాయడానికే ప్రధాని నరేంద్రమోదీ వచ్చారని జనసేన అధినేత పవన్ కల్యాణ్ అన్నారు. రాష్ట్ర రాజధాని అమరావతి దేదీప్యమానంగా వెలగాలని అందుకు తాను అండగా ఉన్నానంటూ ప్రధాని మళ్లీ వచ్చారని చెప్పారు. ఆయన నాయకత్వంలో తిరుమల బాలాజీ ఆశీస్సులతో 2014లో ఘనవిజయం సాధించిన ఎన్డీఏ, ఈ ఎన్నికల్లో బెజవాడ కనకదుర్గమ్మ కరుణతో అంతకుమించిన ఘన విజయం సాధిస్తుందని అన్నారు. వైసీపీ ప్రభుత్వం అవినీతిని పెంచుతూ, రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను ఛిన్నాభిన్నం చేసిందని గణాంకాలు సహా వివరించారు. ★




17

# మన ఆదర్శం శ్రీరామచంద్రుడు

"శ్రీయాసిద్ధి స్సర్వేభవతి
మహతాం .. నోపకరణే

మహా పురుషుల కార్యసాఫల్యము కేవలము వారి స్వత్వము వల్లనే సిద్ధించుచున్నదికాని ఉపకరణము వల్ల కాదు అనే ఆర్యోక్తి గురించి చారిత్రాత్మక ఉపాఖ్యానం ఒకటి ఉంది. భోజమహారాజు పరిపాలనలో దేశమంతటా విద్వత్తు వెల్లివిరుస్తూ ఉండేదట. ఒకనాడు ఆయన బ్రాహ్మణ వేషధారియై ఒక కుటుంబాన్ని సందర్శించి ఆ భార్యాభర్తలకు, కొడుకు కోడళ్లకు ఈ వాక్యం వినిపించి, ఈ సమస్యను వేరువేరుగా ప్రతి ఒక్కరినీ పూర్తిచేయవలసినదిగా కోరాడట! దానికి నవయువకుడు, తరుణ వయస్కుడు అయిన పుత్రుడు సమాధానమిస్తూ...

"విజేతవ్యాలంకాచరణతరణియోజలనిధిః
ర్విపక్షః పౌలస్త్యోరణధునిసహాయాశ్చక పయః
పదాతిర్మర్త్యో సౌన కలమవధి రాక్షసకులం
క్రియాసిద్ధిస్సత్యే భవతి మహతాం నోపకరణే"

హేరాజా! లంకాపురీ విజేత శ్రీరామచంద్రుడు మహాసముద్రమును పాదచారియై దాటినాడు. అతడు ఎదిరించిన పరరాజు పౌలస్త్యుడు మహాబల, సేవా, శక్తిసంపన్నుడు. రావణాసురుడు దశకంకుడు. నవగ్రహములచేతను, కోటానుకోట్ల దేవతలచేతను సేవచేయించుకున్నవాడు. అమృతభాండమునే గర్భమున దాల్చినవాడు. సాక్షాత్తు కైలాసమును తన భుజశక్తితో కదలించిన వాడు. అట్టి ప్రబలమైన శత్రువుతో పోరాడటానికి శ్రీరామునికి రణభూమిన తోడ్పడినవి కోతిమూకలు. తాను నడిపిన పదాతి దళములా అమర్త్యులు., జయించవలసినది అవధులెరుంగని మహారాక్షస సమూహాన్ని. అయినప్పటికి లంకేశ్వర విజేత శ్రీరామచంద్రుడు తన ఆశయాన్ని సాధించాడు కనుక మహాత్ములు తమ కార్యసిద్ధిని ఉపకరణముల వల్ల గాక తమ స్వత్వమువల్లనే నెరవేర్చగలరు సుమా!' అని సమస్యను పూరించాడు.

మనదేశంలో యుగ యుగాలలో మహా పురుషులు ఉదయించడం తమ స్వత్వ ప్రధానంగా ఎన్నో ఘనకార్యాలను చేయడం, ధర్మాన్ని రక్షించడం, సమాజాన్ని సంస్కరించడం, విశ్వానికి విజ్ఞానాన్ని వెదజల్లడం వంటి శాశ్వత కృత్యాలను ఆచరించినట్టు మన చరిత్ర సాక్ష్యమై చెబుతోంది. అట్టి వారిని ఆదర్శంగా గ్రహించి అకర్మణ్యత అవరించుకున్న జాతీయ జీవితాన్ని చైతన్యవంతం చేయాలనే మహత్వ ఆకాంక్షతో ముందంజ వేయడానికి మారుగా మనం అనేకసార్లు వెనుకాడినట్టు ఆ చరిత్రే చూపుతోంది. మహా వ్యక్తులను ఆదర్శం నుండి దూరం చేయాలని, వారు కేవలం భగవంతులనీ, అవతార పురుషులనీ మనం వారిని అనుసరించడానికి అతీతులనీ ప్రచారం చెయ్యడం పరిపాటి అయిపోయింది. త్రేతా యుగంలో శ్రీరామచంద్రుడిదాకా ఎందుకు? కలియుగంలో....బాలగంగాధర తిలక్ అనుపమాన దేశభక్తులు. 'స్వరాజ్యము నా జన్మహక్కు' అనే సత్యనిరూపణకు, పవిత్రభారతి మాతృపాద సన్నిధిని తమ సర్వస్వమూ అర్పించి, మహాకష్టాల సహించి జీవితమంతా దేశభక్తితోనే గడపిన మహనీయులు. ఆయన అడుగుజాడలను అనుసరించడం, కఠోరవ్రతంగా స్వీకరించే త్రాణ లేక ఆయన జనించిన మహారాష్ట్ర ప్రాంతంలోనే ఆ పుణ్యపురుషుని అవతారమూర్తిగా చిత్రించి, నాలుగు చేతులున్న ఆయన విగ్రహాన్ని ఉత్సవాలలో ఊరేగించి ఆయన ఆదర్శంగా నడచే బెడదను తప్పించుకున్నారు.

శ్రీరాముడు గూడా మానవుడేనా? ఆయన సాక్షాత్తు మహా విష్ణువు అవతారం అని కొందరు అడ్డుతగలవచ్చు. మర్యాదా పురుషోత్తముడైన రామచంద్రుడు అవతారమూర్తే. దీనిని కాదనడానికి ఎవరూ సాహసించరు. కాని ఆయన్ను ఆదర్శ రాష్ట్రపురుషునిగా ఎందుకు స్వీకరించగూడదు. ఈ స్వీకృతిమనలను దేశభక్తి దిశకు, రాజ్యరక్షణవైపు, కార్యాచరణ పట్ల ఎందులకు కటిబద్ధులను చేయగూడదు? దీనిని విజ్ఞులెవరూ కాదనరే...?

– శండిల

**'జాగృతి' 01-04-1955 నుంచి**

ఆధ్యాత్మికం

సప్త చిరంజీవులు

## పౌరుషాగ్నుడు పరశురాముడు



బలగర్వంతో విర్రవీగిన హైహయ సామ్రాజ్యాధినేత కార్తవీర్యార్జునుడుపై పగతో క్షత్రియ జాతినే నిర్మూలించదలచాడు భార్గవరాముడు. శ్రీమహావిష్ణువు చక్రాయుధ అంశతో పుట్టిన కార్తవీర్యార్జునుడు విజయయాత్రలో భాగంగా జమదగ్ని ఆశ్రమాన్ని సందర్శించాడు. ఆ మహర్షి తన ఆశ్రమంలోని హోమధేనువు (సురభి) సహకారంతో చక్రవర్తి పరివారానికి చక్కటి విందు ఇచ్చాడు. అంతటి మహిమ గల గోవు తన రాజ్యంలో ఉండాలనే భావనతో చక్రవర్తి ఆజ్ఞ మేరకు సైనికులు దానిని మాహిష్మతీ నగరానికి తరలించారు. అడ్డువచ్చిన జమదగ్నిని నెట్టివేశారు. విషయం తెలిసిన భార్గవుడు ఆ నగరానికి చేరి వేయి చేతుల ఆ మహీవీరుని నేలకూల్చి, తపోవనానికి వెళ్లాడు. ఈలోగా కార్తవీర్యార్జునుడి కుమారులు జమదగ్ని ఆశ్రమంపై విరుచుకు పడి తపోనిష్ఠలో ఉన్న ఆయన శిరస్సును ఖండించారు. రేణుకాదేవి 'రామా! రామా!' అని 21మార్లు ఎలుగెత్తి పిలుస్తూ, భర్త మొండెంపై సొమ్మసిల్లి పడిపోయింది. రాజపుత్రులు ఆశ్రమానికి నిప్పు పెట్టడంతో సతీతులు దహనమయ్యారు.

తల్లి పిలుపుతో తపోభంగమైన పరశురాముడు కీడు శంకించి తక్షణం ఆశ్రమానికి చేరాడు. కన్నవారు బూడిదగా మారడం కలచివేసింది. 'ఇంత పాతకానికి ఒడిగట్టిన క్షత్రియుల రక్తంతో తర్పణం చేస్తాను. నీ

# నాటి నాగరికతకు ప్రతిరూపం 'ద్వారక'

17




ద్వారక ప్రాంతం క్రీ.పూ. 1620 –1400, క్రీ.పూ. 1000 –800 మధ్యకాలంలో ముంపునకు గురైంది. సముద్రంలో ఉప్పునీటి పొర ఆనవాలు వల్ల నీరు సుమారు 6–15 మీటర్లు పైకి వచ్చినట్లు తెలుస్తుంది. ఆ ప్రాంతంలో అట్టడుగు ఇసుకపొరలలో కనిపించే పట్టణభాగాలు నౌకాస్థలిని, పై పొరలలో కనుగొన్న శిథిలాలు ద్వారకా నగరానివిగా ఊహిస్తున్నారు.

సముద్రానికి అటువైపువున్న బెహరిన్ వంటి కోస్తాప్రాంతాలతో పాటు ఆ చుట్టుప్రక్కల ఉన్న ఎన్నో ద్వీపాలు సముద్రంలో మునిగిపోయినట్లు ఆధారా లున్నాయి. ఈ ప్రాంతంలో మనదేశపు నాణాలు ఇతర వస్తువులతో పాటు ద్వారకలో ఇతర దేశాల నాణాలు, సామాగ్రి దొరకడాన్ని బట్టి ఇతరదేశాలతో వ్యాపార సంబంధాలు ఉండేవని వేరే చెప్పనవసరం లేదు.

ఇక భారత కథలో రేవు పట్టణంగా ద్వారక పాత్ర ఎటువంటిదో మనకు తెలియదు. భారత యుద్ధంలో ఎన్నోరకాల అస్త్రశస్త్రాలను, యుద్ధ సామాగ్రి, ఆయుధాలు, యుద్ధ వాహనాలు వర్ణిం చినా, ఓడల గురించి మనకు లభించే సమాచారం చాలా తక్కువ. బహుశా ఈ యుద్ధం జరిగినది దేశాంతర, ఖండాంతర సేనల మధ్యకాదు కనుక, ఈ యుద్ధంలో పాల్గొన్న ఇరుపక్షాలు మనదేశానికి చెందినవే కావచ్చు. భారత కథాకాలంలో విమానాలు, క్షిపణలు, వ్యోమనౌకలు వంటి ఆధునిక యంత్రవాహనాలు ఎన్నో వర్ణితమయ్యాయి. అటువంటి ఆధునిక విజ్ఞానం తెలిసిన మహావీరులకు వాణిజ్యానికి తప్ప ఓడల అవసరం ఉండి ఉండక పోవచ్చు. అర్జునుడు దేశపర్యటన చేస్తూ పాతాళలోకం లేదా నాగలోకం చేరుకొన్నట్లు. అక్కడ ఉలూచి అనే కన్యను చేపట్టినట్లు భారత కథ. నేడు మనం 'అమెరికా'గా వ్యవహరించే ఖండమే ఆనాటి పాతాళంగా కనుగొన్నాడు. అంటే ఆనాడు ఖండాంతరయానం ఉంది. కానీ అర్జునుడు ఓడలపై ప్రయాణించినట్లు మనకు తెలియదు. గ్రీకు పురాణాల్లో ఉన్నంతగా సముద్రయానం, నౌకా విశేషాలు మన పురాణాల్లో తక్కువ అనే చెప్పాలి.

చరిత్ర పరిశోధకులు ఎన్.ఆర్.రావు దృష్టిలో శ్రీ కృష్ణుడు చరిత్రలో ఉన్నాడు. మన పురాణాల్లోని శ్రీకృష్ణుని విశేషాలు పరిశీలిస్తే ఇతడిలో దివ్య పురుషుడు, మహామేధావి, గొప్ప రాజకీయవేత్త, త్రికాలజ్ఞుడు అయిన మహాపురుషుడు దర్శనమిస్తాడు. కొన్ని సుగుణాలున్న ఈ దివ్యసుందర రూపుడు నాటినుంచి నేటివరకూ హిందువుల హృదయాలలో దేవుడై నిలిచిపోవటంలో ఆశ్చర్యంలేదు. శ్రీకృష్ణుని దేవునిగా కొలవటం గుడులు, గోపురాలు కట్టటం మాత్రం క్రీ.పూ. రెండవ శతాబ్దం నుంచి ప్రారంభం అయింది. అంతక్రితం ఇటువంటి గుడులు కట్టిన దఖాలాలు ఏవీ లభించలేదు.

ప్రతీదీ పుక్కిట పురాణంగా కొట్టిపారేయక నిదానంగా ఆలోచిస్తే చరిత్ర పుటల్లోని ఎన్నో నిజాలు తెలుస్తాయి. ఆనాటి మన దేశ సంస్కృతి ఎంతో ప్రగతి సాధించిన విషయాలు వెలుగులోకి వస్తాయి. ఈనాటి ఆధునిక మానవుడు ఇంకా కనిపెట్టలేని ఎన్నో సాంకేతిక, సాంస్కృతిక ఉన్నతిని ఎన్నో వేల ఏళ్ల క్రితం భారతదేశం సాధించింది. అంతేకాదు, ఇవన్నీ గ్రంథస్థం అయ్యాయి కూడా. మనం చదవగలిగితే మొహంజాదారో లిపిలో దాగిన ఎన్నో విశేషాలు బయటపెట్టవచ్చు అంటారు.

మన పురాణాల్లో అస్త్ర శస్త్రాలవంటి విద్యలన్నీ అర్హులైనవారికే దక్కేవి. అనర్హులకు, దుష్టులకు అటువంటి దివ్యాస్త్రాలు లభిస్తే అవి మానవాభ్యు దయానికి కాదు, మారణహోమానికి దారితీస్తాయి అనేది మన పురాణాలు చాటి చెప్పే సత్యం. అందుకే ఎటువంటి విజ్ఞానమైన, ఏ పరిశోధనయినా మానవాళి మనుగడకు ఉపయోగపడాలేకాని వినాశనానికి కాదు.

**తురగా అనూరాధ**

**'జాగృతి' 26-05-1986 సంచిక నుంచి**

---

ఖండిత శిరస్సును వారి రక్తంలో ముంచి అంతిమ సంస్కార చేస్తాను' అని తండ్రి సాక్షిగా ప్రతిన చేశాడు. పరశురాముడు ప్రయోగించిన ఆగ్నేయాస్త్రంతో మాహిష్మతీ రాజధాని ఇరవై ఒక్క రోజుల పాటు కాలి నామరూపాలు లేకుండా ఆహుతైపోయింది. ఏకమై వచ్చిన హైహయవంశ క్షత్రియులు, దేశదేశ రాజులను సంహరించి ,తన శపథం చెల్లించాడు. భూమండలాన్ని ఇరవై ఒక్కమార్లు పర్యటించి క్షత్రియులను మట్టుపెట్టాడు. రాజవంశాలను నిర్మూలన చేశాడు. అంతలోనే పశ్చాత్తాపం కలిగింది. 'ఒకరాజు మీద ఆగ్రహంతో క్షత్రియ జాతిపై కక్షబూనడం పాపకార్యం' అని భావించి పాయక్షయం కోసం అశ్వమేథ యాగం చేశాడు. తన దండయాత్రలో అధీనమైన భూమిని కశ్యప ప్రజాపతికి అప్పగించాడు. 'నీ ఆగ్రహా వేశాలతో అంతమైన క్షత్రియ వంశాలు పుట్టి పెరగాలి. అదే జరిగితే..నీ శపథం ప్రకారం మళ్లీ మారణహోమం తప్పదు. కనుక ఈ ప్రాంతాన్ని విడిచి దక్షిణ సముద్రం వైపు వెళ్లు. పైగా, ఈ భూమిని నాకు ధారాదత్తం చేశావు కనుక ఇది నా సొంతం. నాకు గల ఆ హక్కుతో ఈ మాట చెబుతున్నాను' అన్న కశ్యపుని సూచన ప్రకారం, దక్షిణ సముద్రంలోని మహేంద్రగిరిపై తపస్సుకు వెళ్లాడు. అలా భార్గవరాముడు నేటి కేరళకు చేరాడని పురాణ గాథ. వృద్ధిచెందిన క్షత్రియ సంతతికి కశ్యపుడు ఆయా రాజ్యాలను స్వాధీన పరిచాడు. కశ్యప ప్రజాపతి సంతతి కారణంగా మళ్లీ రాజవంశాలు అవిర్భ వించి, రాజ్యాలు విలసిల్లాయి. పరుశురాముడు తండ్రి వరప్రభావంతో సప్త చిరంజీవులలో ఒకరిగా నిలిచాడని ఐతిహ్యం.

**–రామచంద్ర రామానుజ**

---

## వివేకానంద సూక్తిశతి

**At, let every man and woman without respect of caste or birth, her and learn that behind everyone there is that infinite Soul, assuring the infinite possibility and the infinite capacity of all to become great and good.**



**జన్మ భేదమనక జాతి భేదమనక**
**అరయ స్త్రీలు పురుషులనుచు లేక**
**నరుని నరుని యందు నారాయణాత్మయే**
**వినుడి స్వామి సద్వివేకవాణి!!**




బండిరాజుల శంకర్

*"వినయ న మానత్ జలధి జడ్, గయే తీనీ దిన్ బీతీ*
*బోలే రామ్ సకోప్ తబ్ 'భయ బిన హోయ న ప్రీతి"*

**తులసీదాస్ రచించిన రామచరిత మానస్‌లోని ఈ చౌపాయి, ముఖ్యంగా 'భయ బిన హొయి న ప్రీతి' (భయం లేకుండా భక్తి ఉండదు) అని మనం వాడుకలో ఉపయోగించే మాటలు చాలామందికి చిరపరిచితమే. సముద్రుడిని దారివ్వమని మూడురోజులు ఎంతో వినయంగా ప్రాధేయపడినా, సముద్రుడు అహంకారం ప్రదర్శించడంతో ఆగ్రహించిన శ్రీరాముడు తన విల్లును ఎత్తి 'ఆగ్నేయాస్త్రాన్ని' సంధించిన వెంటనే సముద్రుడు దారిచ్చిన సందర్భాన్ని వివరించే చౌపాయి అది.**



అగ్ని-5 ఎంఐఆర్‌వి





అగ్ని-5



# ఆత్మనిర్భర

సరిగ్గా భారత్ పరిస్థితి కూడా ప్రస్తుతం అలానే ఉంది. ఒకవైపు బుద్ధి మార్చుకోని పాకిస్తాన్, మరోవైపు అన్నిదిక్కుల నుంచీ చుట్టుముడుతున్న చైనా... ఈ నేపథ్యంలో తన 'దివ్యాస్త్రాన్ని' ప్రదర్శించడం ద్వారా భయాన్ని కలుగచేసి వారిని నిలవరించవలసిన అవసరం ఏర్పడింది. అందుకే రెండు మూడు రోజుల తేడాతోనే ఎంఐఆర్‌వి 5 అగ్ని క్షిపణిని ప్రదర్శించడమే కాదు, త్రివిధ దళాలూ ఆత్మనిర్భర్ భారత్‌కు అద్దం పట్టే ఆయుధాలను ప్రదర్శిస్తూ 'భారత్ శక్తి' రక్షణ విన్యాసాలు నిర్వహించాయి. ముఖ్యంగా ఒడిషా తీరంలో డీఆర్‌డీఓ సంస్థ ఎపిజె కలాం ద్వీపంలో పరీక్షించిన ఎంఐఆర్‌వి 5 అగ్ని విజయంతో భారత్ అభివృద్ధి చెందిన దేశాల సరసన చేరి, వారు ఉలిక్కిపడేలా చేసింది. ఐక్యరాజ్య సమితి భద్రతా మండలి సభ్యదేశాలైన అమెరికా, రష్యా, యుకె, ఫ్రాన్స్, చైనాల వద్ద మాత్రమే ఈ సాంకేతికత ఉందిట!



### ఇది డీఆర్‌డీఓ విజయం

విజయవంతంగా ఈ క్షిపణిని పరీక్షించిన డిఫెన్స్ రీసెర్చ్ అండ్ డెవలప్‌మెంట్ ఆర్గనైజేషన్ (డీఆర్‌డీఓ) శాస్త్రవేత్తలను ప్రధానమంత్రి నరేంద్ర మోదీ, రక్షణమంత్రి రాజ్‌నాథ్ సింగ్ అభినందించారు. ' స్వతంత్రంగా బహుళ లక్ష్యాలను ఛేదించగల రీ ఎంట్రీ వెహికల్ (ఎంఐఆర్‌వి) సాంకేతికతను దేశీయంగా అభివృద్ధి చేసి రూపొందించిన అగ్ని -5 క్షిపణిని మిషన్ దివ్యాస్త్ర కింద తొలిసారే విజయవంతంగా ప్రయోగించిన డీఆర్‌డీఓ శాస్త్రవేత్తలను చూసి గర్విస్తున్నాను' అంటూ ప్రధాని మోదీ వారిని అభినందిస్తూ 'ఎక్స్'లో పోస్ట్ చేశారు.

### ఏమిటీ ఎంఐఆర్‌విలు?

మిషన్ దివ్యాస్త్ర కింద పరీక్షించిన అగ్ని-5, ఒకే క్షిపణి నుంచి భిన్న లక్ష్యాలను స్వతంత్రంగా ఛేదించేందుకు ప్రయోగించగల బహుళ బాలిస్టిక్ క్షిపణుల రీ-ఎంట్రీ వాహనాలు (ఎంఐఆర్‌వి) కలిగినదే ఎంఐఆర్‌వి. నాటి సోవియట్ రష్యా, యుఎస్‌ల మధ్య ప్రచ్ఛన్న యుద్ధ కాలమైన 1960ల్లో మొదటిసారిగా ఎంఐఆర్‌వి సాంకేతికతను అభివృద్ధి చేశారు. క్లుప్తంగా చెప్పాలంటే ఒకే క్షిపణితో వేరు వేరు లక్ష్యాలను కొట్టేందుకు అణు ఆయుధాలను ప్రయోగించడమే ఈ సాంకేతికత. భిన్న వేగాలతో, భిన్న దిక్కులలో ఈ ఆయుధాలను ఉపయోగించవచ్చు. వాషింగ్టన్‌కు చెందిన పరిశోధన సంస్థ, సెంటర్ ఫర్ ఆర్మ్స్ కంట్రోల్ అండ్ నాన్ ప్రొలిఫరేషన్ ప్రకారం ఇవి లక్ష్యాల మధ్య దూరం 1,500 కిలోమీటర్లు ఉన్నప్పటికీ వాటిని ఛేదించగలవు. అంతేకాదు, ఇవి ఉద్దేశించిన లక్ష్యాలను ప్రత్యర్థి దేశాలు కాపాడుకోవడాన్ని ఎంఐఆర్‌విలు క్లిష్టతరం చేస్తాయి.

తొలుత వీటిని సెన్సార్లు, ఇంటర్‌సెప్టర్ మిస్సైళ్ల నెట్‌వర్క్ అయిన బాలిస్టిక్ మిస్సైల్ డిఫెన్స్ (బిఎండి) వ్యవస్థలను భంగపరచాలన్న ఉద్దేశంతో రూపొందించ లేదు. కానీ ఈ ఆధునికత సాంకేతికత వాటిని ఓడిస్తుంది. అందుకు కారణం అస్త్రాలు కలిగిన మూలవాహనాలు బహుళ డికాయ్‌లతో ఉద్దేశించిన లక్ష్యాలను చేరుకునే సామర్థ్యాన్ని కలిగి

ప్రపంచంలోని అగ్రదేశాలను కూడా కుదిపిన విజయవంతమైన ఎంఐఆర్‌వి అగ్ని 5 పరీక్షలకు సారథ్యం వహించింది ఒక మహిళా శాస్త్రవేత్త కావడం పెద్దగా ఎవరికీ ఆశ్చర్యాన్ని కలిగించక పోవడం సమంజసమే. ఎందుకంటే, దేశం శాస్త్ర, సాంకేతికంగా సాధిస్తున్న ప్రతి ఘనమైన విజయం వెనుక మహిళా శక్తి తమ సామర్థ్యాన్ని ప్రదర్శిస్తూ కనిపిస్తోంది.

అది ఉపగ్రహాల ప్రయోగం కావచ్చు, చంద్రయాన్, సూర్యయాన్‌లు కావచ్చు, నేటి అగ్ని 5 కావచ్చు... వీట న్నింటి వెనుక ఉన్నది మహిళా శాస్త్రవేత్తలు కావడమన్న ఒక వాస్తవం చాలు భారతీయ సమాజం మహిళలను ఎంత గౌరవిస్తుందో చెప్పడానికి. ఈ కాంతిపుంజాలు సాధించిన విజయాలు సామాన్యమైనవి కావు.

అగ్ని 5 ప్రాజెక్టుకు డీఆర్‌డీఓ మహిళా శాస్త్రవేత్తలు సారథ్యం వహించారు. దీనికి ప్రాజెక్టు డైరెక్టర్‌గా శాంకరీ చంద్రశేఖరన్ వ్యవహరించగా,

డి.అరుణ




# 'భారత శక్తి' అగ్ని-5

ఉన్నాయి. చైనా బిఎండి సామర్థ్యాలను కలిగి ఉందే తప్ప ఎంఐఆర్‌వి సాంకేతికతను కాదు. దీనితో అగ్ని 5 తన లక్ష్యాలను విజయ వంతంగా ఛేదించే అవకాశాలు మెండు.

ప్రస్తుతం రక్షణ వర్గాల ప్రకారం ప్రయోగించిన సమయంలో అగ్ని 5 కేవలం ఆరు వార్‌హెడ్‌లను ఉపయోగించినా, వాటి సంఖ్యను తర్వాత పెంచు కోవచ్చు. తొలి పరీక్షలోనే ఆరు వరకు ఆయుధాలను ఉపయోగించినందున ఈ సంఖ్యను పెంచుకునే అవకాశాలు పుష్కలంగా ఉన్నాయి.

అధికారికంగా, అగ్ని-5 అన్నది మధ్యంతర శ్రేణి బాలిస్టిక్ క్షిపణి (ఐఆర్‌బిఎం) కనుక దీని పరిధి 5,000 కిమీలు ఉంటుంది. అయితే, మీడియా నివేదికలు, విశ్వసనీయ వర్గాల ప్రకారం ఇది ఖండాంతర బాలిస్టిక్ క్షిపణి (ఐసి బిఎం). కనుక దీని పరిధి 5,500 కిమీల కన్నా ఎక్కువే ఉంటుంది. వాస్తవానికి చైనా అధికారులు అగ్ని -5 వాసనను పట్టేసి, దాని పరిధి కనీసం 8వేల కిలోమీటర్లంటూ పేర్కొంటున్నారు. రెండేళ్ల కిందటే కొన్ని వార్తా సంస్థలు అగ్ని 5 క్షిపణి బరువును గణనీయంగా తగ్గించడంవల్ల 7వేల కిలోమీటర్ల ఆవల ఉన్న లక్ష్యాలను ఛేదించగల దంటూ కథనాలు ప్రచురించాయి. అయితే ఈ విషయంలో పాకిస్తాన్ ఏం వెనుకబడి లేదుట. దాదాపు 2,200 కిమీల పరిధిగల 'అబబీల్' బాలిస్టిక్ క్షిపణిని ఆ దేశం పరీక్షించినట్టు, దానికి ఎంఐఆర్‌వి సామర్థ్యం ఉన్నట్టు ప్రకటించు కుంది.

**ఇస్రో సాధించిన విజయమే స్ఫూర్తిగా?**

ఒకే క్షిపణి బహుళ ఆయుధాలను ప్రయోగించ గలదన్న విషయంలో మనం ఆశ్చర్యపోవలసిందేమీ లేదు. ఎందుకంటే, 2017లో ఇస్రో సంస్థ ఒక అద్భుతాన్ని ప్రపంచం ముందు ప్రదర్శించింది. ఆ ఏడాది ఫిబ్రవరి 15వ తేదీన పీఎస్‌ఎల్‌వి -సి 37ను విజయవంతంగా ప్రయోగించడం ద్వారా అనూహ్య రీతిలో 104 ఉపగ్రహాలను వివిధ కక్ష్యల్లో ఇస్రో నిలిపింది. ప్రధాన పేలోడ్ అయిన కార్టోశాట్ - 2 శ్రేణి ఉపగ్రహం దాదాపు 700 కిలోల బరువును కలిగి ఉంది. సుమారు 12 నిమిషాల పాటు సాఫీగా సాగిన, కచ్చితమైన ఆపరేషన్‌లో అన్ని ఉపగ్రహాలు ప్రయోగ వాహనం నుంచి విజయవంతంగా వేరు అయ్యాయి. వీటిలో 96 సూక్ష్మ ఉపగ్రహాలు యుఎస్ నుంచి వచ్చినవే కావడం గమనార్హం. ఈ విజయానికి విస్తృత ప్రచారాన్ని భారత్ ఇవ్వనప్పటికీ, క్షిపణి ప్రయోగశక్తులు ఈ విజయాన్ని పరిగణనలోకి తీసుకోవడమే కాదు, నాడే భవిష్యత్తు గురించి తమ ఆందోళనలను వ్యక్తం చేశారు.

**రక్షణలో వ్యూహాత్మక మార్పుకు నాంది**

వాస్తవానికి ఎంఐఆర్‌వితో ప్రేరితమైన వ్యూహాత్మక మార్పు లోతైనది. ఎందుకంటే ఇది శత్రు

## దివ్యాస్త్రం వెనుక నారీశక్తి

షీనా రాణి ప్రోగ్రాం డైరెక్టర్‌గా వ్యవహరించారు. డీఆర్‌డీఓలోని అడ్వాన్స్‌డ్ సిస్టమ్స్ లాబొరేటరీలో ఎంఐఆర్‌వి సాంకేతికత కలిగిన అగ్ని 5ను అభివృద్ధి చేసే బృందానికి షీనా రాణి నాయకత్వం వహించారు.

**ఎవరీ షీనారాణి**

డీఆర్‌డీఓకు చెందిన క్షిపణి నిపుణురాలైన షీనా రాణి అగ్ని 5 తొలి ప్రయోగానికి నాయకత్వం వహించారు. డీఆర్‌డీఓలో ప్రోగ్రాం డైరెక్టర్‌గా ఉన్న ఆమె క్షిపణి ప్రాజెక్టులో కీలకపాత్ర పోషించారు. ఎలక్ట్రానిక్స్ అండ్ కమ్యూనికేషన్స్‌లో ఇంజినీరింగ్ డిగ్రీని, కంప్యూటర్ సైన్స్‌లో ప్రత్యేక పరిజ్ఞానాన్ని కలిగిన షీనా రాణి తిరువనంతపురంలోని కాలేజ్ ఇంజినీరింగ్ నుంచి తన చదువును పూర్తి చేశారు. అనంతరం, రాకెట్లకు ప్రయోగశాలగా ఉన్న భారతీయ అగ్ర సంస్థ విక్రమ్ సారాభాయ్ స్పేస్ సెంటర్ (విఎస్ఎస్‌సి)లో ఆమె ఎనిమిదేళ్లు పని అనుభవాన్ని గడించారు.

నాటి ప్రధాని వాజపేయి నేతృత్వంలో 1998లో పోఖ్రాన్ అణుపరీక్షల జరిగిన ఏడాది తర్వాత, షీనారాణి డీఆర్‌డీఓలో ప్రవేశించారు. అప్పటి నుంచీ ఆమె అగ్ని మిస్సైల్ అభివృద్ధిలో చురుకుగా నిమగ్నమై ఉన్నారు. 'మిస్సైల్ మ్యాన్'గా ప్రాచుర్యం పొందిన మాజీ డీఆర్‌డీఓ అధిపతి, భారత మాజీ రాష్ట్రపతి ఏపిజె అబ్దుల్ కలాం స్ఫూర్తిగా పని చేసిన షీనా రాణి, 2016లో 'సైంటిస్ట్ ఆఫ్ ది ఇయర్' అవార్డు సహా అనేక విజయాలు సాధించారు.

ఆమె భర్త పిఎస్ఆర్ఎస్ శాస్త్రి కూడా డీఆర్‌డీఓతో సంబంధాన్ని కలిగి ఉండటమే కాదు, అనేక మిస్సైల్ ప్రాజెక్టులకు దోహదం చేశారు. ఎలక్ట్రానిక్ నిఘా సమాచారాన్ని సేకరించేందుకు అంకితమైన ఉపగ్రహం కౌటిల్యను ఇస్రో 2019లో రూపొందించడం కోసం కూడా ఆయన సహకరించారు. ★


షీనారాణి

క్షిపణి రక్షణ వ్యవస్థల ప్రభావాన్ని తగ్గించి, వారికి ఎక్కువ నష్టాన్ని కలిగించడానికి తోడ్పడుతుంది. దీనివల్ల ప్రపంచ అణు నిరోధకత అన్న భావననే పూర్తిగా మార్చనుంది. ఎంఐఆర్‌వి సాంకేతికతను కలిగి ఉండటం అన్నది దేశ సైనిక పరాక్రమాన్ని సూచించడమే కాక అంతర్జాతీయ భద్రత, అణు నిరోధక వ్యూహాలను రూపొందిం చడంలో కీలకపాత్ర పోషించేందుకు తోడ్పడుతుంది.

పొరుగు దేశాలను పక్కకు పెడితే, ఎంఐఆర్‌విల లక్ష్యాన్ని సాధించిన భారత్ తదుపరి అడుగు సబ్‌మెరైన్ లాంచ్డ్ బాలిస్టిక్ క్షిపణులు (ఎస్‌ఎల్‌బిఎంలు). ఈ సాంకేతికత కారణంగా అత్యంతగా అవి లబ్ధి పొందుతాయి. జలాంతర్గాములలో జాగా తక్కువగా ఉంటుంది కనుక ఎక్కువ క్షిపణులు మోసుకుపోలేదు. అంతేకాదు, అణ్వాయుధాలతో కూడిన క్షిపణులను మోసుకుపోగల, అణుశక్తితో కూడిన జలంతర్గాములు అత్యంత ఖరీదైనది, ఎక్కువ సంఖ్యలో వీటిని మోహరించడం క్లిష్టం. కాగా, వాటికి అణు దాడిని ఎదుర్కొని కూడా ఉనికిలో ఉండగల అవకా శాలు ఎక్కువ. అధికారికంగా భారత్ తన ఎస్‌ఎల్‌బిఎంల సంఖ్యను పెంచుకోనున్నట్టు వార్తలు వెలువడనప్పటికీ, హిందూ మహాసముద్ర ప్రాంతం, ఇండో పసిఫిక్ ప్రాంతాలలో చురుకుగా ఉంటూ ఆ ప్రాంతాల్లోని మిత్ర దేశాలకు రక్షణ కల్పిస్తున్నందున వీటి అవసరం ఎంతైనా ఉందని చెప్పకతప్పదు.

**ఫిక్స్‌డ్ డిపాజిట్లలా ఆయుధాల సేకరణ**

ప్రపంచం ఒక యుద్ధరంగంగా మారి, ఎవరు ఎవరిపై దాడికి దిగుతారో తెలియని తరుణంలో ఎవరి జాగ్రత్తలో వారుండటం అత్యంత అవసరమై పోతున్నది. మనవైపు నుంచి రెచ్చగొట్టే చర్యలు ఏమీ లేకుండానే అటు పాకిస్తాన్, ఇటు చైనా కూడా గతంలో మనపై యుద్ధానికి వచ్చాయి. ముఖ్యంగా చైనా, చిన్న చిన్న ముక్కలుగా భారతదేశంలోని ప్రాంతాలను ఆక్రమించుకొని చొచ్చుకువచ్చే ప్రయత్నాలను మానలేదు. ఎన్నిరకాల దౌత్యపరమైన చర్చలు జరిగినప్పటికీ, చైనా మాత్రం తన మంకు పట్టువిడవకుండా తన ప్రయత్నాలను తాను సాగి స్తోంది. ప్రస్తుతం అగ్ని 5ను విజయవంతంగా ప్రయోగించడం ద్వారా చైనా సహా మనపట్ల ప్రతికూలత కలిగిన దేశాలన్నింటికీ భారత్ ఒక సందేశాన్ని పంపినట్టు అయింది. ఒకవైపు తైవాన్‌ను తన కబ్జాలోకి తీసుకో వాలను కుంటున్న చైనా, తన శక్తు లన్నింటినీ ఆ వైపుగా మోహరించి ఉన్న సమయంలో ఈ పరీక్ష విజయవంతం కావడం విశేషం. ఇంకొక ఐదు నుంచి పది సంవత్సరాలలోపు అభివృద్ధి చెందిన దేశంగా ఎదగనున్న భారత్, మన ఆక్రమిత ప్రాంతాలు సహా టిబెట్టు ప్రాంతాన్ని కూడా ఆ వారి కబ్జా నుంచి విడిపించినా మనం ఆశ్చర్యపో నవసరం లేదు.




**భారత్ శక్తి**

ప్రపంచానికి అగ్ని 5 ఇచ్చిన షాక్ వెంటనే పోఖ్రాన్‌లో 'భారత్ శక్తి' పేరుతో జరిగిన సమీకృత విన్యాసాలు కూడా ప్రత్యర్థి దేశాలకు వ్యూహాత్మక సందేశాన్ని ఇచ్చాయని వేరే చెప్పనవసరం లేదు. మార్చి 12వ తేదీన ప్రధాని నరేంద్ర మోదీ, రక్షణ మంత్రి రాజ్‌నాథ్ సింగ్, చీఫ్ ఆఫ్ డిఫెన్స్ స్టాఫ్ జనరల్ అనిల్ చౌహాన్, నావికాదళ చీఫ్ అడ్మిరల్ ఆర్. హరికుమార్, ఐఎఎఫ్ చీఫ్ ఎయిర్‌చీఫ్ మార్షల్ విఆర్ చౌధరి, సైన్యాధ్యక్షుడు మనోజ్ పాండే, రాజస్థాన్ ముఖ్యమంత్రి భజన్‌లాల్ శర్మ, అత్యున్నత సైనికాధికారుల సమక్షంలో జైసల్మేర్‌లోని పోఖ్రాన్‌లో శుష్కభూభాగంలో జరిగిన ఈ విన్యాసాలలో పాల్గొన్న త్రివిధ దళాలకు చెందిన సాయుధ బలగాలు తమ సామర్థ్యాలను ప్రదర్శించాయి. ఈ విన్యాసాలలో ప్రధానంగా దేశీయంగా రూపొందించిన ఆయుధాలు, విమానాలు, యుద్ధ ట్యాంకులు ప్రదర్శితమయ్యాయి. 'ఆత్మనిర్భర్ భారత్'కు అనుగుణంగా స్వదేశీ పరిజ్ఞానంతో నిర్మించిన యుద్ధ ట్యాంకులు, ఫిరంగులు, తుపాకులు కాల్పులు జరుపగా, స్వదేశీ విమానాలు గాలిలో గర్జించాయి. భారతీయ సైన్యం ఆధ్వర్యంలో ఈ విన్యాసాలు జరిగాయి.

**మన ఆయుధ సంపద**



ఎల్‌సిఎ తేజస్, ఎఎల్‌హెచ్ ఎంకెIVలు తమ గర్జనలతో ఆకాశాన్ని ప్రతి ధ్వనింపచేయగా, ప్రధాన యుద్ధ ట్యాంక్ అర్జున్, కె-9 వజ్ర, టి-90 భీష్మ ట్యాంకులు, ధనుష్, షరంగ్ ఆర్టిలరీ తుపాకీ వ్యవస్థలు ఆ గ్రౌండ్‌లోని ఫైరింగ్ రేంజ్‌లలో వీర విహారం చేశాయి. మరొక ముఖ్యవిశేషం, ఈ ఫైరింగ్ రేంజ్‌లు అంతర్జాతీయ సరిహద్దులకు సమీపంగా స్థితమై ఉండటం. ఇక పినాకా రాకెట్ తన ప్రతాపాన్ని ప్రదర్శించడం మొదలిడగానే ప్రేక్షకులు ఎంతో ఉత్సాహంతో స్పందించారు.

దాదాపు 50 నిమిషాల పాటు సాగిన ఈ విన్యాసాలలో భారత్ దేశీయంగా నిర్మించిన తన రక్షణ పరికరాలు లేదా సామాగ్రి శక్తి సామర్థ్యాలను ప్రదర్శించింది. అంతేకాకుండా, కమ్యూనికేషన్లు, శిక్షణ, అంతర్- కార్యాచరణ, లాజిస్టిక్స్ వంటి వివిధ అంశాలలో సాధిస్తున్న ఏకీకరణను, ఐక్యతను ప్రదర్శిస్తోంది. కాల్పులు జరపడాన్ని ప్రత్యక్షంగా వీక్షించడం అన్నది విస్మయాన్ని కలిగించగా, వివిధ పరికరాలు, ఆయుధాలను ప్రదర్శించిన తీరు సాయుధ దళాల దేశీయ వేదికలను సమగ్రంగా వీక్షించేందుకు అవకాశాన్నిచ్చింది. ఇందులో వివిధ డ్రోన్ వ్యవస్థలు, కౌంటర్ డ్రోన్ వ్యవస్థలు, సిమ్యులేటర్లు, కమ్యూనికేషన్ వ్యవస్థలు, రాడార్ వ్యవస్థలు, మల్టీ మోడ్ హ్యాండ్ గ్రెనేడ్ (ఎంఎంహెచ్‌జి), 3డి- ప్రింటెడ్ బంకర్లు, కృత్రిమ మేధ (ఎఐ) ఆధారిత ఉపగ్రహ చిత్రాల విశ్లేషణ వ్యవస్థ సహా పలు పరికరాలు ప్రదర్శనలో ఉన్నాయి. భారతదేశపు భారీ రక్షణ తయారీ సామర్థ్యాన్ని అంగీకరించవలసిందేనని 'భారత్ శక్తి' ప్రపంచ సైనిక సమాజానికి కూడా సూచించిందనే చెప్పాలి.

అందుకే, ఈ సందర్భంగా ప్రసంగించిన మోదీ, దీనిని నూతన భారత్ చేస్తున్న సవాలు అంటూ పేర్కొనడం గమనార్హం. పోఖ్రాన్ అన్నది భారతదేశ అణుశక్తికి సాక్షిగా నిలిచిన ప్రాంతం, నేడు మనం 'స్వదేశీకరణ్ సే స్వశక్తికరణ్ (స్వదేశీకరణ నుండి సాధికారత వరకు) బలాన్ని వీక్షిస్తున్నాం. సాహసానికి మారుపేరైన రాజస్థాన్‌లో ఈ 'భారత్ శక్తి' వేడుకలు జరుగుతున్నప్పటికీ, దాని ప్రతిధ్వని కేవలం భారత్‌లోనే కాదు ప్రపంచం యావత్ వినిపిస్తోందని, మోదీ అన్న మాటలు అక్షరసత్యాలని చెప్పకతప్పదు. ఈ రకంగా, పోఖ్రాన్ భారత 'ఆత్మనిర్భరత, విశ్వాసం, ఆత్మగౌరవానికి సాక్షి అయింది. ఈ పరిణామాలు ప్రపంచాన్ని కుదిపివేయగా, పొరుగుదేశాలను అసూయకు కూడా గురి చేయడం గమనార్హం. ★

# అశ్విన్స్ స్పెషాలిటీ హాస్పిటల్స్

అశ్విన్స్
స్పెషాలిటీ హాస్పిటల్స్

డోర్ నెం. 6-3-903/ఎ & బి, రాజ్‌భవన్ రోడ్,
సోమాజిగూడ, హైదరాబాద్ - 500 082.



**డా. జి. సూర్యనారాయణ రాజు**

M.S., M.Ch., FRCS, FUICC
మాజీ సభ్యుడు, MARB
నేషనల్ మెడికల్ కమిషన్, న్యూఢిల్లీ
సీనియర్ ప్రొఫెసర్ మరియు హెడ్, క్యాన్సర్ సర్జరీ విభాగం
అసోసియేట్ డీన్, రిజిస్ట్రార్, నిమ్స్, హైదరాబాద్




**అనుభవజ్ఞులైన నిపుణులు, అధునాతన డయాగ్నస్టిక్ లాబొరేటరీ**
**స్టేట్ ఆఫ్ ఆర్ట్ ఆపరేషన్ థియేటర్లు & ఐ.సి.యు. కేర్**

## మా నిపుణులు మీ రోగ నివారణ & కంఫర్ట్ గురించి మాట్లాడతారు



**DR. D. RAGHUNADHA RAO**
MD, DM FRCP (London), FACP
Chief of Medical Oncology
Dept. of Oncology



**DR. CL. VENKAT RAO**
M.S., FRCS
Sr. Consultant Gastroenterologist
Dept. of Gastroenterology



**DR. P.V. RAO**
MBBS Andhra, MD Madras, DipDiab Zagreb
Ph.D. Endo AIIMS, FRCP London, FACE
Endocrinology and Metabolism



**DR. RAJU S. KALIDINDI**
MD, DM (GENL), MACP
General Physician



**DR. D. LEELA**
MD, DGO, DNB, FRCOG
Chief of Gynaecology,
Gynaec Oncology and Preventive Oncology



**DR. N.V. NEELADRI VARMA**
M.S., M.Ch.
Sr. Consultant Cardiac Surgeon
Dept. of Cardiothoracic Surgery



**DR. P. VIKRANTH REDDY**
MD, DNB (Nephrology), MNAMS
Sr. Consultant Nephrology



**DR. ARUN KUMAR**
Orthopedics
Head of Hematology and
HematoOncology
Dept. of HematoOncology



**DR. GENTE VIKRAM KUMAR**
MBBS, MD (Immuno-Hematology and
Blood Transfusion), Fellowship in Clinical
Hematology (CMC, Vellore)
Consultant Haematologist



**DR. BASUDEV POKHREL**
MBBS, MD (Immunohematology and Blood
Transfusion), Fellowship in Clinical
Hematology (CMC Vellore)
Hematology



**DR. RAMANI G.S.V.**
MBBS, MS, FMAS
Consultant Gynaecologist and GynaeOncologist
Dept. of Gynaecology



**DR. SYED TAHER HUSSAIN**
MBBS, DNB
Consultant General Physician
Dept. of General Medicine



**DR. RAHUL KRISHNA KANUMURI**
MS (Orthopaedics)
Sr. Consultant Orthopaedician
Dept. of Orthopaedics



**DR. GUNDU NARESH**
MBBS, MD, DM (AIIMS)
Consultant Medical Oncologist & BMT
Specialist



**DR. NADEEM AHMED**
MBBS, MD (NIIMS)
DM (Adyar Cancer Institute, Chennai)
ECMO (UK)
Consultant Medical and HematoOncologist



**DR. P. HARSHAVARDHANA VARMA**
MBBS, M.D.
Consultant Pulmonary Physician
Dept. of Pulmonology



**DR. BHUSHAN**
DNB
Consultant, Anesthesiologist
Dept. of Anesthesia



**DR. ASHWIN GIRIDHAR**
MBBS, MS, M.CH, FMAS, FAGE
Sr. Consultant Urology and UroOncology
Dept. of Urology

**సేవలు అందుబాటులో ఉన్నాయి సి.టి. స్కాన్ ▸ ఎక్స్‌రే ▸ ఇ.సి.జి. ▸ 2డి ఇకో ▸ ఎండోస్కోపి ▸ డాప్లర్ ▸ అల్ట్రాసౌండ్ ▸ డిజిటల్ పి.ఎఫ్.టి. ▸ 24X7 ల్యాబ్ & ఫార్మసీ**

### శస్త్రచికిత్స ప్రత్యేకతలు

- క్యాన్సర్ చికిత్సలు
- రొమ్ము శస్త్రచికిత్స
- ఎముక & మృదు కణజాల కణితులు
- గైనకాలజీ & గైనే ఆంకాలజీ
- తల & మెడ ఆంకాలజీ
- లాపరోస్కోపీ సర్జరీ
- న్యూరోసర్జరీ
- ప్లాస్టిక్ & పునర్నిర్మాణ శస్త్రచికిత్స
- సర్జికల్ ఆంకాలజీ
- థోరాసిక్ ఆంకాలజీ
- అవయవ మార్పిడి శస్త్రచికిత్స
- యూరాలజీ, ఆండ్రాలజీ & ఎండో యూరాలజీ
- వాస్కులర్ సర్జరీ
- ఆర్థోపెడిక్ & వెన్నెముక శస్త్రచికిత్స

### వైద్య ప్రత్యేకతలు

- ఛాతీ & పల్మనరీ మెడిసిన్
- గ్యాస్ట్రో ఎంటరాలజీ
- హెమటాలజీ & హెమటో ఆంకాలజీ
- బోన్ మ్యారో మార్పిడి
- జనరల్ మెడిసిన్
- మెడికల్ జెనెటిక్స్ & కౌన్సెలింగ్
- మెడికల్ ఆంకాలజీ
- నెఫ్రాలజీ & డయాలసిస్
- న్యూరాలజీ
- రుమటాలజీ
- అత్యవసర వైద్యం
- ప్రత్యేకమైన శ్రద్ధ

**అశ్విన్స్ క్యాన్సర్ చికిత్స సేవలు భీమవరంలో అందుబాటులో ఉన్నాయి**

1వ ఆదివారము - సర్జికల్ మరియు గైనిక్ ఆంకాలజీ
(అభినవ్ డయాగ్నస్టిక్స్, జె.పి.రోడ్)
2వ ఆదివారము - హెమటాలజీ, రక్త సంబంధిత వ్యాధులు
(లోటస్ డయాగ్నస్టిక్స్, జె.పి.రోడ్)

అపాయింట్‌మెంట్స్ కొరకు సంప్రదించండి
**అశ్విన్స్ స్పెషాలిటీ హాస్పిటల్స్**
(అమరావతి మెడికేర్ ప్రైవేట్ లిమిటెడ్ యొక్క యూనిట్)
ఫోన్: +91-40-2332 3344, +91 94404 45775
asvinssomajiguda@gmail.com www.asvinshospitals.com

అశ్విన్స్
స్పెషాలిటీ హాస్పిటల్స్

# నర్తనాభినేత్రి

'దశాబ్దాలుగా నాట్యమే ఊపిరిగా సాధన చేస్తున్నాను. రచనా వ్యాసంగం ఒక పెద్ద సవాలు.నృత్యం ప్రదర్శక కళ, సాహిత్యం అంతర్గత కళ'–ఈ వాక్యాలు డాక్టర్ మద్దాళి ఉషా గాయత్రివి.

ఈ పేరు వినగానే, వెంటనే మనకు గుర్తొచ్చేది 'కిన్నెర.'

ఉష అంటే ప్రభాత సంబంధితం. గాయత్రి అనేది మంత్ర విలక్షణం. కిన్నెర... వీణా విశేషం. ఒకటి ప్రకృతికి, మరొకటి ఆధ్యాత్మికతకి, వేరొకటి మృదు మధురత్వానికి ప్రతీకలు. వీటన్నింటినీ కలగలిపిన నిత్య నిరంతర సాధన తత్వమే ఉషాగాయత్రిని కేంద్ర సంగీత నాటక అకాడమీ పురస్కారానికి చేర్చింది. దేశ రాజధాని నగరంలోని విజ్ఞాన్ భవనంలో ఆమెకి నగదుతోపాటు తామ్రపత్రం, నూతనవస్త్రంతో ప్రత్యేక పురస్కృతిగా లభించింది. అవార్డు ప్రదాత- రాష్ట్రపతి ద్రౌపదీముర్ము, కళలే సమాజ జాగృతికి కారకాలని అభివర్ణించారు. ఆ అనుభూతే తన మదిని ఆనంద తరంగితం చేస్తోందని ప్రతిస్పందించారు ఉషాగాయత్రి.

ఎంత నేర్చుకున్నా ఇంకా నేర్చుకోవాలన్న ఉత్సుకత.సాహిత్యాన్నీ జీవత సర్వస్వం చేసుకోవాలన్న గట్టి పట్టుదల. నర్తన, సారసత్వాలతో కళాభ్యుదయం సాధించాలన్న ఏకైక దీక.ఇవన్నీ నిండినందుకే 'ఉషా గాయత్రీ కిన్నెర' అయ్యారామె!



ఉషా గాయత్రి

ఎంతటి సవాలునైనా స్వీకరించి అధిగమించడం ఉషాగాయత్రికి తెలిసినంతగా మరెవ్వరికీ తెలియదు. నృత్యం, సంగీతం సాహిత్యం –ఈ మూడు తొలి నుంచీ తన పంచ ప్రాణాలు. కళారాధనే తనకు అన్నింటి కన్నా మిన్న. ఇందుకే మానసిక ఒత్తిడినైనా, శారీరక అలసటనైనా అధిగమిస్తున్నానంటున్నారు.

వచ్చే ఏప్రిల్‌లోనే తన పుట్టినరోజు. ఆ సందర్భంలో ఏటా ఒక సరికొత్త నిర్ణయం తీసుకోవడం తనదైన అలవాటు.

స్వస్థలం కర్నూలు ప్రాంతం. నాలుగేళ్ల ప్రాయం నుంచే అభ్యాసం. కూచిపూడి, కథక్, ఒడిస్సీ, మరెన్నో ప్రక్రియలు. వీటికితోడు యక్షగానాలు, పదములు, మృదంగ స్వరాలు, ఇంకా ఎన్నింటినో కాలక్రమంలో అభ్యసించి నిపుణత సంపాదించారు.

ఉన్నత విద్యాభ్యాసమంతా హైదరాబాద్‌లో సాగింది. కేంద్రీయ విశ్వ విద్యాలయంలో అపార ప్రతిభా సంపత్తి కనబరచారు. 'సాహిత్యంలో సత్యభామ'అ అనే అంశంపై పరిశోధించి తెలుగు విశ్వవిద్యాలయం నుంచి పట్టా అందుకున్నారు.

సత్యభామ!..స్త్రీ శక్తిని చాటిన ధీశాలి. కావ్య నాయిక. స్వాభిమానం, సౌకుమార్యం, సౌందర్య శోభితం, కళానైపుణ్యం, సంభాషణా చాతుర్యం, అలంకార ప్రియత్వం, పట్టిన పట్టును వీడని స్వభావం.

'పారిజాత అపహరణం'లో గుర్తొస్తోందా ఈ పద్యం?

*'ఆనవిని వ్రేటువడ్డ యురగాంగనయుంబలె నేయినోయ భ*
*గ్గన దరిగొన్న భీషణ హుతాశనకీల యనంగ లేచి హె*
*చ్చిన కనుదోయి కెంపు దన చెక్కుల గుంగుమ పత్ర భంగ సం*
*జనిత నవీనకాంతి వెదజల్లగ గద్గద ఖన్నకంఠియై!'*...ఇంతటి భావ ప్రకటన ఎంతటి అద్భుతమో కదా...

ఆ పాత్రకు సంబంధించిన వృద్ధి, వికాసం; నర్తనపరంగా అవతరణం–ఇలా అన్నింటినీ పరిశోధించి గ్రంథ సమర్పణ చేశారు ఉషా గాయత్రి.

అటు తర్వాత ఉద్యోగ జీవితం. కళాభ్యున్నతికే అంకితం కావాలనుకుని, తన పూర్తి సమయమంతటినీ నృత్య శిక్షణ, ప్రదర్శనలకే కేటాయించారు. ఈ కళాసేవ నాలుగున్నర దశాబ్దాలుగా కొనసాగుతూనే వస్తోంది.

భాగ్యనగరంతోపాటు తమిళనాడు, కర్ణాటక, మహారాష్ట్ర రాజధానీ నగరాల్లో; దేశ రాజధానిలోనూ అసంఖ్యాక ప్రదర్శనలు. అకాడమీకి తోడు అనేకానేక ప్రతిష్ఠాత్మక సంస్థల నిర్వహణలో నర్తనాభివాదాలు సమర్పించారు. విఖ్యాత నాట్యకారిణిగా ఉభయ తెలుగు రాష్ట్రాలతో పాటు ఇతర ప్రాంతాలూ, విదేశాల్లోనూ కళా విస్తృతి చేపట్టి కృతకృత్యులయ్యారు.

సాహితీ సాంస్కృతిక సంస్థ కిన్నెర అధిపతి రఘురామ్‌తో పరిణయం ఆమె నృత్య జీవితాన్ని మరెంతో మేలిమి మలుపు తిప్పింది. ఎంతమందికి శిక్షణ ఇచ్చారో, ఎన్నెన్ని ప్రదర్శనలిచ్చారో, ఎందరెందరికి ప్రోత్సాహం కలిగించారో లెక్కకి అందవు. కూచిపూడిలో మాస్టర్ డిగ్రీతో అత్యంత ప్రతిభ చూపినా, పలు రూపకాలను రూపొందించి సమర్పించినా, వినూత్న ప్రయోగాలు చేసినా – అన్నీ కళాభారతికి నీరాజనాలేనని వినమ్రత వ్యక్తపరిచారామె.

దాదాపు పాతికేళ్ల క్రితం భారత స్వాతంత్ర్య దినోత్సవాన మారిషస్‌లో ప్రత్యేక ప్రదర్శన ఇచ్చారు. ఆ దేశ పాలనాధిపతి చేతులమీదుగా విశిష్ట సత్కారం అందుకున్నారు. ఇంకా పలు దేశాల్లో రోజుల తరబడి పర్యటించి,

భారతీయతా విలువలను చాటి చెప్పారు. ప్రవాస భారతీయులు నిర్వహించిన అనేకానేక సదస్సులను తన కళతో సుసంపన్నం చేశారు.

'వందేమాతరం' అని ఎలుగెత్తినా
'మా తెలుగుతల్లికి మల్లెపూదండ' అంటూ అర్చించినా
స్వాతంత్ర్య భారతిని నృత్యకళతో సంభావించినా
స్వర్ణోత్సవ హారతిని నిండు మనసుతో సమర్పించినా
'మాతృదేవోభవ' అని ఎంతగానో కీర్తించినా...

ప్రేక్షక శ్రేణిలో తన్మయత వెల్లివిరిసింది. నృత్య ప్రాంతమంతా శోభించింది.

జాతీయతతోపాటు పురాణ కథనాలకీ మేటి నర్తనం.
యశోదకృష్ణలో తల్లీ తనయుల ప్రగాఢబంధం
శివభక్త మార్కండేయలో దైవ, భక్త అనుబంధం
అలమేలు మంగ చరిత్రలో భక్తి ప్రేమ చరిత్రలో భక్తి ప్రేమ తత్వచింతనం
రుక్మిణీ సత్యలో కృష్ణస్వామి పట్ల అనురక్తి పరికల్పనం
గోదాకల్యాణంలో భక్తురాలి, భగవంతుడి హృదయ వర్తనం
ఇలా వైకుంఠం ద్వారా దర్శన భాగ్య సేవనం
కుంతీ విలాపంలో మాతృమూర్తి నిర్వేదం
ఇంకెన్నెన్నో భావవాహినులతో వేదికలన్నింటినీ తీర్చిదిద్దారు ఆ

# 'గాయత్రి'

నర్తకీమణి. ఒకే ప్రక్రియలో అసంఖ్యాక అంశాలనీ జోడించారు. ఆ దీక్షా దక్షతలు 'నృత్యం దర్శయామి'తో ప్రస్ఫుటమయ్యాయి.

'నృత్య కిన్నెర' పేరిట సంస్థ స్థాపనతో ప్రత్యేకించి కూచిపూడికి మరెంతో విశిష్టతను సంతరింపచేశారీమె. బాలలు, యువతీ యువకులు, ఉద్యోగినులు, గృహిణులు, విభిన్నరంగాలవారికీ నాట్యంమీద అనురక్తిని పెంచి పరిపోషించారు.

సింగపూర్, కౌలాలంపూర్, శ్రీలంక. బ్యాంకాక్, యునైటెడ్ కింగ్‌డమ్, మరెన్నో ప్రాంతాలకు వెళ్లివచ్చిన ఆమె ప్రతి వేదిక మీద భారతీయ తాత్వికతకు పట్టం కట్టారు. పలు విశ్వవిద్యాలయాల నృత్య విభాగాలను సందర్శించి ప్రసంగాలు చేశారు. ప్రధానంగా అంతర్జాతీయ స్థాయిలో కూచిపూడి నృత్య ఉత్సవ వేళ 'ఎంతో ముగ్ధురాలినయ్యాను' అంటూ భావోద్విగ్నత ప్రకటించారు. ఎన్నటికీ మరువలేని సందర్భం అది.

వందల కొద్దీ రూపకాలకు నృత్య దర్శకత్వం
చారిత్రక, సామాజిక అంశాలకు ప్రాధాన్యమివ్వడం
నృత్య, సాహిత్య, సంగీత ప్రక్రియలను మేళవించడం

వీటివల్లనే పురస్కృతులెన్నో జాతీయ, ప్రపంచ స్థాయిల్లో ఉషా గాయత్రినే ఏరికోరి మరీ వరించి వచ్చాయి.

విఖ్యాత 'హంస' పురస్కృతి
ప్రతిభావమూర్తిగా పురస్కారం
నృత్యరత్నగా బిరుదు స్వీకరణం
అత్యుత్తమ నర్తకీమణిగా అవార్డులు అందుకోవడం
నర్తన గురువుగానూ అంతటా పేరొందడం
ఆమ్రపాలి, గీతాంజలి రూపకాలకు ఎన్నో ప్రశంసలు రావడం

తన జీవితంలో అనేక మెరుపులు. ఎన్ని



సంపాదించినా, నిగర్వ స్వభావం.

ఎప్పుడు ఎవరితో మాట్లాడినా...
జావళి, పదం, తరంగం
అష్టపది, దరువు, తిల్లాన
వినవచ్చే మాటలివే. నృత్యమే జీవితమైన సార్థక నామధేయ.

'షోడశకృష్ణం'లో అన్నీ కృష్ణ సాహసకృత్యాలే!

అన్నమార్యుని వంటి వాగ్గేయ కారుల రచనల నుంచి స్వరపరిచారన్నీ, నారాయణతీర్థ, నంది తిమ్మన రచనలనూ సమగ్ర అధ్యయనం చేశారు.

సత్యభామను ఆరాధించి, కూచిపూడిని ప్రేమించే ఉషాగాయత్రిది సహజకళ. కాలచక్ర పరిభ్రమణంలో వయసుకు దీటైన పాత్ర పోషణలతో ఆబాల గోపాలాన్ని మెప్పించారు ఈ నృత్యరత్న. శ్రీ వేంకటేశుడు, గణనాథుడు, శ్రీకృష్ణుడు, ప్రహ్లాదుడు, లవుడు, కుశుడు.. వీరి మాతృమూర్తి పాత్రల పరిపోషణతో చరిత్ర సృజించారీ కళారమణి.

మునుపు విస్తృత రీతిన 'కలాపం' పేరుతో సమాలోచన సదస్సు నిర్వహించారు. మూడు ప్రాంతీయ శైలుల అభివ్యక్తీకరణ, విశదీకరణలకు వేదిక రూపం కలిగించి, సృజనశక్తిని నిరూపించారీమె. నిర్వహణ ప్రతిభకు చారిత్రక నిదర్శనం అదే.


వచ్చేనెలలో పుట్టినరోజు ఉత్సవం ఉన్న ఈ నృత్య కిన్నెర ఇక ముందూ మరెన్నో పండుగలతో కళామతల్లికి హారతులర్పించాలి.

ఇంకొంత విభిన్నత ఏమిటంటే – రచయిత్రిగా ఉషాగాయత్రి ప్రస్థానం. వీటిలో 'అమ్మమ్మగారి కాశీయాత్ర' విలక్షణ రచనాశైలిని సూచిస్తుంది. 'మౌనమే సాక్షిగా...' అనేది నిశిత పరిశీలనకు అక్షరరూపమిస్తుంది.

తన కథలు, కథానికలు కుటుంబ వ్యవస్థకు నిలువుటద్దం పడతాయి.

మాటల్లో సున్నితత్వం కళాసంబంధ ఆత్మీయతను ప్రతిఫలిస్తుంది. ఇదివరకు ఓ ముఖాముఖిలో భావాల్ని వ్యక్తీకరిస్తూ...'నాకు వృత్తి గత సంతృప్తిలేనిదే ఏ ప్రక్రియనూ చేపట్టను, నా నృత్య శిష్యులకు సంబంధించీ, ఇదే విధానంతో ఉంటాను. ఒకదాని వెనుక మరో లక్ష్యాన్ని సాధిస్తూ ముందుకు కొనసాగాలన్నదే నా జీవితాశయం. నా దగ్గర విద్యను నేర్చుకునేవారికీ ఇదే చెప్తుంటాను. ఏ కళైనా మనకు ప్రాప్తించాలి. దీన్ని గుర్తించాల్సింది మనమే. గుర్తించి, ఆచరించి, గౌరవించి, కొనసాగిస్తేనే పురోగమనం. కళల్ని మనం ఉద్ధరించడంలేదు. అవే మనల్ని సముద్ధరిస్తున్నాయి. ఇంటా బయటా మనకో విశేష ప్రాముఖ్యత తెస్తున్నాయి.'

– ఈ మాటలు చాలవా ఉషాగాయత్రి 'నర్తనాభినేత్రి' అని ప్రకటించడానికి! ★




**జంధ్యాల శరత్‌బాబు**
సీనియర్ జర్నలిస్ట్



మార్చి 27 ప్రపంచ రంగస్థల దినోత్సవం

# ఆంధ్రనాటకకళ -

కాలచక్రం అతి వేగంగా పరిభ్రమిస్తున్నా, మన దేశంలో మన చుట్టుపక్కలనే గాక బయట ఇతర దేశాల్లో కళాభివృద్ధి వేవిధాల విలసిల్లుతూంటే తెలుగునాట ఇంకా ఇరవై, పాతికేళ్ళకుపైగా ప్రదర్శిస్తున్న నాటకాలు మాత్రమే వాడవాడలా, గ్రామ గ్రామాలా ప్రజామోదం పొందుతున్నాయి. అంతేతప్ప చిరంతనంగా విలువగలిగే నాటకం ఏదీ ఈ మధ్య కాలంలో రాకపోవడం మన కళారంగంలో స్తబ్ధత్వాన్ని చాటుతోంది. ఇప్పటి మన ప్రజలతో ఆనాడు పతాక స్థాయిని అందుకున్న నటకులు బళ్లారి, మాధవపెద్ది, స్థానం,బందా, యడవిల్లి, బెల్లంకొండ ఇత్యాదులే ప్రశంసలు అందుకుంటున్నారు. ఎక్కడో అడపా-తడపా ఎప్పుడోగాని నూతన నటవర్గం పైకి అవుపించడంలేదు. తెలుగు పొరుల్ని ఒకవంక పాండవోద్యోగ విజయాలు, గయోపాఖ్యానం, చింతామణి, తులాభారం, బొబ్బిలియుద్ధం, మరొకవంక కన్యాశుల్కం, ప్రతాపరుద్రీయం ఉర్రూత లూగించినట్లు ఈ పాతికేళ్ల మధ్య ప్రజాహృదయాన్ని చాలాకాలం ఊపి వారిలో ఆనంద తరంగాల్ని నిలబెట్ట గలిగే నాటకం ఒక్కటి రాలేదంటే అతిశయోక్తి గాదేమో! ఇలా కళ కుంటుబడడానికి కారణం గ్రహించి సాధ్యమైనంత త్వరలో ఆయా లోపాల్ని మనం సరిదిద్దుకోగల్గిన నాడే మన పరిషత్తుల ఆశలు, కలలు సాక్షాత్కరిస్తాయి. లేకుంటే మనం ఎన్ని పరిషత్తులేర్పాటు చేసినా, ఎన్ని తీర్మానాలు ఏకగ్రీవంగా ఆమోదించినా మన నాటకం 'ఎక్కడ వేసిన గొంగళి అక్కడే' అన్నట్లుంటుంది.

ఇప్పటికి చెక్కు చెదరకుండా శాశ్వతంగా నిలవగల్గిన నాటకాలు ఎందుకిలా రూపొందాయి? దీనికి మనకి దొరికే ఒకే ఒక సమాధానం. తెలుగు సాహిత్య వీధుల్లో పతాకస్థాయినందుకున్న రచయితలు, కవులు వాటిని రచించడమే. వీటిలో దేన్ని తీసుకున్నా పాత్రలే ప్రేక్షకుల ముందు తారాడుతాయిగాని రచయిత ఆవుపించడు. రచనా వైవిధ్యమూ, గుఱ్ఱపు డెక్కల్లా అడుగులు త్రొక్కే సంభాషణలూ, చావులేని చక్కని పద్యశైలి, అక్కడక్కడ ఆకుల సందున పువ్వుల్లా తళతళ మెరసే రసపోషణా పెట్టని అలంకారాలై ఆ నాటకాలను తీర్చిదిద్దాయి. వాటిలోనూ ఒక్కొక్క సంభాషణల కూర్పూ, ఒక్కొక్క పద్యపు నడకా, ఒక్కొక్క వచన రచనా ఒక్కొక్క తెలుగు యువక నటునిలో దాగి ఉన్న ప్రత్యేక విశిష్టతను ఆనాడు పైకి లాగాయి. ఉదాహరణగా... పాండవోద్యోగ విజయాలలో రాజనీతిజ్ఞత, గయోపాఖ్యానంలోని లౌక్యం, ఇంకొక వంక గిరీశం కొత్తగొంతు చూపవచ్చు. అయితే ఒక తరహ ఉద్యమం తొలి వేళల్లో అనుకోకుండా అత్యద్భుతంగా వెలుగొందిన కన్యాశుల్కం గూర్చి ఇప్పటికీ మన సాహిత్యవేత్తల్లో విపరీతాభిప్రాయాలుండడం గమనార్హం.

అయితే నేడు తెలుగువారిలో ఉత్తమ రచయితలు లేరంటారా? ఈ ముక్క ఎవరూ అనలేరు. కాని నాటకాలు దీపింపక పోవడానికి కారణం వేరు. ఈ రోజుల్లో నాటికలూ, నాటకాలూ కేవలం ప్రబోధాత్మ కంగా మారిపోతున్నాయి. రాజకీయాలు రంగస్థలంపై గజ్జెకట్టి స్వైరవిహారం చేస్తున్నాయి. ఆశయ ప్రచారానికి కళను అతివేలంగా ఉపయోగిస్తున్నారు. ఎంత మరుగున ఉందామనుకున్నా ఉండలేక రచయిత ప్రేక్షకులచేత పట్టుబడిపోతున్నాడు. ''ఇచ్ఛ్-ఇది కమ్యూనిష్టు నాటకంరా! ఎబ్బే-ఇదా!సోషలిష్టు 'శోష' అనేస్తున్నారు ప్రజ. ఆకలి కవిత్వం లాగునే ఆకలి నాటకాలు గూడ కాకుల్లా కేకలేస్తున్నాయి. ఏ రంగస్థలం పై చూచినా పాత్రలు మాట్లాడవే! కవిత్వాలూ, సందేశాలు మాట్లాడి నాటకాలుకాని నాటకాల్ని ఆడిన్తున్నాయి. అందువల్లనే నాటకంగానీ, నాటికగానీ దాని ప్రయోజనం సాధించలేక పేలవంగా తయారవు తున్నాయి. పాత్ర మన సానుభూతిని లాక్కోవాలి గాని రచయిత కాదు. మొన్న ఒకచోట శ్రీ

## కాళిదాసు "శాకుంతలం" రష్యను

మాస్కోలోని ప్రభుత్వ కథా కవిత సాహిత్యాల ప్రచురణాలయం యిటీవల 30 వేల ప్రతులలో అందంగా ప్రచురించిన పుస్తకం నా వద్ద వుంది. ముఖపత్రం పైన అల్లుకొన్ని వున్న కొమ్మలు అంచులుగా వున్నాయి. దాని మధ్య ఆలోచనా నిమగ్నయైన యువతి వుంది. ఆమెకి చేరువను హాయిగా పడుతుకున్న ఆడ జింకపిల్ల వుంది. పైన స్వర్ణాక్షరాలలో ''కాళిదాసుని శాకుంతలం" అన్న పదాలున్నాయి.

ఈ గ్రంథాన్ని తెరిచేటప్పుడు చరిత్రే దాని పుటలలో మీ ఎదుట సాక్షాత్క రిస్తుంది కాబట్టి మహత్తరమైన గౌరవభావం కలుగక తప్పదు. ఈనాటి పాఠకునికీ, భారతీయ మహాకవీ, నాటకకర్త అయిన కాళిదాసు జీవించి కృషి చేసిన శకానికీ మధ్య పదిహేను శతాబ్దాలున్నాయి.

మహానుభావుడు కాళిదాసు రచనలు చాలాకాలంగా రష్యాలో సుపరిచితాలు. 1792 సంవత్సరపు "మాస్కోవ్‌స్కీ జర్నల్"లో ప్రఖ్యాత రచయిత, చరిత్రకారుడు అయిన ఎన్. యం. కరమ్‌జీన్ "శకుంతల" నుంచి కొన్ని రంగాలను ప్రచురించారు. 1889లో యీ నాటకంలోని తొలి నాలుగు అంకాలు "సిన్ ఒతెచెస్త్వా" అన్న పత్రికలో ముద్రింపబడ్డాయి. పూర్తి అనువాదం 1868లో వెలువడింది. సంస్కృతం నుండి రష్యన్లోనికి ''శకుంతల'' నాటకం, పద్యకావ్యాలు "రఘువంశం", "మేఘసందేశం" 'ఒలోగ్దా'లో ప్రచురించబడ్డాయి.

"శకుంతల" ఆకర్షణ, విశిష్టత ఎందులో వుంది? పాఠకుని భావననూ, ప్రేక్షకుని భావననూ పదిహేను వందల ఏళ్లుగా అది ఉత్తేజపరుస్తూ వున్నదంటే కారణమేమిటి? దాని ప్రధానమైన విశిష్టత నాటకీయ వస్తువులోగాని, లేదా దాని జటిలమైన సంభాషణల్లోగాని లేదని నా విశ్వాసం.

అద్భుతమైన ప్రకృతి పరిసరాలలో వికసించే

శండిల

# – రంగస్థలము



కృష్ణశాస్త్రిగారన్నట్లు మన సాహిత్యం ఇంకా యౌవన దశలోనే పొంగులువారుతోంది. ఈ పాలుకాగి చల్లారితేనేగాని చక్కని సందేశాలిచ్చే నాటకాలు రావడం కష్టం. ఆవేదన, ఉద్రేకం, ఎటకో తెలియని వెర్రి పరుగులు, ఉరవళ్ళు- పరవళ్ళు, ఎనలేని ఎదలోని బాధ-ఇవీ ఈనాటి నవయువత నవ్య నాడుల్లో కాగిపోయే భావ కలికలు, వీటి ఫలితంగా గీతాలు, గేయాలు, వద్యాలు, కథలు, గల్పికలు, చిత్రాలు, బయటలేమో గాని చక్కని నాటకాలు రావడం బహుకష్టం. దీనికి ఒక్క కన్యాశుల్కంలోనే భిన్నత్వం కనిపిస్తుంది. పోతే ఇక మనకు మిగిలేవి అనువాదాలు. వీటిలో కేవలం భాషావరోధం కారణంగా మనకు చేరలేని నాటకాలు మనదగ్గరికి వచ్చాయి. ఇవైనా మూలానికి మరింత ప్రచారం తెచ్చాయిగాని కొత్త యొలుగును వినిపించలేదు.

రంగస్థలంలోని పరిస్థితులు ఆశాజనకంగా లేక కాస్త నటనా కౌశలం ఉన్న ప్రతినటుడూ సినిమాలకి ఎగబాకుతున్నారని చెబుతున్నారు. దీనిలో కొంతసత్యం లేకపోలేదు కాని పూర్తిగా నిజంగాదు. మనకు మంచి నాట్యకళామందిరం ఉండి, ప్రదర్శనయోగ్యతలగల రూపకం ఉండి, ఆధునిక వైజ్ఞానిక పరిసరాల ఆసరాలో ఆడితే తప్పకుండా ప్రజాదరణను చూరగొనగల నటకులు అనేకులున్నారు. కేవలం నాటకాలలోనే రాణించ గల నటీనటులున్నారు. అయితే పూర్వకాలం సమర్థత గలవారిని ప్రభువులు ఆదరించేవారు. ఇపుడు ఆ బాధ్యత ప్రజలపై ఉంది. మంచినాటకం తగిన నటీనటులతో కాంట్రాక్టు పద్ధతివల్ల వచ్చే జబ్బులు లేకుండా ప్రదర్శితమైతే తగిన పోషణ దానికి ఉండకపోదు అని ప్రజ హామీ ఇస్తున్నారు.


మనకు ఉన్న పెద్దలోపం రూపకాని కనువైన రంగస్థలం లేకపోవడం. నాటకం ఎక్కడ ఆడాలి? అనగానే మనకట్టెదుట ప్రత్యేక్షమయ్యేది పల్లెల్లోనైతే పాకలూ, పందిళ్లూ, చావళ్లూ, పశువులశాలలూ. పట్నాలైతే గిడ్డంగులు, బంకులు, ఇంకా దేవుడు మేలుస్తే అసలు గిరాకీలేని ఆఖరు చౌకబారురకం సినిమా హాలు. పాశ్చాత్య రంగంవైపు చూడండి. తిరుగుడు ప్రదర్శన స్థలాలు (Rotating Stages) ఆధునిక పరికరాలలో అమర్చిన వెలుగు నీడలు, వివిధ వాయిద్యాలు, ఒకే పాత్ర పలుగొంతులతో పాడినా తెలుసుకోజాలని విస్మయం సృష్టించడానికి అనువైన పరిస్థితులు ఎన్నో అవుపిస్తాయి. మరి మనకో- స్థానం వారు చెప్పినట్లు కాలి బొటన వ్రేలి కదలికతో మనలను కదలించే స్త్రీ నటన కనబడ్డానికి ఆస్కారంలేదు. నటుడు కళ్లెగురవేస్తే చూపించే కాంతిలేదు. కదలకుండా కదలుతున్నట్లు చూపడానికి మన నటుడికి వీల్లేదు. ఇక ప్రేక్షకుల అవస్త బ్రహ్మ కెరుక. పరిసరాల దుర్గంధాలు, క్రిమి కీటక బాధలు, సరుకులమ్మే వాళ్ల సొద. ఒకటేమిటి అన్నీ అవాంఛనీయ పరిస్థితులే. దీనికితోడు మన నాటక సమాజాలలో క్రమశిక్షణ లేక పోవడం ఒకటి.

ఇన్ని కష్టాలలో కూడా మన నాటక కళ తనకొక భవిష్యత్తున్నదని ఘోషిస్తూంది. ఇది సత్యంగూడా. ఈ భవిష్యత్తును అనతికాలంలో రూపొందించడానికి ప్రజల్లోనూ, కళాభిరుచి అవసరం. నాటకాలలో రసపోషణ, సుశిక్షిత నటనా సామర్థ్యం, ఉపయుక్తమైన నాట్య మందిరం, రసజ్ఞులైన సభ్యులు లేనిదే నాటకం వెలుగొందదు. ఏ రంగూ లేకుండా నాటకం నాటకరంగంలోనే ప్రకాశించాలి.

ఆనందము, చైతన్యము, సంస్కారము, రససృష్టి మన భారతీయ రూపకాల ఆదర్శాలు. వీటి సమ్మేళనకు ఇతర భాషా సాహిత్యాలతోబాటు తెలుగులో కూడా చేదోడువాదోడై అనుపమ కృషిని సాగించింది. నేడు సాగిస్తూంది గూడా. అయితే ఈ పైరు ఫలించి మన అనుభవంలోకి వచ్చే రోజులు ముందున్నాయి. వాటిని తెచ్చే బాధ్యత మనపై ఉంది.

**'జాగృతి' ..14.5.1954 సంచిక నుంచి**

## భాషానువాదం



మానవ భావాలను చిత్రించడంలోని నైపుణ్యం మిమ్మల్ని ముఖ్యంగా ముగ్ధులను గావిస్తుంది.

దుష్యంతుని ఎడల శకుంతల అనురాగం చక్కని నగిషీ వనితనంతోనూ, ఉత్తేజితమైన మనోభావ విజ్ఞతతోనూ చిత్రింపబడింది. ఈ కావ్యంలో చిత్రింపబడిన రస సముదాయం ఎంత రమ్యంగా, ఎంత పరవశత్వం కలిగించేదిగా వున్నదంటే కాళిదాసు నాటకం లోని యీ యిరువురి ప్రేయసీ ప్రేమికుల తొలివలపు దృశ్యం వంటి హృదయంగ మమైన దృశ్యాలు ప్రపంచ సారస్వతంలో కొద్దిగా మాత్రమే వున్నవని చెప్పడానికి సాహసించవచ్చును.

కాని ప్రధాన పాత్రల ప్రేమగాథతో నాటకీయ వస్తువు ముగిసిపోదు. "శకుంతల"లో ప్రాచీన భారత దేశ ప్రజల జీవితం గురించి, ఆచార వ్యవహారాల గురించీ సోవియెట్ పాఠకునికి కుతూహలాన్ని కలిగించే విషయాలు చాలా కనిపిస్తాయి; సోవియెట్ పాఠకుడు భారతీయ నాటకరంగ ప్రత్యేక శైలిని తెలుసుకుంటాడు.

**– వి. కొర్నియేవ్**

**'జాగృతి' 23.9.1955**


**జమిలి ఎన్నికల నిర్వహణే శ్రేయస్కరమని ఉన్నతస్థాయి కమిటీ మార్చి 14న రాష్ట్రపతి ద్రౌపది ముర్ముకు సమర్పించించిన నివేదికలో స్పష్టం చేసింది. 'ఒకే దేశం-ఒకే ఎన్నిక'పై అధ్యయనం చేయడానికి మాజీ రాష్ట్రపతి రామ్‌నాథ్ కోవింద్ నేతృత్వంలో కేంద్ర ప్రభుత్వం ఆ కమిటీని నియమించిన సంగతి తెలిసినదే. నిజానికి అందుబాటులో ఉన్న కొద్ది వనరులను గరిష్ఠంగా వినియోగించుకోవడం, అధికసంఖ్యలో ఓటర్లు తమ ఓటుహక్కును వినియోగించుకునేలా చేయడం అనే లక్ష్యాల సాధనకు వీలుగా అధ్యయనం కోసం ఈ ఉన్నతస్థాయి కమిటీని కేంద్ర ప్రభుత్వం సెప్టెంబరు 23, 2023న ఏర్పాటు చేసింది. ఏకగ్రీవ నిర్ణయంతో కమిటీ రాష్ట్రపతికి నివేదిక సమర్పించింది. నివేదికలోని 18,629 పేజీలలో 321 పేజీలను మాత్రం బయటపెట్టడం గమనార్హం.**

# జమిలి ఎన్నికలే శ్రేయస్కరం



జమిలి ఎన్నికలు మొత్తం ఎన్నికల ప్రక్రియతో పాటు, పాలనా వ్యవస్థలో సమూల మార్పులు తీసుకువస్తాయని కమిటీ అభిప్రాయపడింది. దీనిపై ఈ స్పష్టమైన నిర్ణయానికి రావడానికి ముందు కమిటీ 191రోజుల పాటు విస్తృత అధ్యయనం నిర్వహించింది. ప్రపంచ వ్యాప్తంగా ఆరుదేశాల్లో అంటే దక్షిణాఫ్రికా, స్వీడన్, బెల్జియం, జర్మనీ, జపాన్, ఇండొనేసియా దేశాల్లో అమల్లో ఉన్న జమిలి ఎన్నికల ప్రక్రియను కమిటీ అధ్యయనం చేసింది. వివిధ రాజకీయ పార్టీలు, సుప్రీం కోర్టు, హైకోర్టుల ప్రధాన న్యాయమూర్తులు, ఎన్నికల సంఘం మాజీ ప్రధాన కమిషనర్లు, రాష్ట్ర ఎన్నికల కమిషనర్లతో వ్యక్తిగతంగా సంభాషించింది. సుప్రీంకోర్టు మాజీ ప్రధాన న్యాయమూర్తులు జస్టిస్ దీపక్ మిశ్ర, జస్టిస్ రంజన్ గొగోయ్, జస్టిస్ శరద్ అరవింద్ బోబ్డే, జస్టిస్ యు.యు.లలిత్‌లతో పాటు 9 మంది హైకోర్టుల మాజీ ప్రధాన న్యాయమూర్తులు జమిలి ఎన్నికలను సమర్థించారు.

ముగ్గురు హైకోర్టుల మాజీ ప్రధాన న్యాయమూర్తులతో పాటు ఎన్నికల సంఘం మాజీ కమిషనర్ ఒకరు వ్యతిరేకించారు. నలుగురు ఎన్నికల సంఘం మాజీ ప్రధానాధికారులు సమర్థించారు. కాగా లా కమిషన్, కేంద్ర ఎన్నికల సంఘంతో కమిటీ చర్చించింది. బార్ కౌన్సిల్ ఆఫ్ ఇండియా, ఫిక్కీ, సీఐఐ, అసోచాం వంటి సంస్థల నుంచి సలహాలు తీసుకుంది. వివిధ ఆర్థికవేత్తలతో చర్చించింది. దేశ పౌరులు, ఇతర సంఘాలనుంచి సలహాలు, సూచనలు ఆహ్వానిస్తూ బహిరంగ ప్రకటన విడుదల చేయగా మొత్తం 21,558 స్పందనలు వచ్చాయి.



**జమలాపురపు విఠల్‌రావు**
సీనియర్ జర్నలిస్ట్

ఇందులో 80% జమిలికి సానుకూలత వ్యక్తం చేసినవే. తమిళనాడు, మహారాష్ట్ర, కర్ణాటక, కేరళ, పశ్చిమ బెంగాల్, గుజరాత్, ఉత్తరప్రదేశ్ రాష్ట్రాల నుంచి అధికసంఖ్యలో స్పందనలు వచ్చాయి.

స్వాతంత్ర్యం వచ్చిన తొలినాళ్లలో అధికారులు జమిలి ఎన్నికల కోసం తీవ్రంగా కృషిచేసినప్పటికీ తర్వాతి కాలంలో ఇవి గాడితప్పడానికి గల కారణాలపై లోతైన అధ్యయనం చేయాలని కమిటీ సూచించింది. ఈ అంశంపై త్వరలో లా కమిషన్ కూడా నివేదికను అందజేయనుంది. 2029 ఎన్నికల నుంచి ఈ జమిలి ఎన్నికల ప్రక్రియను అమలు జరపాలని ఈ కమిషన్ సూచించే అవకాశమున్నదన్న వార్తలు వచ్చాయి.

**మెజారిటీ పార్టీల ఆమోదం**

దీనిపై 62 పార్టీల అభిప్రాయాలను కోరగా స్పందించిన మొత్తం 47 పార్టీల్లో 32 జమిలి ఎన్నికలకు ఓటేశాయి. 15 పార్టీలు వ్యతిరేకించగా మరో 15 పార్టీలు స్పందించలేదు. బీజేపీ, నేషనల్ పీపుల్స్ పార్టీ, ఏఐఏడీఎంకే, బిజు జనతాదళ్, మిజోనేషనల్ ఫ్రంట్, శివసేన, జనతాదళ్(యూ), శిరోమణి అకాలీదళ్ తదితర పార్టీలు అనుకూలంగా, కాంగ్రెస్, ఆమ్ ఆద్మీ పార్టీ, బహుజన్ సమాజ్‌వాదీ పార్టీ, సీపీఎం, సీపీఐ, ఎంఐఎం, తృణమూల్ కాంగ్రెస్, డీఎంకే నాగా పీపుల్స్ ఫ్రంట్, సమాజ్‌వాదీ పార్టీ వంటివి వ్యతిరేకించాయి. తెలుగు రాష్ట్రాలకు చెందిన తెలుగుదేశం, బీఆర్ఎస్, వైఎస్ఆర్‌సీపీలు స్పందించలేదు.

**తొలిదశలో లోక్‌సభ, అసెంబ్లీలకు**

తొలిదశలో లోక్‌సభ, అసెంబ్లీలకు కలిపి ఒకేసారి ఎన్నికలు నిర్వహించాలని, తర్వాతి దశలో మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలకు ఎన్నికలు జరపాలని నివేదిక పేర్కొంది. లోక్‌సభకు కాలపరిమితిని రాజ్యాంగం లోని 83వ అధికరణం, శాసనసభల కాలపరిమితికి సంబంధించి 172వ అధికరణం వివరిస్తున్నాయి. జమిలి ఎన్నికలు జరపాలంటే వీటిని సవరించడం అవసరం. ఇందుకోసం 82ఎ అధికరణాన్ని రాజ్యాంగానికి జోడించాలని కోరుతూ ఈ సవరణకు రాష్ట్రాల అనుమతి అవసరం లేదని స్పష్టం చేసింది. ఈ నివేదిక ప్రకారం, లోక్‌సభ లేదా అసెంబ్లీ తమ కాలపరిమితి కంటే ముందుగానే ఏదైనా కారణం చేత రద్దయితే, మిగిలిన కాలానికి మాత్రమే మధ్యంతర ఎన్నికలు జరపాలి.

**రెండో దశలో స్థానిక సంస్థలకు**

లోక్‌సభ, అసెంబ్లీ ఎన్నికలతో పాటు మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలకు ఒకేసారి ఎన్నికలు జరిపేందుకు వీలుగా రాజ్యాంగంలో 324ఎ అధికరణాన్ని చేర్చాలి. ఫలితంగా 243ఈ, 243యు అధికరణాలతో సంబంధం లేకుండా మున్సిపాలిటీలు, గ్రామ పంచాయతీలకు సార్వత్రిక ఎన్నికలతో పాటే ఎన్నికలు నిర్వహించడానికి వీలవుతుంది. అయితే చట్టసభలకు ఎన్నికలు జరిగిన తర్వాత వంద రోజుల్లోగా వీటిని నిర్వహించాలి. వీటిల్లో ఏ సంస్థలకైనా కాలపరిమితి మధ్యలో ముగిస్తే, వాటికి మిగిలిన కాలం వరకే మధ్యంతర ఎన్ని కలు జరపాలి. అంతేకాదు ఈ మూడంచెల వ్యవస్థకోసం ఒకే ఓటరు జాబితా రూపొందించాలని

కూడా నివేదిక సిఫారసు చేసింది. ప్రస్తుతం ఆయా రాష్ట్రాల ఎన్నికల కమిషనర్లు ప్రధాన ఎన్నికల కమిషనర్ నుంచి జాబితాను తీసుకొని ఓటర్ల జాబితా తయారు చేస్తున్నారు. కొన్ని రాష్ట్ర ఎన్నికల సంఘాలు సొంతంగానే ఓటర్ల జాబితా రూపొందిస్తున్నాయి. కమిటీ నివేదిక అమలైతే, ఒకే జాబితా తయారవడమే కాదు ఎన్నికల సంఘాలకు పనిభారం తగ్గుతుంది. ఇందుకోసం 325వ అధికరణాన్ని సవరించాల్సి ఉంటుంది. ఎన్నికల నిర్వహణకు అవసరమైనే ఈవీఎంలు, వీవీ ప్యాట్‌లు, సిబ్బంది, భద్రతా బలగాలు మిగిలిన వస్తుసామగ్రి ఎంత అవసరమవు



తుందో, అందుకయ్యే ఖర్చు అంచనా కూడా చాలా స్పష్టంగా తెలిపింది.

**సిఫారసులు**

- సాధారణ ఎన్నికల అనంతరం 82ఎ అధికరణాన్ని అమల్లోకి తెస్తూ లోక్‌సభ మొదటి సమావేశ తేదీని నిర్ణయిస్తూ రాష్ట్రపతి నోటిఫికేషన్ జారీచేయాలి. ఈ నోటిఫికేషన్ జారీచేసిన తేదీని అపాయింటెడ్ డేగా పరిగణించాలి.
- లోక్‌సభ అపాయింటెడ్ డే తర్వాత ఏర్పడిన అసెంబ్లీలన్నీ లోక్‌సభ కాలపరిమితితో పాటే ముగిసేలా చూడాలి. ఇందుకు 83, 172 అధికరణలలోని అంశాలతో ఎటువంటి సంబంధం ఉండరాదు.
- ప్రస్తుతం అమల్లో ఉన్న రాజ్యాంగం, ఎన్నికల చట్టాలతో సంబంధం లేకుండా కేంద్ర ఎన్నికల సంఘం లోక్‌సభ, అసెంబ్లీల కాలపరిమితి ముగియగానే వీటికి ఏకకాలంలో ఎన్నికలు నిర్వహించేందుకు నోటిఫికేషన్ విడుదల చేయాలి. రాజ్యాంగంలోని 15వ విభాగంలోని నిబంధనలను వీటికి వర్తింపజేయాలి. ఒకవేళ ఏవైనా సవరణలు అవసరమైతే ఉత్తర్వుల ద్వారా ఎన్నికల సంఘం వాటిని అమల్లోకి తీసుకురావాలి.
- జమిలి ఎన్నికలకోసం దాదాపు 18 రాజ్యాంగ సవరణలు అవసరం కావచ్చు. వీటిల్లో చాలా వాటికి రాష్ట్రాల అసెంబ్లీల ఆమోదం అవసరం లేదు.
- లోక్‌సభలో హంగ్, అవిశ్వాస తీర్మానం వంటి సందర్భాలు ఎదురైన పుడు మళ్లీ ఎన్నికలు నిర్వహించాలి. కొత్తసభను ఏర్పాటు చేయాలి.
- అప్పుడు కొత్తగా కొలువైన సభ మిగిలిన కాలానికి మాత్రమే పరిమితమై కొనసాగుతుంది.
- జమిలి ఎన్నికల కోసం కేంద్ర ఎన్నికల సంఘం, ఆయా రాష్ట్రాల ఎన్నికల సంఘాలతో సంప్రదించి ఉమ్మడి ఓటరు జాబితా, ఓటరు గుర్తింపు కార్డులను రూపొందించాలి. ఇందుకోసం 325వ అధికరణకు సవరణ చేపట్టాలి.
- స్థానిక సంస్థలతో ఏకకాలంలో ఎన్నికల కోసం 324ఎను సవరించాలి.



- 325, 324ఎ అధికరణలకు సవరణ చేపట్టాలంటే రాష్ట్రాల ఆమోదం తప్పనిసరి.

**విపక్షాల భయాలు**

'జమిలి' రాజ్యాంగ మూల స్వరూపాన్ని దెబ్బతీసి, జాతీయ పార్టీలను ప్రోత్సహిస్తుందేమోనని 15 పార్టీల అభిప్రాయం. ఇది రాష్ట్రపతి తరహా పాలనకు దారితీస్తుందన్న అనుమానాన్ని వెలిబుచ్చాయి. ఇది ప్రజాస్వామ్యం ముసుగులో నియంతృత్వాన్ని ప్రోత్సహించేదేనని మమతా బెనర్జీ అభిప్రాయం. ఇది రాష్ట్రాలపై దాడి తప్ప మరోటి కాదన్నది కాంగ్రెస్ నేత రాహుల్‌గాంధీ విమర్శ. సామాన్యులకు ఒరిగేదేంటన్నది అరవింద్ కేజ్రీవాల్ ప్రశ్న.

**సర్కార్ వాదన**

డబ్బు వృథాను అరికట్టవచ్చు. ప్రస్తుతం దేశంలో నిరంతరం ఎన్నికలు జరుగుతూనే ఉన్నాయి. ఈ పేరుతో కార్యక్రమాలు ఆగిపోవడం, సమయం వృథా కావడం సర్వ సాధారణమైపోయింది. ఒకేసారి ఎన్నికలు జరిపితే దీనికి అడ్డుకట్ట పడుతుంది. ఫలితంగా పనిరోజులు పెరుగుతాయి. ఏటా కనీసం రెండు మూడు రాష్ట్రాల్లోనైనా ఎన్నికలు జరుగుతూనే ఉన్నాయి. ఆ విధంగా జరిగితే కేంద్రం పరిపాలనపై మరింత దృష్టి పెట్టగలదు. అంతేకాదు రాజకీయ సుస్థిరత కూడా ఏర్పడుతుంది. కేంద్రంలో అధికారంలో ఉన్న పార్టీకి సంపూర్ణ బలం లేకపోతే ప్రాంతీయ పార్టీలపై ఆధారపడక తప్పదని అప్పుడు పాలనకు అవరోధాలు ఏర్పడతాయని బీజేపీ భావిస్తోంది. అదే ఉమ్మడి ఎన్నికలు జరిగితే తమ విధానాలను సమర్థవంతంగా ఐదేళ్లపాటు అమలుపరచ వచ్చని పార్టీ అభిప్రాయం. 2019లో అఖిలపక్ష సమావేశాన్ని ఏర్పాటు చేయగా కేవలం 21 పార్టీలే పాల్గొన్నాయి. తెలుగు రాష్ట్రాలకు చెందిన ప్రాంతీయ పార్టీలు అప్పట్లో జమిలికి సమ్మతించినా ఇప్పుడు మాత్రం అభిప్రాయం వెల్లడించలేదు.

**ప్రాంతీయ ధోరణులకు విరుగుడు**

జమిలి ఎన్నికలు ప్రాంతీయ పార్టీలకు బెడదగా పరిణమిస్తాయని చాలామంది చెబుతున్నారు. జాతీయ దృక్పథం లేని ప్రాంతీయ పార్టీలు, తమ స్వార్థం కోసం సంకీర్ణ ప్రభుత్వాలను నానా ఇబ్బందులకు గురిచేసిన సందర్భాలను చూశాం. ముఖ్యంగా ప్రాంతీయ పార్టీలను ఆయా కుటుంబాలు శాసిస్తున్న రాజకీయ చరిత్ర ప్రస్తుతం దేశంలో కొనసాగుతోంది. ప్రాంతీయ పార్టీల వైఖరి చాలా సందర్భాల్లో జాతీయ ప్రయోజనాలకు పెద్ద ఆటంకంగా మారడం గమనార్హం. ఉదాహరణకు బంగ్లాదేశ్‌తో తీస్తా నదీజలాల ఒప్పందం కుదరక పోవడానికి ప్రధాన కారణం మమతా బెనర్జీ. తాను అధికారంలో కొనసాగడానికి జాతీయ ప్రయోజనా లను పణంగా పెట్టడానికి ఆమె ఎంతమాత్రం సంకోచించరు. తమిళనాడు, కర్ణాటకల మధ్య కావేరీ నదీజలాల సమస్య కొలిక్కి రాకపోవడానికి కారణం అక్కడి రాజకీయ నాయకుల వైఖరి ప్రధాన కారణం. రెచ్చగొట్టి అధికారాన్ని నిలుపుకోవడమే వీరి పరమావధిగా రాజకీయాలు నడుస్తున్నాయి. ప్రస్తుతం కేంద్రం అమల్లోకి తెచ్చిన ఉమ్మడి పౌరసత్వ చట్టం–2019పై కూడా తృణమూల్ కాంగ్రెస్, తమిళనాడులోని డీఎంకే, కేరళలోని లెఫ్ట్ ప్రభుత్వం, ఢిల్లీలోని ఆమ్‌ఆద్మీ పార్టీ, కాంగ్రెస్ పార్టీలు ప్రజలకు అసలు వాస్తవాలు చెప్పకుండా తమ రాజకీయ ప్రయోజనాలకు అనుగుణంగా మాత్రమే తప్పుడు వివరణలు ఇస్తున్నాయి. ఇది ప్రమాదకరం. జమిలి ఎన్నికలు జరిగితే జాతీయ పార్టీలకు, జాతీయ భావాలకు ప్రాధాన్యం హెచ్చుతుందని చెప్పడానికి పెద్దగా కష్టపడాల్సిన అవసరంలేదు. దీనివల్ల సంకుచిత ప్రాంతీయ ధోరణలకు అడ్డుకట్టపడే అవకాశం లేకపోలేదు. ★

ఇవాళ్టి సామాజిక మాధ్యమాలలో ఆమె ఒక నయాగరా. 2024 సార్వత్రిక ఎన్నికలలో హైదరాబాద్ లోక్‌సభ నియోజక వర్గం నుంచి పోటీ పడుతున్న ధీర. ఆమె కొంపెల్ల మాధవీలత. ఎక్కడ పేలుళ్లు జరిగినా హైదరాబాద్ పేరు వినిపించడం అత్యంత శోచనీయం. అందుకు ఉన్న పరిస్థితులు వేరు. అందుకు అక్కడ ఉన్న సామాజిక, మత పరిస్థితులు వేరు. దాదాపు నలభయ్ ఏళ్లు అక్కడ ప్రజాప్రతినిధులుగా ఉన్నవాళ్లే పాతబస్తీ వెనకపడిపోయిందని చెప్పడమే అన్నిటికన్నా వింత. దీని ముఖచిత్రాన్ని మారుస్తానని అంటున్నారు మాధవీలత. 'రజాకార్ వారసుల' అడ్డాలో ఇప్పుడు ఆమె ఒక సంచలనం.మాధవీలతతో జాగృతి జరిపిన ముఖాముఖి పాఠకులకు అందిస్తున్నాం.

# ముస్లిం మహిళల జీ వెలుగునిచ్చినవారు

## హైదరాబాద్ లోక్‌సభ బీజేపీ అభ్యర్థి కొంపెల్ల



**ఇవాళ బీజేపీ ఒక ప్రభంజనం. అయినా అభ్యర్థుల మొదటి జాబితాలో మీ పేరు వెలువడింది. దేశంలోనే అనేక ప్రత్యేకతలు ఉన్న హైదరాబాద్ లోక్‌సభ నియోజకవర్గ అభ్యర్థిగా రంగంలోకి ఉన్నారు. ఇది మీకెలా అనిపించింది?**

జన్మ సార్థకమవ్వాలంటే ఒక్కొక్కరికి పరమేశ్వరుడు ఒక్కొక్క బాధ్యతను ఇవ్వాలి. ఇచ్చే స్థాయికి మనిషి ఎదగాలి. బహుశ అది నా జన్మసార్థకత్వం. ఏ వర్గాలకూ న్యాయం చేయని అధర్మపాలన నుంచి ఆ నియోజకవర్గాన్ని విడిపించి ప్రజలకు న్యాయం చేసే చక్కటి అవకాశం బహుశా నాకు ఇచ్చినట్టుగా భావిస్తున్నాను. జీవితానికి ఇంతకన్నా ఇంకేమి కావాలి అనిపించింది.

**రాజకీయాలంటే వాటిదొక ప్రత్యేక పంథా. మీ కుటుంబ నేపథ్యం, మీ అభిరుచులు, మీ తత్త్వం అనుకున్నా.. రాజకీయాలపట్ల ఆసక్తి కలగడమూ ప్రత్యేకంగానే కనిపిస్తుంది. ఇలాంటి ఆసక్తికి ఏదైనా నేపథ్యముందా?**

అసలు సిసలైన నేపథ్యమేమంటే భగవద్గీత. చాలాకాలం నాకు గీత మీద నా దృష్టి పడలేదు. అమ్మవారు, అనుష్టానం.. మంగళగౌరి, దక్షిణామూర్తి ఈ విధంగా ఉన్నాను. అనుకోకుండా ఒక విచిత్రమైన ఆలోచన లేదా, ఒక దృక్పథం మొదలయింది. అంతా భగవద్గీత నేర్పిస్తూ ఉంటారు. అది విన్నప్పుడల్లా, చెప్పినప్పుడల్లా ఒక వైరాగ్య చింతన అన్నట్లుగా ఉంటుంది. ఒకరోజు అనిపించింది. భగవద్గీత ఎవరు చెప్పారు? ఒక రాజు. కృష్ణపరమాత్ముడే. ఆయన రాజు. విన్నదెవరు, అర్జునుడు. ఒకరాజు. చెప్పిందెక్కడ? కురుక్షేత్రం. వినాల్సిన అవసరం ఏమిటి? ధర్మపరిపాలన కోసం. అసలు భగవద్గీత వచ్చినదే రాజకీయాల కోసం. అంటే అది పాటిస్తూ రాజకీయాలు చేయాలి. అయితే వాళ్లు (రాజకీయ నాయకులు) తప్ప అంతా వింటున్నారెందుకు భగవద్గీతను అనిపించింది. మనం ఎన్నో నిర్వచనాలు రాసుకున్నాం కానీ, ధర్మబద్ధమైన రాజ్యపాలనలో మొదట చదవవలసిన అద్భుతమైన ఒక పుస్తకం, పరమేశ్వరుడు తానే జగద్గురువై అందించింది–

భగవద్గీత. అక్కడి నుంచి రాజకీయాల పట్ల నా దృక్పథం మారిపోయింది. ఇతరుల మాటెలా ఉన్నా నేను దానిని ఎలా చూస్తున్నాను, ఎలా ఆలోచిస్తున్నాను అని ప్రశ్నించుకున్నాను. అప్పుడే ఒక మార్పు తీసుకురావాల్సిన బాధ్యత నాకు ఉందేమోనని పించింది. దానికితోడు నేను ఎమ్.ఏ. రాజనీతిశాస్త్రం చదివాను.

**తాత్వికదృష్టి అర్థమవుతోంది. మీరు క్రియాశీలక రాజకీయాల్లోకి అడుగుపెట్టడానికి వెనుక ఉన్న వాస్తవిక సామాజిక దృష్టి ఏది?**

మానవ సేవ కోసం. ఛారిటబుల్ ట్రస్టు ద్వారా నేను సాయపడని రంగమంటూ లేదు. విద్య, వైద్య రంగాలు. భోజన వసతి, అనాథాశ్రమాలు, స్త్రీలు, వృద్ధులు, యువతకు చేయూత... అయినా ఒకచోట ఆగిపోతుంది. ఆ ఆపేది ఏమిటీ? సిస్టమ్. అంటే?

# ...వితాలకు మోడీయే!

## మాధవీలతతో ముఖాముఖీ

ప్రజలు కాదు, వాళ్లను పరిపాలిస్తున్నవారు, వాళ్లతో పనిచేస్తున్నవారు. ఒక ఊరిలో అనాథాశ్రమం కట్టాలనుకున్నాను. గ్రామ పంచాయతీవారు లక్ష రూపాయలు లంచం అడిగారు, ఆ రోజు భద్రకాళి అవసరం ఎత్తాల్సింది. నా చుట్టూ ఉన్నవారు 'ఇదీ ప్రపంచం' అని శాంతపరిచారు. తుంగభద్ర పొంగి కర్నూలు బెల్టు అంతా వరదలొచ్చాయి. నది అన్నాక మనకు చెప్పి పొంగుతుందా? ఎవ్వరికీ పట్టలేదు. అప్పట్లో ఒక పోలీస్ ఆఫీసర్‌ను రిమోట్ ప్లేస్ గురించి అడిగాను. ఎవ్వరు వెళ్లని స్థలం, ఆహారం అందని చోటు. అన్నల ఊర్లు ఉంటాయి, ఎవ్వరూ వెళ్లరు అన్నాడు. నేను వెళ్తా, అన్నాను. ఎవరైనా, ఎలా ఉన్నా, ఈ రోజు వాళ్లు బాధితులే కదా. వాళ్లకు కూడా అమ్మ పోయి అన్నం పెట్టాలి కదా. అలా అన్నలు ఉన్న స్థానాలకు కూడా వెళ్లి సేవ చేసినపుడు, వాళ్ల ప్రేమ, ఆదరణ కూడా అర్థమయింది. అలాగే పాతబస్తీ (హైదరాబాద్). అక్కడ ఇరుమతాల వారిదీ పీడనే. బాధే. హైందవ వర్గం కనిపిస్తూ బాధపడు తుంది, ముస్లిం వర్గం కనిపించకుండా బాధపడు తుంది. బయటికి తీసుకొచ్చే ధైర్యం కావాలి అని అర్థమయింది. ఏమైతేనేం చూసుకుందాం అని రంగంలోకి దూకాను.



**మీ జీవితాశయం, లేకపోతే ఒక గొప్ప ఆశయం. ఆ ఆశయాన్ని నెరవేర్చడానికి వేదికగా బీజేపీ ఉపయోగపడుతుందని నమ్మకమెలా కలిగింది?**

ఓటు హక్కు వచ్చాక, 18వ ఏట మొట్ట మొదటిసారిగా బీజేపీకి వేశాను. ఎందుకంటే జాతీయపార్టీ. సంఘం నుంచి, సామాజిక స్ఫూర్తితో కష్టపడి పార్టీని నిర్మించారు. అమ్మ, నాన్న, మేన మామ, మామగారు వీళ్లలో ఎవరో రాజకీయాల్లో ఉంటే వచ్చినవాళ్లు కాదు బీజేపీ వాళ్లు. 99 శాతం కాదు. ఇప్పుడు మోదీగారి నాయకత్వం. నా మనసులో ఏముండిందంటే బీజేపీ నాకు చిన్న అవకాశమిస్తే నిరూపించి చూపించాలి. వాళ్లు గనక ఇవ్వకపోయుంటే నేను ఎవరి తరపున కూడా నిలబడి ఉండేదాన్ని కాదు.

**పాతబస్తీ అన్నారు. హైదరాబాద్ నియోజక వర్గాన్ని ప్రభావితం చేసేది, శాసించేది పాతబస్తీ. అక్కడ ముస్లింలు వెనకబడి ఉన్నారు. అలా ఎవరు ఆరోపిస్తున్నారంటే దశాబ్దాలుగా దానికి ప్రాతినిధ్యం వహిస్తున్నవారే. వారే ప్రజాప్రతినిధులుగా ఉండి అభివృద్ధి చెందలేదని వారే ప్రభుత్వాన్ని తిట్టడం. ఈ విషయాన్ని మీరు ప్రజలకు అర్థమయ్యేలా ఎలా చెబుతారు?**

మనం ఎక్కువ శ్రమ తీసుకోనక్కరలేదు. మోదీ ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేశారు. కరెక్టుగా ఈ రోజు నుంచి 5 ఏళ్ల క్రితం. 2019 వరకు అసదుద్దీన్ ఏం చేస్తున్నాడు? మోదీగారు వచ్చారు కాబట్టి సరిపోయింది. తలాక్‌తో నానా తంటాలు పడుతున్న మహిళల అదృష్టం ఆయన రావడం. ఆడపిల్లలను విక్రయిస్తున్నారు. వాళ్లదగ్గర ట్రావెల్ మ్యారేజ్ ఉంటుంది. ఎవరైనా ప్రయాణం చేస్తుంటే, మగ మహానుభావులు, పురుషుడు... ముస్లిం, ఆ ప్రయాణం కోసమే పెళ్లి చేసుకోవచ్చట. భగవంతుడా! ఏమిటది? అది ఒక సంస్కారమా? పద్ధతా? ఆడకూతుర్ల జీవితాలతో ఆట. ఇంకో చిత్రముంది. పెళ్లి చేసుకొని పరదేశానికి తీసుకొని పోయి ఆ దేశపు చట్టం అమలు చేస్తారు. ఒక కుటుంబంలో 15 మంది ఉన్నారనుకోండి, ఈ అమ్మాయిని అంతా పంచుకుంటారు. అక్కడ కూడా ఇన్‌స్టంట్ తలాకులు ఇవ్వవచ్చు. వాళ్లు ఎన్నిసార్లైనా పెళ్లి చేసుకోవచ్చు, ఎన్నిసార్లైనా వదిలివేయవచ్చు. మొన్ననే 15,20 రోజుల క్రితం అమ్మాయి ఫోన్ చేసి చెప్పింది, 'అమ్మా! శుభాకాంక్షలు. సంతోషపడు. నాకు 18వ పెండ్లి జరిగింది' అని. హైందవ ధర్మ సంస్థాపకుడు, కర్మయోగి, బ్రహ్మచర్యంలో సన్యాసం చూసినవాడు మోదీగారు వచ్చి ట్రిపుల్ తలాక్‌ను రద్దు చేసి ఆ ముస్లిం స్త్రీకి విముక్తి కల్పించేదాకా వాళ్లంతా ఏం చేస్తున్నారు? నిద్రపోతున్నారా? వింత చూస్తున్నారా? లేకపోతే వీళ్లూ పాలు పంచు కుంటున్నారా, ఆ భయంకరమైన విషయంలో?

రెండవది ఉమ్మడి పౌరస్మృతి. అసలు ఇది ఎవరికి? పేద కుటుంబాల ఆడపిల్లలకు. ముస్లింల గురించి కదా మోదీ తపన. అక్కడ ఆడపిల్లకి పెళ్లికి ముందైన సంపాదన నాలుగు రాళ్లలో రెండురాళ్లను అప్పచెప్పుతారేమో, అలా అయినా ఈ అమ్మాయి కాళ్లమీద నిలబడుతుందేమో అన్న తపన ఆయనకు. మన ప్రబుద్ధుడు అదీ వద్దన్నాడు. ఏం కావాలి మరి? స్త్రీ చితికిపోయి, అణగిపోయి, అమ్ముడుపోయి, మళ్లీ మళ్లీ అమ్ముడుపోతే వాడికి సంతోషమా? వాళ్లింట ఆడపిల్లలు లేరా? వాడొక తండ్రేనా? అసలు మనిషేనా? హైందవుల ఇండ్లలో మగపిల్లలకంటే ఆడపిల్లలకు ఎక్కువ ఆస్తులు రాసిస్తున్నాం. స్త్రీ ధనం సమకూర్చి పంపిస్తున్నాం. హైందవులు ముందగుడు వేసినవారే.

మూడోది సీఏఏ. ఈ యాక్టు డిసెంబర్ 31,2014 ముందు కూడా నీవు ఇక్కడ ఉన్నా, ఆధార్ కార్డు, నీకు ప్రూఫ్ ఏమున్నా ఇక్కడనే ఉండిపోతావు అంటోంది. పాకిస్తాన్, ఆఫ్ఘనిస్తాన్, బంగ్లాదేశ్‌లలోని ముస్లిం మీకు మైనార్టీ ఎందుకవుతాడు? నీకు ఇక్కడ

ఏడుస్తున్న ఆడపిల్లలు వద్దు, షియా మదరాసాలు వద్దు. వక్ఫ్‌బోర్డు స్థలాలు తినేయండి హాయిగా. దీనికి ప్రొటెస్టు చేయరు. కానీ ముస్లిం దేశాలవారు వాళ్లకొద్దని తన్ని తరిమిన ముస్లింలు మీ ముస్లింలయ్యారా? ఎందుకో చెప్పనా? ఆ శరీరంలో తిరుగుతున్నది రజాకార్ రక్తం కాబట్టి. 2011లో అక్బరుద్దీన్ ఒక స్టేట్‌మెంట్ ఇచ్చాడు, మేము రజాకారులము. మేము ఎమ్ఐఎమ్ వాళ్లము. మేము రెండు మూడు తూటాలకు ఎదురుగా నిలబడ్డాము. మా పూర్వీకులైతే ఫిరంగులకు ఎదురు నిలబడ్డారు హిందుస్తాన్‌తో పోటీ చేయడానికి. అలా అన్నావంటే నీవు ఈ దేశవాసుడివే కావు.

**ఇప్పుడైతే ప్రశాంతంగా ఉంది. కానీ సీఏఏ అమలు పేరుతో అలజడి చేస్తారు. నాటి షాహిన్‌బాగ్ అంత స్థాయిలో అయితే ఉండదు. ఈ వాస్తవాలు మీరు ఎట్లా ప్రజలకు చెబుతారు?**

ఇది వాళ్లకు చేరాలంటే, నాకు హిందీ, ఉర్దూ లేకపోతే రెండు కలిపిన భాష వచ్చు. ఆ భాషలో వారికి మెసేజ్‌లు పంపాలనుకుంటున్నాం. అది చాలా జరగాలి, బాగా జరగాలి. అదీకాకుండా వాళ్లు అభివృద్ధి సదుపాయాలు వాళ్లు ముందు పంచుకుంటారు. ఇది ఇక్కడి ముస్లింల బుర్రలోకి చేర్చాలి. పరాయి దేశం నుంచి వచ్చిన వాళ్లు దుర్మార్గాలు చేస్తారు. ఆ దుర్మార్గాలు ఏమీ తెలియని ముస్లింల మీద పడతాయి. ఇలా జరిగే ఒకప్పుడు అమెరికావాళ్లు మొత్తం ముస్లింలకే వీసాలివ్వడం మానేశారు. మూడవది, బయటి వారు అటు ముస్లిం ఆడపిల్లల్ని, మన ఆడపిల్లల్ని కూడా ఇబ్బందిపెట్టి, వాళ్ల స్వార్థానికి, స్వలాభానికి వాడుకునే అవకాశాలు ఉంటాయి.

**ఇప్పుడు రెండు దృష్టి కోణాలు. మీరు చెప్పినట్టు బయట నుంచి వచ్చినవారు- రోహింగ్యాలు కావచ్చు, మరొకరు కావచ్చు. వాళ్ల ఆడపిల్లల్ని, వేధించవచ్చు అన్నారు. ప్రస్తుతానికి ప్యారిస్‌లో, జపాన్‌లో, ఇంగ్లాండ్‌లో జరుగుతున్నదదే. రెండోది- కొన్ని ముస్లిం దేశాల్లో ముఖ్యంగా అరేబియన్ దేశాలు సంస్కరణలు తీసుకొస్తున్నాయి. ఇఫ్తార్ విందులు రద్దు చేశారు. కొన్ని పాత సంప్రదాయాలు విడిచిపెడుతున్నారు. ఈ విషయాలు ఇక్కడ సామాన్య ముస్లింలకు లేకపోతే ముస్లిం స్త్రీలకి చేరుతున్నాయా?**

నేను ముస్లింల గురించి మాట్లాడుతున్నాను. వారు బాధల్లో ఉన్నారు. అయినా మన వాళ్లు చాలా ఆప్యాయంగా తీసుకున్నారు నన్ను. ఏరోజు కూడా ఈవిడ హోమాలు, పూజలు చేస్తూ ముస్లింల మీద జాలిగా మాట్లాడుతుందేమి అని అనలేదు. హైందవుడి మనసే అలాంటిది. అక్బరుద్దీన్ చిటికేసి, పంద్రా మినట్, 130 కోట్లకి సమాధానం చెబుతానన్నాడు, నిజమే. అయితే ఇలాంటి ధోరణికి కూడా చేతులు కట్టుకుని కూచుంటామా! ఇపుడు చూపిద్దాం మనమేంటో, నా ఎంట్రీయే అందుకు. 'నా' అంటున్నాను. ఇక్కడ మాధవీలత ఒక వ్యక్తి కాదు. హైందవుల శక్తి. ఆ 15 నిమిషాలు చిటికెలు వేసిన వాడి సంగతి చూపిస్తా, వాళ్లన్న సంగతి చూపిస్తా.

**ఇప్పుడు కూడా పాతబస్తీ మీదే అరబ్బులు మీరు చెప్పిన ఈ దొంగ వివాహాలు ఆగలేదని అంటారు. దీనికి ఎక్కడ అంతం?**

370 అధికరణం రద్దు కాకముందు కశ్మీర్‌కు వెళ్లాలంటే భయం. ఈ అధికరణం తీసేశాక ఎంత మార్పు! అన్నిచోట్ల విధి విధానమొకటే. పాతబస్తీకి ఎవ్వరూ వెళ్లరు, ఎందుకని, భయం! వీధులు చిన్నగా



**దొంగ ఓట్లు పెద్ద సమస్య కదా!**

రెండు ఫత్వాలు నా దృష్టికి వచ్చాయి. ఒకటి గో మాంసం తినకూడదని చెబుతోంది. ఈ విషయం నమ్ముతారా? దాని హిందీ, ఉర్దూ అనువాదం జరిగింది. రెండవది దొంగఓట్లు వెయ్యరాదు. ఇది ఇస్లాంకు విరుద్ధం. ఫత్వా ఇచ్చేవాడు ఫత్వా ఇచ్చేసిందు. ఇవి విస్తరించకుండా దాచిపెట్టి వ్యాపారాలు చేసుకుంటున్నారు. ఈ రోజు నేనంటూ ఒక వ్యక్తిని నిర్భయంగా అన్నింటికి తెగించి బయటకు వచ్చాను కాబట్టి ఈ మాట వింటున్నారు మీరు. ఇది ముస్లింలే పంపించారు నాకు. మనకు తెలియని చాలా పెద్ద ప్రపంచం ఉందక్కడ. మనం, వాళ్లు ఎంతగా కొట్లాడుకుంటే ఈ దుర్మార్గుల పాలన అంత బాగా జరుగుతుంది. ఈ ధోరణిని నాశనం చేయడానికి వచ్చాం. చేసి తీరతాం.

ఎవరెవరినో పట్టుకొస్తారు, వాళ్లు అడ్డమైన పనులు చేస్తూ, దేశద్రోహానికి పాల్పడతారు. వాళ్లని పోషించేది పెద్ద పెద్ద ఎంఐఎం ప్రముఖులే. ఇదంతా ఒక సామాన్య హిందువు వినేటప్పుడు ముస్లిం పేరే వినిపిస్తుంది. ఈ రాజకీయాలు ఓటు బ్యాంకు కోసం. అతను బారిస్టర్, లండన్‌లో చదివాడు. అటు లండన్ నీతి, ఇక్కడ రజాకార్ రీతి రెండు కలియగలిపి, శుభ్రంగా 40 ఏళ్ల నుంచి రాజ్యమేలుతున్నాడు. సీఏఏతో ముస్లింలకు కించిత్తు కూడా నష్టం జరగదు. ఈ సంగతి చదువుకున్న హిందువులు, ముస్లింలు సాధారణ ముస్లింలకు చెప్పాలి. సీఏఏతో మోదీగారు చెపుతున్నది ఒకటే. ఈ దేశ మైనారిటీలు, ముస్లింలు మీ హక్కులు మీకు చాలా ఉన్నాయి. వాటిని మీరే అనుభవించాలంటే బయట దేశాలు తరిమేసిన ముస్లింలను తీసుకరావడానికి ఇక్కడివాళ్లు చేస్తున్న ప్రయత్నాలు అడ్డుకోవాలి. వాళ్లు రావడంవల్ల మూడు నష్టాలు. మీకున్న తిండి, గుడ్డ, బట్టలు, విద్య, వైద్యం

ఎలా చేరుతాయి? వాళ్లకు చదువు సంధ్యా లేదు. అసలు పాతబస్తీకి వచ్చి చూడండి. ఒక తమాష చెబుతాను, అడిగారు కాబట్టి. 7,8 ఏళ్లుగా ముస్లిం స్త్రీలతో పనిచేస్తున్నాను. వాళ్లు మాకు ఉద్యోగం ఇప్పిస్తావా అని అడుగుతారు. రిసెప్షనిస్టు, మరొకటి ఏదో ఒకటి ఇప్పించమంటారు. ఏం చదువుకున్నావమ్మా అని అడిగితే 10వ తరగతి ఫెయిలయ్యానంటారు. అంతేనా అంటే, మావాళ్లయితే 5వ తరగతి వరకే చదివారు అంటారు. ఇది పరిస్థితి. ఏ రోజైతే వాళ్లు చదువుకుంటారో, బయటి ప్రపంచంలో కాళ్లు పెడుతారో వాళ్లు ఆలోచించడం మొదలుపెడతారు. అందుకే చదువనివ్వరు, ఎదగనివ్వరు. మతం పేరుతో వాళ్లను హింస పెడతారు.

**ముస్లిలంతా ఒకటే అని అనలేం. కొందరితో ఆ వర్గానికి చెడ్డ పేరు వస్తున్నది. దీనిని మీరు ఎలా చూస్తున్నారు? ఎలా నెట్టుకొస్తున్నారు?**

ఉంటాయి. సెక్యూరిటీ ఉండదు. ఎలక్ట్రికల్ పోల్స్ పేపరు మీద ఉంటాయి, వీధుల్లో ఉండవు. బల్బులు పేపరు మీద వెలుగుతుంటాయి, వీధులలో వెలగవు. నాలాలు క్లీన్ అయినట్లు పేపర్ల మీద ఉంటాయిగానీ, కీన్ అవ్వవు. చక్కటి రోడ్లు పేపర్లమీద ఉంటాయి గానీ, నిజంగా ఉండవు. ఇలా ఎవ్వరూ అటువైపు పోకుండా భయం సృష్టించారు. ఎప్పుడైతే ఏకాకిగా మారిందో ఇక ఇష్టారాజ్యం. అత్యాచారాలు పెరిగిపోయాయి. ఏమి చేయాలి? అక్కడి నుంచి ఉస్మానియా ఆసుపత్రి తీసేశారు, యునాని ఎత్తిపారేశారు. ఆయుర్వేదం ఎత్తిపారేశారు. హైకోర్టును తీసి పారేస్తున్నారు. స్పోర్ట్స్ రెండు గ్రౌండ్స్‌ను ఎత్తిపారేశారు. దౌర్భాగ్యం.. విద్య, వైద్యం తీసేశారు, న్యాయం తీసేశారు. అర్థం ఏమిటి, మాకది అక్కరలేదు. అన్యాయం పెరగక ఏమవుతుందండి! మొదట ధర్మబద్ధంగా ఏ యుద్ధంతోనో కైవసం చేసుకుని, దడదడ మార్పులు తేవాలి.

**ఒకటైతే ఉంది, ముస్లింలు, స్త్రీలు, పురుషులు కూడా, వాళ్లు మిగతా ప్రపంచాన్ని తెలుసుకోలేక పోడానికి కొన్ని కారణాలు ఉన్నాయి. కొందరికి అన్నీ తెలుసు, ప్రపంచ పరిస్థితులు తెలుసు, చరిత్ర తెలుసు, ఇస్లాం భారతదేశానికి వచ్చి ఏం చేసిందో తెలుసు. అయినప్పటికీ మేల్కొనవలసిన హిందువులు మేల్కోవటం లేదు. దాని గురించి ఏం చెబుదాం?**

కాంగ్రెస్‌పార్టీ ఇదివరకు ఇదే ఎమ్ఐఎమ్‌తో చేతులు కలిపింది. అప్పుడు తెలియదా? వీళ్లు రజాకార్లు, మన స్త్రీలను హింస పెట్టారు, మాన భంగాలు చేశారు. దళితులను తొక్కేశారు. రైతులను నాశనం చేశారు. ఎంత స్వార్థ రాజకీయాలండి! వాళ్లు పోషిస్తేనే కదండి వీళ్లు పెరిగారు.

**వీళ్లను అదుపు చేయడానికి ఎంతమంది మోదీలు రావాలి?**

ఒక మోదీగారికి మాలాంటి వెయ్యి మంది తయారవుతే సరిపోతుంది. మేము ఐక్యమవుతాం. అలాగే ధర్మం అనేది ఉంది. 2023లో ఏమైంది? టిఆర్ఎస్‌ని బీఆర్ఎస్ చేశారు. అక్కడ నుంచి గరాజ్ వెళ్లిపోయారు. పైగా యజ్ఞాలు చేస్తారు. ఎందుకు చేస్తారో వాళ్లకే తెలియాలి. ఇంత చేసి కూడా విజయాన్ని సాధించలేక పోయారంటే అర్థం– అధర్మపాలన రాణించదు. మన అనుకొంటూ దుర్మార్గులను పోషించలేము. కచ్చితంగా చెప్పగలను. 40 ఏళ్ల చరిత్రలో ఒక స్త్రీ నిలబడింది ఈరోజు. శక్తిగా మారుతుంది. ఆ శక్తిని ఏమైనా అనండి, రాముడు, కృష్ణుడు, అమ్మవారు, పరమేశ్వరుడు అనండి. పేరు ఏదైనా కావచ్చు, కాలం అలాంటి వారిని శిక్షించక మానదు.

**ఎంపీగా మీరు ఏం చేయబోతున్నారు?**

పెద్ద జాబితాయే ఉంది. కానీ ప్రప్రథమంగా రెండు చేయబోతున్నాను. హైందవ దేవాలయాల పునరుద్ధరణ, సంరక్షణ. ముస్లిం స్త్రీలకు అండ. కరసేవకులు, అత్యవసర పరిస్థితిలో జైలుకు వెళ్లినవారికి పెన్షన్‌లు దొరకలేదు. ప్రధానిగారికి చెప్పి వీరికి ఏదైనా చెయ్యాలని తపన నాకు. మూడు– పిల్లలందరికీ చక్కటి పాఠశాలలు. నాకు ప్రభుత్వ పాఠశాలలంటే ఇష్టం. ప్రైవేటు స్కూల్స్‌ని సపోర్టు చేసే వ్యక్తిని కాదు. పాతబస్తీకున్న అదృష్టమేమిటంటే అక్కడ టూరిజం ఉంది. వాళ్లు వాడుకోవడం లేదు సరిగ్గా. చార్మినార్, గోల్కొండ, జగదంబ గుడి– వెయ్యి సంవత్సరాలది. సీతారాంబాగ్‌లో అంత పెద్ద దేవాలయం. చూసుకుంటూ పోతే చోళులు, మౌర్యులు కట్టిన గుళ్లున్నాయి. సోమనాథ్ దేవాలయం ఉంది. చాలా పురాతనమైనది. కాశీబుగ్గ దేవాలయం. టెంపుల్ టూరిజంను పెంచాలి. బతుకమ్మ పండుగను వీళ్లు రాష్ట్ర పండుగని అని వాడుకున్నారు. బతుకమ్మకు పూర్వం వంద కొలనులుండేవి అక్కడ. వాటిని పునరుద్ధరించాలి.

ఉత్తర భారతదేశం, రాజస్తాన్‌లో బావులంత అందంగా తీర్చిదిద్దితే, ఇన్ని బావులు పెట్టుకొని మనం చేయకపోవడమేమిటి? కళలు. లోకల్ ఫోక్ ఉన్నాయి. వాటిని బయట పెట్టాలి. నాకు లలితకళలు, డ్యాన్స్ అంటే ఇష్టం. డాన్స్ మ్యూజిక్ కాలేజీ పెట్టాలి. త్యాగరాయ గానసభకు నా చిన్నతనంలో వెళ్లేదాన్ని. చాలా బాగుండేది. ఫైనార్ట్స్ ఉండేచోటు. చాలామంది, పెద్ద పెద్ద ప్రముఖులు ఈ ప్రాజెక్టు కోసం పనిచేయడానికి ఇంట్రస్ట్ చూపుతున్నారు. సంవత్సరానికి 3 లక్షల ఉద్యోగాలు ఐటి ఇండ్రస్టీలో భర్తీ అవుతాయి. అందులో 40 శాతం, లక్షా 20 వేల ఉద్యోగాలు హైదరాబాద్ నుంచి భర్తీ అవుతాయి. అందులో కనీసం ఒక శాతం కూడా హైదరాబాద్ లోక్‌సభ నుంచి భర్తీ కావు. వినడానికి వింతగానే ఉంటుంది. సాఫ్ట్‌వేర్ ఇండస్ట్రీ వాళ్లందరు నెలకు 10వేల కోట్లు ఖర్చు పెడ్తారు. అందులో కేవలం 5 శాతం ఖర్చు పెడితే హైదరాబాద్‌నే మార్చవచ్చు. ఎందుకంటే చాలా స్ట్రెస్‌ఫుల్ జాబ్ కదా! ఐటి వాళ్లు సరదాగా కాలక్షేపం చేయాలంటే హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాలలో హైదరాబాద్ లోక్‌సభ నియోజక వర్గంలో తప్ప ఎక్కడ చారిత్రక ప్రదేశాలు ఉన్నాయి? మనసుంటే ఇదంతా చేయవచ్చు. కరెక్టుగా 5 ఏళ్లల్లో, జూబ్లీహిల్స్‌ను మించి అంత అద్భుతంగా తయారు చేసే అవకాశం ఉంది. ★



**తిరుపతి:** తిరుపతి నగరంలో శ్రీ మాత బాలికల ఆవాసం ప్రథమ వార్షికోత్సవం మార్చి 17న జరిగింది. ఆంధ్రప్రదేశ్‌లో తొలి బాలికల ఆవాసాన్ని 22 ఆగష్టున 2022 న ప్రారంభించారు. ఈ వార్షికోత్సవ కార్యక్రమానికి సభాధ్యక్షులుగా డా. మార్త భాస్కర్‌రావు, ముఖ్య అతిథిగా ఇండియన్ బ్యాంకు చీఫ్ మేనేజర్ లలిత, ఆశీఃప్రసంగం శ్రీశ్రీశ్రీస్వామిని పవిత్రానందసరస్వతి చేయగా, ఆంధ్రప్రదేశ్ సహ ప్రాంత సేవ ప్రముఖ్ మనోహర్ ప్రధానవక్తగా పాల్గొన్నారు. ఆవాస కార్యదర్శి వెంకటచలం, ఆవాస కమిటీ, విభాగ్ ప్రచార ప్రముఖ్ మహేష్, నగరంలోని మాతృమూర్తులు, కుటుంబాలతో పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





**ఇందూర్:** ఇతిహాస సంకలన సమితి ఆధ్వర్యంలో ఇందూరు నగరంలోని న్యూ అంబేద్కర్ ఆడిటోరియంలో మార్చి 17న జరిగిన పిఎస్ఎం లక్ష్మి రచించిన 'చరిత్రకు ఎర్ర తెగులు' పుస్తకావిష్కరణ సభలో డా॥ వడ్డి విజయసారథి, శ్రీరాంపల్లి మల్లికార్జున్, డా॥సారంగపాణి, కందకుర్తి యాదవరావు.





**విజయవాడ :** ఆర్ఎస్ఎస్ ఆధ్వర్యంలో స్వామి దయానంద సరస్వతి ద్వి శతజయంతి ఉత్సవ సభ మార్చి 13న విజయవాడలో జరిగింది. ముఖ్యఅతిథిగా ఆర్యసమాజం, విజయవాడ అధ్యక్షులు పాకూరి రాధాకృష్ణ, విశిష్టఅతిథి శ్రీరామ్ ఇంగ్లీష్ మీడియం స్కూల్ కరస్పాండెంట్ సురేష్, వక్తగా ఆంధ్రప్రదేశ్ ఆర్ఎస్ఎస్ కార్యకారిణి సదస్యులు వోలేటి సత్యనారాయణ పాల్గొన్నారు.





# అది విశ్వకావ్యం

వాల్మీకి రామాయణం ఆసియాలోనే కాదు, కొన్ని సుదూర దేశాలలో కూడా ప్రసిద్ధకావ్యమే. ఆ మహాకావ్యం మానవీయ విలువలను, కుటుంబ విలువలను ప్రబంధించేది మాత్రమే కాదు. ఆధ్యాత్మిక ప్రబోధం మాత్రమే కాదు. అందులో పలు శాస్త్ర జ్ఞాన అంశాలు కూడా ఉన్నాయి.

తులసీ మానస్ ప్రతిష్ఠాన్ నిర్వహించిన ఈ కార్యక్రమంలో దేశ విదేశాల నుంచి దాదాపు వందమంది పండితులు, పరిశోధకులు పాల్గొన్నారు. యాభయ్ మంది పరిశోధక పత్రాలు సమర్పించారు. రామకావ్య విశిష్టత, విస్తృతి గురించి ఈ పత్రాలు అనేక అంశాలను వెలుగులోకి తెచ్చాయి. రామాయణ మహా కావ్యం మీద మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో ఏర్పాటు చేసిన రెండు రోజుల అంతర్జాతీయ గోష్ఠి మార్చి 10న ముగిసింది. మానస్ భవన్‌లో జరిగిన ఈ గోష్ఠికి నలభయ్ మంది పండితులు హాజరై పత్రాలు సమర్పించారు. కేంద్ర మాజీ మంత్రి సురేశ్ పచౌరి ముగింపు సమావేశంలో ప్రసంగించారు.

రామాయణం ప్రపంచమంతా వ్యాపించి ఉంది. దక్షిణ ఆసియాలోని ప్రతి దేశంలోను ఆ కావ్యం ఏదో ఒక రూపంలో ఉనికిలో ఉంది. చైనాలో మూడు రకాల రామాయణాలు కనిపిస్తాయి. ఇందులో రెండు వాల్మీకి రామాయణానికి అనువాదాలే. మరొకటి 'లంకా సిప్ హెూ' పేరుతో దాయి భాషలో ఉంది. అంటే అర్థం–దర్శనం. ఇది 14 శతాబ్దానికి చెందిన రాతప్రతి. చైనా రామాయణంలోను రాములవారు ఉన్నారు. కానీ ఆయన పేరు అందులో బోధిసత్వుడు. చైనా రామాయణ కావ్యంలో బౌద్ధం ప్రభావం విశేషంగా కనిపిస్తుంది. మన రామాయణంలో రాములవారు విశ్వామిత్రుని వెంట సీతా స్వయంవరానికి వెళతారు. చైనా వారు మాత్రం ఒక పేద బౌద్ధ భిక్షువు రూపంలో రాముడు ఆ స్వయం వరానికి వెళ్లినట్టు రాసుకున్నారు. వాల్మీకంలో

## విజ్ఞాన భాండాగారం రామాయణం

భారతీయ సంప్రదాయం సనాతనం, నవీనం. ఆ సంప్రదాయం ఎప్పుడూ విజ్ఞానం, శాస్త్రీయ విజ్ఞానం గురించి నొక్కి చెబుతూనే ఉంది అన్నారు మధ్యప్రదేశ్ రాజధాని భోపాల్‌లో ఈ జనవరి 31న జరిగిన అంతర్జాతీయ సదస్సులో పాల్గొన్న వక్తలు. భోపాల్‌లోని రవీంద్రనాథ్ టాగోర్ విశ్వ విద్యాలయం లోనూ సంస్కృత భాషాభివృద్ధి కేంద్రం, ప్రాచ్య భాషల విభాగం, భారతీయ విజ్ఞాన సము పార్జన సంప్రదాయల అధ్యయన కేంద్రం కలిసి నిర్వహించిన అపురూప గోష్ఠిలో ఈ మాటలు వినిపించాయి. 'రామాయణంలో విజ్ఞానం, శాస్త్రీయ విజ్ఞానం' అన్న అంశం మీద ఒక్కరోజు సదస్సు జరిగింది.

'రామచంద్రుడు సర్వాంతర్యామి. ఆయన మహాయోగి. ప్రతి కణంలోను కనిపిస్తాడు. గుణనీతుడు, మహానుభావుడు. ఆద్యంత రహితుడు. రామాయణం, రామచరిత్ మానస్ రెండూ కూడా శాస్త్ర విజ్ఞానకోశాలు. యువతరం వీటిని లోతుగా అధ్యయనం చేయాలి' అన్నారు మధ్యప్రదేశ్ ప్రభుత్వ అదనపు ప్రధాన కార్యదర్శి మనోజ్ శ్రీవాస్తవ. మన ఆర్ష వాఙ్మయం చదివినా, మన దేవీదేవతల గురించి అధ్యయనం చేసినా విజ్ఞానశాస్త్రానికి మన పూర్వీకులు ఎంత గౌరవించారో తెలుస్తుందని శ్రీవాస్తవ సదస్సులో అన్నారు. విజ్ఞానాన్ని మనం సదా ఆదరిస్తూనే ఉన్నామని ఆయన గుర్తు చేశారు. మనం సనాతన ధర్మాన్ని అర్థం చేసుకునే శక్తిని కోల్పోయామని అందులో శాస్త్రవిజ్ఞానం ఎంతో నిక్షిప్తమై ఉందని రవీంద్రనాథ్ టాగోర్ విశ్వవిద్యాలయం వైస్‌చాన్సలర్ రజనీకాంత్ చెప్పారు. ★






వరప్రసాదంగా వచ్చిన పరమాన్నాన్ని కౌసల్య స్వీకరించి నందువల్ల రాముడు జన్మించాడని ఉంటుంది. చైనా రామాయణంలో కౌసల్య మహిమ గలిగిన అరటిపండు తిని గర్భం దాలుస్తుంది. కానీ ఎందుకో చైనా రామాయణం రాముడి వనవాసాన్ని 12 సంవత్సరాలకు తగ్గించింది. వాల్మీకంలో 14 ఏళ్లు సీతారామ లక్ష్మణులు వనవాసం చేస్తారు. వాల్మీకానికి విరుద్ధంగా మేఘనాథుడిని రాముడు, కుంభకర్ణుడిని లక్ష్మణుడు సంహరిస్తారు. రావణ వధ మాత్రం రాములవారి చేతిలోనే జరిగింది. అదికూడా శరసంధానంతోనే. ఈ అంశాలతో కూడిన పత్రాన్ని సిక్కిం విశ్వవిద్యాలయం నుంచి వచ్చిన పండితుడు ఇర్ఫాన్ అహ్మద్ సమర్పించారు.

రామరావణ యుద్ధంలో డ్రోన్‌లు, విమానాలు ఉపయోగించారని చెప్పడానికి దాఖలాలు ఉన్నాయని అన్నారు విశ్రాంత ఎయిర్ వైస్ మార్షల్ ప్రమోద్ శ్రీవాస్తవ. ఆయన భారత వైమానిక దళంలో 38 సంవత్సరాలు పనిచేశారు. తన ఉద్యోగ అనుభవాన్ని బట్టి ఈ విషయాలు చెబుతున్నానని అన్నారు. రామచరిత మానస్‌లో వర్ణించిన యుద్ధ ఘట్టాల ప్రకారం ఆనాడు డ్రోన్లు, విమానాలు, ప్రస్తుతం ఉన్న ఎలక్ట్రానిక్ వస్తువుల వంటివి వినియోగించారని ఆయన అన్నారు. ట్యాంకులు కూడా వినియోగించా రని చెప్పవచ్చునని ఆయన అంటారు. రావణుడు నడుస్తుంటే భూమి అదిరిందని కావ్యంలో చెబుతారు. ట్యాంక్ కదిలినా భూమి అదురుతుందని ఆయన చెప్పారు. గాలిలో బలమైన తరంగాలు వచ్చినట్టు రాశారనీ, హెలికాప్టర్ వంటి వాహనం కదిలినప్పుడు అలాంటి పెనుగాలులు వస్తాయని శ్రీవాస్తవ చెప్పారు.

'రాముడు, రామాయణం, ఇండోనేషియా' అనే అంశం మీద అక్కడి నుంచి వచ్చిన ఇంజనీర్ అజిత్ సింగ్ చౌహాన్ పత్రం సమర్పించారు. ఇండోనేషియా ఒక ముస్లిం దేశం. అయినా తన పరిశోధనలో అనేక వాస్తవాలు తెలుసుకున్నానని ఆయన చెప్పారు. రామాయణం ఆధారంగా అక్కడ అనేక రంగస్థల ప్రదర్శనలు ఇస్తారు. అందులో నటించే వారంతా ముస్లింలే. బాలీలోని దేవాలయాలలో నిత్యం ఇలాంటి రంగస్థల ప్రదర్శనలు ఉంటాయి. ఇండోనేషియా వారు రాముడిని దైవంగా కంటే మహావీరునిగా భావిస్తారు. ఆదర్శప్రాయమైన పాలకునిగా చూస్తారు.

12వ శతాబ్దానికే రాముడు, ఆయన వారసత్వం ఆగ్నేయ ఆసియాకు, అలాగే కంబోడియా వాసులకు తెలుసునని, అందుకు గొప్ప రుజువు అంగ్‌కోర్ వాట్ దేవాలయమేనని పుణే పరిశోధకుడు డాక్టర్ ఉజ్వల్ పర్సులా తన పత్రంలో పేర్కొన్నారు. అంగకోర్ వాట్ ఆలయంలో ఒకచోట 500 మీటర్ల పరిధిలోని ఎనిమిది కానులలో రామాయణ ఘట్టాలు చిత్రించి ఉన్నాయని పర్సులా చెప్పారు. ఇండోనేషియా రామాయణానికీ, వాల్మీకి రామాయణానికీ మధ్య కొన్ని తేడాలు ఉన్నాయి. క్రీస్తుశకం 1వ శతాబ్దం నుంచి 14వ శతాబ్దం వరకు కంబోడియాలోని ప్రతి ఇంటా రామాయణ పఠనం జరిగిందనడానికి ఆధారాలు ఉన్నాయని డాక్టర్ పర్సులా తన పత్రంలో వెల్లడించారు.

**- జాగృతి డెస్క్**



నచీన్ గ్రామం

# అతి పురాతన ఆలయ ఆనవాళ్లు

అన్వేషించే కొద్దీ వెలికి వస్తుంది భారతీయ గత వైభవం. కట్నీ జాతీయ రహదారికి 500 మీటర్ల దూరంలోనే పొలాల మధ్య కొద్దికాలంగా తవ్వకాలు జరుగుతున్నాయి. ఆ తవ్వకాల పని చేస్తున్నది భారత పురావస్తు శాఖ. నచీన్ అనే ఆ చిన్న గ్రామం త్వరలోనే దేశం దృష్టిలో పడుతుంది కూడా. అక్కడి ఒక దిబ్బను పొరలు పొరలుగా తవ్వకుంటూ వెళితే కొన్ని అవశేషాలు బయటపడుతున్నాయి. అక్కడ అసలు భారతదేశంలోనే అత్యంత పురాతనమైనది అని చెప్పదగిన ఆలయం ఉండవచ్చునని పురావస్తు శాస్త్రవేత్తల అంచనా. ఇప్పుడు తవ్వకాలు జరుగుతున్న నచీన్ గ్రామానికి కాస్త అవతలే గుప్తుల కాలం నాటి పార్వతీమాత ఆలయం, ఈ ఆలయానికి సమీపంలోనే చౌముఖి అమ్మవారి ఆలయం కూడా ఉన్నాయి. పైగా ఈ మూడు ప్రాంతాలు కూడా ప్రపంచ ప్రఖ్యాత ఖజురాహో ఆలయానికి వంద కిలోమీటర్ల దూరంలోనే ఉన్నాయి.

'ఇక్కడ భారతదేశంలోనే అత్యంత పురాతనకాలంలో నిర్మించిన ఆలయం కోసం తవ్వకాలు సాగిస్తున్నా'మని ఆ బృందానికి నాయకత్వం వహిస్తున్న శివకాంత్ బాజ్‌పేయి చెప్పారు. ప్రస్తుతం భూమి పొరలలో కప్పడిపోయిన ఆలయం కూడా గుప్తుల యుగానికి కాస్త ముందు కాలానిది కావచ్చునని తాము భావిస్తున్నామని బాజ్‌పేయి వెల్లడించారు. ఈ ప్రాంతం ప్రాధాన్యం బట్టి చాలా జాగ్రత్తగా నిశితంగా తవ్వకాలు జరుపుతున్నట్టు కూడా ఆయన చెప్పారు.

నిజానికి నచీన్ గ్రామం మీద 19వ శతాబ్దం నుంచే పురావస్తు శాస్త్రవేత్తల దృష్టి ఉంది. అక్కడ తవ్వకాలు జరిపితే గొప్ప నాగరికత అవశేషాలు బయటపడడం తథ్యమన్న నమ్మకం కూడా ఆనాటి నుంచే ఉంది. ఆ కాలంలో అలెగ్జాండర్ కన్నింగ్‌హామ్ అక్కడ తవ్వకాలు జరిపించాడు. ఎందుకంటే అక్కడ ఉన్న పార్వతి మాత ఆలయాన్ని బట్టి చుట్టుపక్కల కూడా సాంస్కృతికను తెలియచెప్పే కట్టడాలు ఉంటాయని వారు విశ్వసించారు.



తవ్వకాలు జరుగుతున్న చోటు

# దీదీ పడిపోయారా? పడేశారా?




తృణమూల్ కాంగ్రెస్ నాయకురాలు, పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ పడిపోయా రనీ, నుదురుకు తీవ్ర గాయమైందని మార్చి 14న ఒక్కసారిగా టీవీలు ఘోషించాయి. ముక్కుకు కూడా గాయమైంది. ఆ ప్రమాదం కలకత్తా నగరంలోని కాళీఘాట్‌లోని ఆమె ఇంటిలోనే జరిగింది. కాబట్టి సరిపోయింది. మరెక్కడయినా అయితే మరొకలా ఉండేదే! అయితే చికిత్స కోసం మమతాను చేర్చిన ఎస్ఎస్‌కేఎం ఆసుపత్రి డైరెక్టర్ మణిమయ బందోపాధ్యాయ మార్చి 15న కాస్త విస్మయకరమైన సమాచారమే జాతి ఎదుట ఉంచారు. అదేమిటంటే, ఆ గాయం ఎవరో వెనక నుంచి తోసివేయడం వల్ల పడిపోయినందు వల్ల అయింది అని. అదే ఆసుపత్రిలో ఉడ్‌బర్న్ వార్డ్‌లో మమతను చేర్చారు. కాళీఘాట్‌లోని మమత నివాసానికి కొద్దిదూరంలోనే ఉన్న గరియాత్ అనేచోట సాయంత్రం దివంగత టీఎంసీ నాయకుడు సుబ్రతా ముఖర్జీ విగ్రహావిష్కరణకు వెళ్లి వచ్చిన వెంటనే మమత ప్రమాదానికి గురయ్యారు.

నుదురు మీద మూడు, ముక్కుకు ఒకటి కుట్లు పడ్డాయి. సీటీ స్కానింగ్, ఎంఆర్ఐ వంటి పరీక్షలు చేసిన తరువాత రాత్రి ఇంటికి పంపేశారు. ఆమె ప్రమాదవశాత్తు పడిపోయారా? లేకపోతే బీపీ పెరిగినందువల్ల తూలిపడ్డారా? అనే విషయం తెలుసుకుంటామని వైద్యాధికారి ఒకరు చెప్పారు. అయితే ఆసుపత్రి డైరెక్టర్ మాత్రం తన మాట మీదే ఉన్నారు. ఎవరో గెంటితేనే అలాంటి గాయమవు తుందని ఆయన వైద్యరంగ అనుభవంతో చెప్పారు. అన్ని పరీక్షలు చేశాక అబ్జర్వేషన్ కోసం కొంత సమయం ఆసుపత్రిలో ఉండవలసిందిగా సలహా ఇచ్చినా మమతా ఇంటికి వెళ్లిపోవడానికే మొగ్గు చూపారు. అన్నట్టు మమతా బెనర్జీ వదినగారు కజారి బెనర్జీ కూడా తోసివేత సిద్ధాంతాన్నే నమ్ము తున్నారు. ఆమె ఎవరో గెంటడంతోనే పడిపోయా రంటున్నారు కజారి. ఎవరో ఢీకొనడం లేదా తోయడం వల్లనే ఆమె పడ్డారని అంటున్నారు కూడా. మమతా బెనర్జీ త్వరగా కోలుకోవాలని ప్రధాని తన ఎక్స్ ఖాతాలో ట్వీట్ చేశారు. బెంగాలీలల దివ్య ఆశీస్సులతో మమత క్షేమంగా ఉన్నారని టీఎంసీ ప్రధాన కార్యదర్శి మమత సమీప బంధువు అభిషేక్ అన్నారు. ఆయన కారులోనే మమతను ఆసుపత్రికి తీసుకువెళ్లారు. అయితే మమతను ఎవరూ వెనక నుంచి గెంటలేదని పార్టీ వర్గాలు తరువాత వివరణ ఇచ్చాయి. ★

# అక్క మీద తమ్ముడి

పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ అధికారానికి చిక్కులు మొదలై చాలా కాలమే అయింది. ఇప్పుడు ఆ చిక్కులు పార్టీలోకి విస్త రించాయి. ఆమె ముఖ్యమంత్రి. ఆమె హోంమంత్రి. ఆమె పార్టీ అధ్యక్షురాలు. కాబట్టి కాక గట్టిగానే ఉంది. అందుకు నిదర్శనం నా ఆఖరి తమ్ముడు స్వప్న బెనర్జీ అనే బబూన్ బెనర్జీ నేను తెగతెంపులు చేసేసుకున్నాను అని ఆమె మార్చి 13న ప్రకటించారు. అయితే మిగతా సోదరులతో మాత్రం సంబంధాలు యథాతథం గానే ఉంటాయట. అన్నట్టు తాను కుటుంబ పాలనకు ఎలాగూ బద్ధ వ్యతిరేకినేనని పనిలో పనిగా ఈ సందర్భంలో గుర్తు చేశారామె. మమత ఇంటిపోరు హౌరా లోక్‌సభ స్థానం టికెట్ దగ్గర మొదలయింది. అక్కడ నుంచి రెండుసార్లు ప్రాతినిధ్యం వహించిన ప్రసూన్ బెనర్జీకే ఈసారి కూడా మమత టికెట్ అనుగ్రహించారు. అదే స్థానాన్ని దీదీ చిన్నతమ్ముడు బబూన్ ఆశిస్తున్నాడు. ప్రసూన్‌కి టికెట్ కేటాయించడంతో చిన్నతమ్ముడు తాను ఇండిపెండెంట్‌గా పోటీకి దిగుతున్నానని హెచ్చరిక జారీ చేశాడు. దీనితో దీదీకి అరికాలి మంట నెత్తికెక్కింది. ఇవాల్టి నుంచి వాడితో నాకు సంబంధం లేదు. నేను మాత్రమే కాదు, మిగిలిన నా కుటుంబ సభ్యులు కూడా అతడితో తెగతెంపులు చేసేసుకున్నారు అని విలేకరుల

# మొదటి శ్రీరామనవమి కోసం



అయోధ్యలో బాలక్‌రామ్ ప్రాణప్రతిష్ఠ జరిగిన తరువాత జరిగే తొలి శ్రీరామనవమి వేడుకలు ఎలా ఉంటాయో ఊహించడం కష్టం కాదు. నవమి సందర్భంగా జరిగే వేడుకలకు అయోధ్య పుణ్యక్షేత్రానికి 35 నుంచి 40 లక్షల మంది హాజరవుతారని అంచనా. కాబట్టి ఎంత పెద్ద సంఖ్యలో భక్తులు వచ్చినా ఎవరికీ అసౌకర్యం కలగకుండా ఉండేందుకు ఎలాంటి చర్యలు తీసుకోవాలో ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ నుంచి అప్పుడే తీర్థక్షేత్ర ట్రస్ట్‌కు కొన్ని మార్గదర్శకాలు అందాయి. ఆ మేరకు నవమి ఉత్సవాలలో 24 గంటలు స్వామి వారి దర్శనం ఉంటుంది. ఏప్రిల్ 16,17,18 తేదీలలో గర్భాలయం 24 గంటలు భక్తుల దర్శనార్థం తెరిచే ఉంటుందని జిల్లా కలెక్టర్ నితీశ్ కుమార్ ప్రకటించారు. అష్టమి, నవమి, దశమి తిథులలో భక్తుల తాకిడి ఎక్కువ ఉంటుంది. ఇందుకు తగ్గట్టుగానే పోలీసు బలగాలను కూడా సిద్ధం చేస్తున్నారు. ఎండలను దృష్టిలో ఉంచుకుని డేరాలు, మంచినీటి సౌకర్యం కూడా కల్పిస్తున్నారు. ప్రస్తుతం కూడా రోజుకు లక్షన్నర మంది భక్తులు బాలక్‌రామ్‌ను దర్శించుకుంటున్నారు. అంతకంటే ముందు ఏప్రిల్ 9వ తేదీన చైత్ర రామనవమి ఉత్సవాలకి కూడా పెద్ద సంఖ్యలోనే భక్తులు వస్తారు. ★

# 'శక్తి'ని అవమాని

కాంగ్రెస్ ప్రముఖుడు రాహుల్ గాంధీకి వివాదాలు రేపడమంటే చాలా ఇష్టం. ఆ వివాదాలైనా హిందూత్వ మీద ద్వేషపూరిత వ్యాఖ్యలు చేసి వార్తలకి ఎక్కడం ఆయనకి చాలా ప్రీతి. తరువాతి ప్రాధాన్యం బీజేపీకి ఇస్తూ ఉంటాడు. లేదా ప్రధాని మోదీని ఆడిపోసుకుంటాడు. కోర్టులు తలంట వచ్చు. ఎన్నికలలో ప్రజలు ముక్కు పగిలేటట్టు ఓడించ వచ్చు. అయినా ఈ మూర్ఖత్వాన్ని ప్రాణప్రదంగా చూసుకుంటూ ఉంటారు.

ససేమిరా విడువరు. ఆయన ముంబైలో 'హిందూ శక్తి'ని అంతం చేయడమే తన పరమ ధ్యేయమని ప్రకటించి మరొకసారి వివాదంలో పడ్డారు. దీనికి ప్రధాని నరేంద్ర మోదీ జగిత్యాల సభలో దీటుగా సమాధానం ఇచ్చారు. 'ఇండీ కూటమి శక్తికి వ్యతిరేకంగా పోరాడమని మేనిఫెస్టోలో చెబుతోంది. నా వరకు ప్రతి తల్లి,

# తిరుగుబాటు





సమావేశం ఏర్పాటు చేసి మరీ ప్రకటించారు మమత.

కానీ బబూన్‌కి కలకత్తా క్రీడాలోకంలో కీర్తిప్రతిష్ఠలు ఇబ్బడిముబ్బడిగానే ఉన్నాయి. అలాగే హౌరా టికెట్ పొందిన ప్రసూన్‌తో అభిప్రాయ భేదాలు కూడా దండిగానే ఉన్నాయి. ప్రసూన్ ఒకప్పుడు పెద్ద ఫుట్‌బాల్ ఆటగాడే. ఈ ప్రసూన్ అంటే నాకు పరమ అసహ్యం. నేను బహుశా ఇండిపెండెంట్‌గా అక్కడి నుంచే పోటీ చేసే అవకాశం లేకపోలేదు అని బల్లగుద్ది చెప్పాడు బబూన్. ఎందుకో తెలియదు. తాను హౌరా నుంచే పోటీ చేయాలని అనుకుంటు న్నాడు. తన ఓటును కూడా అక్కడే నమోదు చేయించుకున్నాడు.

మమతా బెనర్జీ ఆరుగురు సోదరులలో బబూన్ చివరివాడు. బెంగాల్ ఒలింపిక్ అసోసియేషన్‌కీ, బెంగాల్ హాకీ అసోసియేషన్‌కీ కూడా ఆయన అధ్యక్షుడు. బెంగాల్ బాక్సింగ్ అసోసియేషన్‌కి కార్యదర్శి కూడా ఆయనే. తృణమూల్ కాంగ్రెస్ పార్టీలో క్రీడాకారుల విభాగం ఒకటి ఉన్నదట. దాని నాయకత్వం కూడా బబూనే వహిస్తున్నాడు. ఇన్ని పదవులా? మమతకు ఇదే ప్రశ్న వచ్చి ఉండాలి. అందుకే 'కొందరికి వయసు మీద పడే కొద్దీ కాపీనం పెరిగి పోతూ ఉంటుంది. ప్రతి ఎన్నికలలోను ఇతడితో నాకు పెద్ద సమస్య వచ్చి పడుతోంది. ఇలాంటి అత్యాశాపరులని నేను భరించను' అని తీర్మానించినట్టు కనిపిస్తున్నది. అసలు బబూన్ వ్యవహార సరళి అన్నా కూడా ఆమెకు చిరాకట.

ఇవన్నీ ఎలా ఉన్నా ఒక మాట మాత్రం వెంటనే లోకం మీదకు వచ్చి పడింది. అది–మమతా బెనర్జీ అనుంగు సోదరుడు బబూన్ బెనర్జీ బీజేపీలో చేరడానికి పావులు కదుపుతున్నాడు అని. ఆ మహత్కార్యం జరక్క ముందే వ్యూహాత్మకంగా మమత ఈ ప్రకటన చేసేశారు. దీనితో ఎందుకైనా మంచిదని బబూన్ కూడా కాస్త మెత్తబడ్డాడు. తాను అక్కయ్య (దీదీ) అభిప్రాయాలకు విరుద్ధంగా చిన్న పని కూడా చేయను అంటూ సన్నాయి నొక్కులు ఆరంభించాడు. కానీ బబూన్ ఉదంతం దీదీని కాస్త కదిలించినట్టే ఉంది. తృణమూల్ కాంగ్రెస్ 'ఎక్స్' వెంటనే పెద్ద వివరణ ఇచ్చింది. మమతా బెనర్జీ తన పాత రోజులను ఇప్పటికీ మరచిపోలేదు. తమ కుటుంబం నిర్వహించే పాల బూత్ దగ్గర ఉండడం, అయినవాళ్లంతా మోసగించడం, వాటిన్నిటినీ సహించడం గురించి అందులో గుర్తు చేశారు. అయితే తన కుటుంబం, తన బంధుగణం వాటి నుంచి బాధలు ఇవన్నీ కేవలం ఆమెకే పరిమితమని చెబుతారని కూడా ఎక్స్ వెల్లడించింది. కాబట్టి ఒక గట్టి హెచ్చరిక బబూన్ సోదరుడికి వెళ్లిందనే చెప్పాలి. నువ్వు నా కుటుంబ సభ్యుడివి కాదు అని దీదీ హెచ్చరించింది. బయటి వాళ్లని, అందునా ఇతర పార్టీల వాళ్లని, ఎన్నికల వేళ దీదీ ఎంత ఘోరంగా చూస్తుందో లోకానికి తెలుసు. మరి బబూన్‌కి మమత సొంత తమ్ముడికి తెలియకుండా ఉంటుందా? అందుకేనా ఆ వెనకడుగు? ★

# స్తున్నారు!



చెల్లి, ఆడకూతురు కూడా శక్తులే. వారిని నేను శక్తిరూపిణులుగా పూజిస్తాను. నేను భారతమాత అర్చకుడిని' అన్నారాయన. నేను భారతమాత అర్చకుడిని అయితే, ఇండీ కూటమి మేనిఫెస్టో శక్తి విధ్వంసానికి హామీ ఇస్తున్నదని మోదీ ఘాటుగానే విమర్శించారు. నిజానికి అంత తీవ్ర స్వరంతో ప్రధాని సవాలు విసరడం అరుదు. నారీశక్తి రక్షణకు నేను ప్రాణాలు విడవడానికైనా సిద్ధం అని కూడా అన్నారాయన.

63 రోజుల పాటు సాగిన భారత్ జోడో న్యాయయాత్ర (మణిపూర్ నుంచి ముంబై) ముగింపు కార్యక్రమం ఆదివారం ముంబైలోని శివాజీ పార్క్‌లో జరిగింది. ఇండీ కూటమి సభ్యులు కొంతమంది హాజరయ్యారు. ఆ సభలో రాహుల్ హిందూత్వ చెప్పే శక్తిని విస్పష్టంగా అవమానించారు. 'యథాతథంగా ఆయన మాటలు: 'హిందూయిజంలో ఒక మాట ఉంది శక్తి అని. మనం శక్తికి వ్యతిరేకంగా పోరాడతాం. మోదీ మీద పోరాటం అంటే అది వ్యక్తిగతం కాదు. ఆయన ఒక శక్తి కోసం పని చేస్తారు. ఆ శక్తికి మోదీ ఒక ముసుగు' అన్నారు రాహుల్. తన ఉద్దేశం మతంలోని శక్తి కాదని తరువాత యథా ప్రకారం ప్లేటు ఫిరాయించారు. ఒక టీవీ చానల్ చర్చలో అయితే రాహుల్ గాంధీ హిందూత్వంలో ఒక శక్తి ఉంది అన్నారని ఆరోపిస్తూ చర్చా కార్యక్రమమే జరిగింది.

కాంగ్రెస్ పార్టీకి ఇప్పుడు పట్టిన ఈ దుర్గతికి కారణం తరుచు ఇలాంటి పనికిమాలిన మాటలు మాట్లాడడమేనని అయోధ్య రామమందిరం ప్రధాన అర్చకులు ఆచార్య సత్యేంద్ర దాస్ వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ హిందూ వ్యతిరేక పార్టీ అని కూడా ఆయన ఆరోపించారు. అలాంటి పార్టీ వెనకాల ఎవరు నిలబడతారని కూడా ప్రశ్నించారు. ★

కథ

"అయ్యో, అయ్యో... ఆపు నాన్నా ఆపూ!" పరుగెత్తుకెళ్లి తండ్రిని పట్టుకుని పక్కకు లాగాడు చిన్నకొడుకు సూర్యం.

అప్పటికే పెంపుడు గుర్రాన్ని కసిదీరా చితక బాది ఆయాసపడుతున్నాడు రంగయ్య. అన్ని దెబ్బలు తిన్నా ఆ గుర్రం కిమ్మనకుండా తల వంచుకుని నిలబడి ఉంది. దాని తెల్లటి ఒంటిమీద రంగయ్య కొట్టిన దెబ్బలు వాతలు తేలి కనిపిస్తున్నాయి.

"దీన్ని ఇట్టా కాదు, ముక్కలు ముక్కలుగా నరికినా పాపం లేదు." ఆవేశంతో మళ్లీ కొట్టటానికి ప్రయత్నించాడాయన.

"ఇలా దాన్ని గొడ్డును బాదినట్టు బాదితే 'పాపం' సంగతి సరే, అది చచ్చి ఊరుకుంటుంది తెలుసుకో?" అంటూ తండ్రి చేతిలోని దుడ్డుకర్రను లాగి దూరంగా విసిరేశాడు సూర్యం.

"సస్తే మాత్రం ఏంటంట! ఒక్కసారిగా దీని పీడ ఇరగడైపోతుంది." కోపంతో బుసలుకొడుతున్నాడు రంగయ్య.

అరుగుపై కూర్చుని చంటిబిడ్డకు పాలిస్తున్న పెద్దకోడలు అమర, గుర్రం దీనస్థితికి మౌనంగా కన్నీళ్లు కారుస్తోంది. కడుపు నిండిన చంటిబిడ్డ, నోరు తెరుచుకుని ఏడుస్తున్న తల్లి ముఖంలోకే కళ్లార్పకుండా చూస్తున్నాడు.

"ఇందాకటి నుండి చూస్తున్నా, గుర్రాన్ని పిచ్చికుక్కను కొట్టినట్టుగా కొట్టావు. అయినా నీ కోపం ఇంకా చల్లారినట్టులేదు." అన్నాడు అరుగుమీద కుట్టుమిషను ముందు కూర్చొని ఉన్న పెద్దకొడుకు రమణ.

"దీంతో నా మానమే పొయ్యింది. బండిని లాగతా లాగతా సటుక్కున నడిరోడ్లో కూలబడింది. ఎంత లేపినా లెయ్యనని మొండికేసేసరికి యేరే దారిలేక ఓ బల్ల రిక్సాని కుదుర్సుకుని, బండ్లోని లగేజీ నంతా దాన్లోకెక్కించి డెలివిరీ సెయ్యాల్సొచ్చింది. దాంతో నాకు గిట్టిన కూలీనంతా బల్ల రిక్సావోడికి ఇయ్యాల్సొచ్చింది." రగిలిపోతూ అన్నాడు రంగయ్య.

'దీన్ని ఇక్కడే ఇంతగా సావబాదాడంటే, ఉదయం బరువును మొయ్యలేక సతికిలబడ్డప్పుడు ఇది ఇంకెన్ని దెబ్బలు తినుంటుందో? అత్త పోయాక మామకు కోపం బాగా పెరిగిపోయింది.' అనుకుంటూ మరింతగా కుమిలిపోయింది అమర.


"ఈ మధ్య నీలో పెరిగిన అత్యాశ వల్ల అపరిమితమైన బరువును దాని నెత్తిమీద పెడితే అదెలా లాగుతుందనుకున్నావు? అదేమైనా యంత్రమను కున్నావా? ప్రాణమున్న జీవి. అది తెలుసుకో ముందు." కోపంతో అన్నాడు రమణ.

"ఈ దినంతో దీని యవ్వారమేందో బాగానే తెల్సొచ్చింది. ఒకసారి సుఖం మరిగిందంటే ఇంకెన్ని దెబ్బలనైనా ఓర్సుకుంటిందనీ తెల్సింది. వోరం దినాలుగా ఇదే తంతు. సోమరిపోతు గుర్రం. ఇదే ఏ గొడ్డో అయ్యుంటే... ఏ కసాయోడికో, కబేలాకో తోలేసి నాలుగు డబ్బులు కళ్లజూసి ఉందును. అందుకూ పనికిరానిదై పాయె." నిరుత్సాహంతో అన్నాడు రంగయ్య.

"నాన్నా, అన్యాయంగా మాట్లాడకు. ఇన్నేళ్లు మనల్ని ఆదుకున్న ఈ జీవిని ఇదేనా నువ్వు అర్థం చేసుకున్నది? ఇదే మనిషైతే ఇలా మాట్లాడేవాడివా? మూగ జంతువనే కదూ ఇంతటి పాడు ఆలోచన చేశావు?" సూటిగా అడిగాడు సూర్యం.

''పనికిరానిదై పొయ్యాక ఇంకెట్టా ఆలోసించాలి?" తేలికగా అనేశాడు రంగయ్య.

"ఎప్పుడైతే నీకా ఆలోచన వచ్చిందో ఇక ఈ గుర్రంతో నీకు ఏ సంబంధమూ లేదు నాన్నా."



# తల్లి

జిల్లేళ్ల బాలాజీ

చెప్పాడు సూర్యం.

"మరి ఎందుకూ పనికిరాని దీన్నింట్లో పెట్టుకుని ఎవురు మేపతారంట?" సూర్యాన్నే చూస్తూ అన్నాడు రంగయ్య.

"నేనే. ఇకపై దీని ఆలనా పాలనా అంతా నేనే చూసుకుంటాను." గుర్రాన్ని ప్రేమగా నిమురుతూ అన్నాడు సూర్యం.

'ఓయబ్బో! ఇప్పటిదాకా ఓ ఉజ్జోగమూ లేదు, పైసా వరుమానమూ లేదు. గుర్రం బాగోగులు సూస్తాడంట... గుర్రం బాగోగులు! అదీ ఎంత మాత్రమో నేను సూడకుండా పోతానా...' అని గొణుక్కుంటూ వీధిలోకెళ్లాడు రంగయ్య.

ఓ వారం తర్వాత గుర్రాన్ని వెంటబెట్టుకుని పట్నానికి వెళ్లిన సూర్యం, మళ్లీ ఆరునెలల వరకూ ఇంటివైపే రాలేదు. అప్పుడప్పుడూ మాత్రం కొంత డబ్బును ఇంటికి పంపుతూ వచ్చాడు.

* * *

ఓ రోజు మినీలారీలో గుర్రాన్ని ఎక్కించుకుని



ఇంటికొచ్చాడు సూర్యం.


బలిష్ఠంగా, మిసమిసలాడుతూ ఉన్న గుర్రాన్ని చూసి ఆశ్చర్యపోయాడు రంగయ్య. అంతేకాదు, గుర్రంలో ఉరకలేసే ఉత్సాహాన్ని కూడా పసిగట్టాడు. 'మనోడు దాన్ని బాగానే మేపుతున్న ట్టున్నాడే?' అని మనసులో అనుకున్నాడు రంగయ్య.

సూర్యం కూడా మనిషి బాగా మారిపొయ్యాడు. చక్కటి దేహదారుఢ్యంతో, మంచి ఆరోగ్యంతో ఉన్నాడు. మాటల్లో వేగమూ, నడకలో చురుకు దనమూ కనిపిస్తున్నాయి. అతని కళ్లల్లో ఏదో తెలియని కసి కనిపిస్తోంది.

తమ్ముణ్ణి చూసి ఎంతో ఆనందించాడు రమణ. సూర్యంను ఆదరంగా పలకరించింది అమర.

అతని కోసం ఆ పూట చక్కటి విందు భోజనాన్ని ఏర్పాటుచేసింది. ఆ రోజంతా బిడ్డను ఎత్తుకునే ఉన్నాడు సూర్యం.

"తమ్ముడూ, పట్నంలో గుర్రాన్ని పెట్టుకుని నువ్వేం చేస్తున్నావు రా?" ఎంతో ఆసక్తిగా అడిగాడు రమణ.



''అన్నా, ఈ గుర్రంతో నేనిప్పుడు బరువును మొయ్యించటం లేదు. కానీ ఈ గుర్రం సాయంతో నేనిప్పుడు జిమ్నాస్టిక్స్ ప్రాక్టీస్ చేయిస్తున్నాను. అంటే గుర్రం ఎక్కువగా ఫీట్లు చెయ్యదు కానీ, నేనే దానిపై నిలబడి రకరకాల విన్యాసాలు చేస్తాను. దీన్నే ఇంగ్లీషులో 'ఈక్వస్ట్రెయిన్' అంటారు. అక్కడక్కడా నాలాంటి గుర్రపు రౌతులకు పోటీలు నిర్వహిస్తుంటారు. వాటిల్లో పాల్గొంటున్నాను. ఎప్పటికైనా ఒక గొప్ప పోటీలో పాల్గొని పెద్ద మొత్తం దక్కించుకోవాలని చూస్తున్నాను. దాంతో మన పేదరికాన్ని దూరం చేసి, నాన్ననూ మిమ్మల్నీ బాగా చూసుకోవాలనుకుంటున్నాను." అని ఎంతో ఆత్మవిశ్వాసంతో అన్న సూర్యం మాటలకు రమణ, అమర ఎంతగానో పొంగిపోయారు. రంగయ్య లోపల సంతోషించినా పైకి ఏమీ అనలేదు.

మరుసటిరోజు గుర్రాన్ని తీసుకుని మళ్లీ పట్నం వెళ్లిపోయాడు సూర్యం.

* * *

ఉన్నట్టుండి ఒకరోజు సూర్యం ఇంటికొచ్చాడు. అది మామూలు రాకగా అనిపించలేదు ఎవరికీ. ఏదో విశేషమే ఉందనుకున్నారు. ఆ పూట భోజనాలయ్యాక... ''అన్నా, కోవై ప్రాంతపు జమీందారుగారొకరు ఈ యేడాది ఊటీలో వేసవి ఉత్సవాలు బ్రహ్మాండంగా జరపాలని నిశ్చయించారు. అందులో భాగంగా 'ఎవరైనా తనను ఆశ్చర్యపరిచేలా సాహస విన్యాసాలు చేసినవారికి అక్షరాలా పాతిక లక్షల రూపాయల బహుమతినిస్తానని' పత్రికా ముఖంగా ప్రకటించారు."

"పాతిక లక్షలా?" ఆశ్చర్యపోతూ అన్నారు రమణ, అమర. నమ్మశక్యం కానట్టుగా ముఖం పెట్టాడు రంగయ్య.

"ఔను! కావాలంటే ఇదిగో ఈ ప్రకటనను చదువు." అంటూ తన చేతిలోని ఆంగ్ల దినపత్రికను ఇచ్చాడు సూర్యం.

రమణ చదవటం పూర్తిచేసి, "నిజమే నాన్నా. పాతిక లక్షలు! పెద్ద మొత్తమే." కళ్లు పెద్దవి చేస్తూ తలూపాడు.

"అందుకే... అందులో నేనూ పాల్గొని ఎలాగైనా ఆ బహుమతిని దక్కించుకోవాలని నిర్ణయించు కున్నాను."

"ఇంకేం. అలాగే కానివ్వు..." నవ్వుతూ అన్నాడు రమణ.

"కానీ, అందుకు మీ అందరి సహకారమూ కావాలి. అప్పుడే నేను అనుకున్నది సాధించగలను."

"తప్పకుండా మేమందరమూ నీకు సహకరిస్తాం. ఏమంటావు నాన్నా?'' అనగానే ఆయనా అలాగేనన్నట్టు తలూపాడు.

* * *

ఊటీలోని ఆ మినీ ఇండోర్ ప్లే గ్రౌండ్ వృత్తాకారంలో ఉంది. మధ్యలో జరిగే ప్రదర్శన అందరికీ కనబడేటట్టుగా చుట్టూ గ్యాలరీని నిర్మించారు. ప్రదర్శనకారులు మైదానంలోకి

వచ్చేందుకు అనువుగా ఒక ప్రవేశద్వారం ఉంది. ఎవరూ మైదానంలోకి చొచ్చుకురాకుండా చుట్టూ పటిష్టమైన బారికేడ్లు కట్టారు. అంతేకాక పోలీసుల నిఘా కూడా ఏర్పాటు చేశారు.

అప్పటికే గ్యాలరీ అంతా ప్రేక్షకులతో నిండిపోయి సందడిగా ఉంది. కింది వరుసలో ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆసనాలలో కోవై జమీందారు కుటుంబ సభ్యులు కూర్చుని ఉన్నారు.

వాళ్లకు కాస్త పక్కగా అనౌన్సరు ఆనాటి కార్యక్రమ వివరాలను మైక్‌లో చెబుతున్నాడు.

కాసేపటికి ప్రదర్శనలు మొదలయ్యాయి. సంగీతం సన్నగా వినిపిస్తున్నది. ప్రేక్షకులు చప్పట్లతో ఆహ్వానం పలికారు.

ఒక్కొక్క గ్రూపూ ఎంతో విలక్షణంగా తమతమ విన్యాసాలను ప్రదర్శించసాగాయి. జమీందారు ఎంతో ఆసక్తిగా ఆ విన్యాసాలను వీక్షిస్తున్నారు. ప్రేక్షకుల కేరింతలతో, కేకలతో, అరుపులతో, నవ్వులతో ఆడిటోరియమంతా సందడిగా ఉంది.

అర్ధగంట గడిచింది. తర్వాత కార్యక్రమంగా అనౌన్సర్ మైక్‌లో సూర్యం పేరును ప్రకటించాడు.

దాంతో సూర్యం కుటుంబ సభ్యులందరూ గుర్రం సహా ప్రవేశద్వారం దగ్గరికి చేరుకున్నారు. ఆ గుర్రం ఎంతో చలాకీగా ఉంది. దాని నుదుటి మధ్య భాగాన కొమ్ములాంటిది ఏర్పాటు చెయ్యటంతో అది మరింత ఆకర్షణీయంగా కనిపిస్తున్నది. ప్రత్యేకంగా తయారుచేసిన జీనును కూడా అమర్చారు.

రంగయ్య గుర్రం కళ్లేన్ని పట్టుకుని ముందుకు నడుస్తుంటే, ఆయన వెనకే సూర్యం, రమణ, అమర అనుసరించారు. ట్రాక్ చుట్టూ సూర్యం కుటుంబ సభ్యులు ప్రేక్షకులకు అభివాదం చేస్తూ పూర్తిగా ఒకసారి తిరిగొచ్చాక ప్రవేశద్వారం దగ్గర సూర్యం మాత్రం ఆగిపోయాడు.

రమణ అక్కడున్న తమ సరంజామా సంచీని తీసుకుని సన్నగా ఈలవేస్తూ గుర్రాన్ని మెల్లగా చేత్తో తట్టాడు. దాంతో అది అమితమైన వేగంతో తన గాలప్‌ను(నాలుగు కాళ్లతో లయబద్ధంగా చేసే పరుగు) ప్రారంభించింది. చుట్టగా చుట్టి తనచేతిలో ఉంచుకున్న కళ్లేన్ని(తాడును) వదులుచేసుకుంటూ రంగయ్య రింగు మధ్య ప్రదేశానికి చేరుకోసాగాడు. ఆయన వెంట రమణ, అమర నడిచారు.

మధ్య ప్రదేశానికి చేరుకునేసరికి ఇప్పుడు రంగయ్య చేతిలోని కళ్లెం పొడవుగా సాగి కనిపిస్తున్నది. గుర్రం ట్రాక్‌లో తిరుగుతుంటే అదే దిశలో, ఉన్నచోటే రంగయ్య కూడా అడుగులు పక్కకు జరుపుతున్నాడు.

రమణ తన చేతిలోని సరంజామాను తండ్రికి కాస్త పక్కగా పెట్టి నేలమీద కూర్చున్నాడు. అతని పక్కనే అమర కూర్చుని నిద్రపోతున్న చంటిబిడ్డను ఒళ్లో పడుకోబెట్టుకుంది.

గుర్రం ప్రవేశద్వారం దగ్గరకు సమీపిస్తుండగా తయారుగా ఉన్న సూర్యం గుర్రం పక్కన తనూ రిథమిక్‌గా పరుగెత్తసాగాడు. కొంత దూరం పరుగెత్తాక జీను పిడిని చేతులతో గట్టిగా పట్టుకుని అలాగ్గా ఎగిరి గుర్రంపై ముందొక కాలూ వెనకొక కాలూ పెట్టి నిలబడ్డాడు. గుర్రం గాలప్‌కు తగ్గట్టుగా తనూ ముందుకూ వెనక్కు కదలసాగాడు.

ప్రారంభ విన్యాసానికే ప్రేక్షకులు చప్పట్లతోపాటు కేకలు, ఈలలు వేశారు.

ఇక మొదలైంది సూర్యం విన్యాస పరంపర. గుర్రం పరుగెడుతుంటే దానిపైన పిల్లిమొగ్గ వేశాడు. ప్రస్తుతం అతను ధనురాసనం వేసినట్టుగా కనిపిస్తున్నాడు. అదే వేగంలో నిటారుగా నిలబడి చేతులు రెండూ గాల్లోకి విసిరాడు. గుర్రం అదే లయను అందిపుచ్చుకుని చక్కటి గ్యాలప్‌తో పరుగు తియ్యసాగింది.

ఈసారి సూర్యం జీనుకున్న పిడులను రెండు చేతులతో పట్టుకుని కాళ్లు పైకి చక్కగా చాపి శీర్షాసనంలో తలకిందులుగా నిలబడ్డాడు. అదే భంగిమలో ఉంటూ రెండు కాళ్లనూ ముందుకూ వెనక్కూ జరిపాడు. తర్వాత పక్కలకు జరిపాడు. క్షణాలలో కాళ్లను చేతులకు సమాంతరంగా తెచ్చి నిటారుగా నిలబడి విసురుగా చేతులను గాల్లోకి విసిరాడు.

గుర్రం అదే గ్యాలప్‌తో రిథమిక్‌గా పరుగెడుతున్నది. దానికి తగ్గట్టుగా సూర్యం చక్కటి బ్యాలెన్స్‌ను ప్రదర్శిస్తున్నాడు.

గుర్రం కిందనుండి ఇటు దూరి అటు తేలాడు. అటు నుండి ఇటు వచ్చాడు. ఎక్కడా తొట్రుపడలేదు. జారిపడలేదు.

మళ్లీ గుర్రంపై నిలబడ్డాడు. చేతులు గాల్లోకి లేపాడు. ప్రేక్షకులు చప్పట్లు కొట్టారు. జమీందారు చిర్నవ్వు నవ్వాడు.

అప్పటిదాకా నేలపై కూర్చొని వున్న రమణ లేచి నిలబడ్డాడు.

అంతే! ఠక్కున అప్పటివరకూ వినిపిస్తున్న సంగీతం ఒక్కసారిగా ఆగిపోయింది. అది ఆగిపోవటంతో ప్రేక్షకుల మాటలూ కేకలూ అన్నీ ఆగిపోయాయి. అన్నీ ఆగినా గుర్రం పరుగు మాత్రం ఆగలేదు. అది పరుగెడుతూనే ఉంది.

అంతటా నిశ్శబ్దం ఆవరించింది. ఏదో వింత జరగబోతుందని అందరికీ అనిపించసాగింది. అందరూ ఆతృతగా సూర్యం కేసే చూడసాగారు.

రమణ తాను తీసుకొచ్చిన సరంజామా సంచీని తీసుకుని గుర్రం పరుగులు తీస్తున్న రింగ్ దగ్గరికి చేరుకుని నేలమీద పెట్టాడు. అందులో నుండి ఓ ఐదడుగుల వెదురుబొంగును చేతిలోకి తీసుకున్నాడు. గుర్రం తన ముందుకు రాగానే, దాని పక్కనే పరుగెడుతూ బొంగును సూర్యం చేతికందించాడు.

రమణ వెనక్కు తిరిగి మళ్లీ సంచీ దగ్గరికొచ్చి ఈసారి ఒక వెడల్పైన పలుచటి ప్లాస్టిక్ బుట్టను తీసుకున్నాడు. ఆ బుట్ట లోపలి భాగం ఒక మెత్తని వస్త్రంతో అల్లబడి వుంది. బుట్ట కిందిభాగంలో ఒక స్క్రూ బిగించబడి వుంది.

గుర్రం ఓ రౌండు పూర్తిచేసుకుని తన దగ్గరకు రాగానే బుట్టను సూర్యానికి అందించాడు రమణ. సూర్యం ఆ బుట్టను అంతకుముందు తీసుకున్న వెదురుబొంగు పైభాగంలోని రంధ్రంలో ఉంచి బొంగును తిప్పుతూ బుట్ట అటుఇటు కదలకుండా గట్టిగా బిగించాడు. గుర్రం పరుగెడుతూనే ఉంది.

ఇప్పుడు అమర తన బిడ్డతోసహా లేచి నిలబడింది. గుండె వేగంగా కొట్టుకుంటుంటే ఆమె ఒకసారి బిడ్డ ముఖంలోకి చూసింది. బిడ్డ మంచి నిద్రలో ఉన్నాడు. వంగి బిడ్డ బుగ్గల్ని ముద్దాడింది.



స్థిరంగా నడుచుకుంటూ వెళ్లి గుర్రం పరిగెత్తే దారి పక్కన నిలబడింది. రెండు అరచేతులమధ్యా బిడ్డను ఉంచుకుని సరిగ్గా సూర్యం అందుకునేలా చేతులు చాచి నిలబడింది.

సూర్యం అప్పటికే వెదురు బొంగును కాళ్ల దగ్గరున్న ప్రత్యేక అరలో నిలబెట్టి దాన్ని తన మోకాలితో అదిమిపట్టి ఉంచాడు. వదిన చాపిన చేతులమధ్య ఉన్న పసిబిడ్డను అలాగ్గా అందుకున్నాడు సూర్యం. ఆ బిడ్డను వెదురు బుట్టలోకి చాకచక్యంగా ఏ చిన్న కుదుపు కూడా లేకుండా పడుకోబెట్టాడు.

తర్వాత ఆ వెదురుబొంగును కుడిచేత్తో పట్టుకుని కొంతమేర పైకిలాగి కింద ఎడమచేత్తో ఆ బొంగును పట్టుకున్నాడు. కుడిచేతిని వదులుచేసి పక్కకు తెచ్చాడు. ఇప్పుడు ఎడమచేత్తో బొంగును మరికొంత మేర పైకిలాగి కుడిచేత్తో పట్టుకున్నాడు. అలా చేతులను పైకీ కిందికీ మారుస్తూ బొంగును పైకెత్తాడు. బొంగు అడుగుభాగం వచ్చేసరికి, ఇప్పుడు బిడ్డ పడుకున్న బుట్ట ఐదడుగుల ఎత్తుకు వెళ్లింది.

ఈసారి రమణ ఇచ్చిన మరో ఐదడుగుల వెదురు బొంగును తన ఎడమచేత్తో అందుకున్నాడు సూర్యం. దాన్ని కుడిచేతిలోని మొదటి బొంగు అడుగుభాగం కింద ఉంచి మెల్లగా తిప్పుతూ బిగించాడు.

ఆ వెదురు బొంగును మళ్లీ చేతులతో ఇంతకు ముందులాగా పైపైకి ఎత్తసాగాడు. కొంతసేపటికి బిడ్డ పదడుగుల ఎత్తుకెళ్లాడు.

రమణ చివరగా మరో మూడడుగుల వెదురు బొంగును అందించాడు. సూర్యం ఇంతకు ముందులాగానే చేతిలోని బొంగుకు దానికి జతచేసి పైకెత్తాడు. ఇప్పుడు బిడ్డ పదమూడడుగుల ఎత్తున ఉన్నాడు.

ఊపిరి ఆగినంత పనైంది అమరకు. ఆమె గుండె వేగంగా కొట్టుకోసాగింది. భయం ఆమె ఒళ్లంతా పాకింది. ఏ మాత్రం అజాగ్రత్తగా ఉన్నా బిడ్డ అంత ఎత్తునుండి నేలమీద పడి మరణించవచ్చు.

గుర్రం చక్కటి గ్యాలప్‌లో పరుగెడుతున్నది. సూర్యంలో ఏమాత్రం అదురూ బెదురూ లేదు. వణుకూ తొణుకూ లేదు. తన దృష్టంతా బుట్టపైనే ఉంచాడు. ఆ బొంగును పొట్టదగ్గర నడుముకు చుట్టుకున్న గుడ్డ కుదురులో ఉంచాడు.

తర్వాత బొంగును పట్టుకున్న రెండుచేతుల్లో నుండి ఎడమచెయ్యిని మాత్రం బొంగుపైనే ఉంచి కుడిచేతిని మెల్లగా పక్కకు తీశాడు. చూస్తున్నవాళ్లకు విస్మయం కలుగుతోంది. అది కలా నిజమా అన్న భ్రమలో ఉన్నారు. తర్వాత మెల్లగా ఎడమ కాలిని పక్కకు తీశాడు. అంటే ఇప్పుడు ఎడమచెయ్యి, కుడికాలిపై పట్టు బిగించి గుర్రంపై విన్యాసం చేస్తున్నాడన్నమాట.

గుర్రం ఒక రౌండు పూర్తిచేశాక కుడిచేతినీ, ఎడమకాలినీ మళ్లీ యథాస్థానంలోకి తెచ్చాడు.

**సూర్యం ఓ చిన్న ఈల వేసి వెదురుబుట్టలోని బిడ్డను ఉన్నపళాన గాల్లోకి ఎగరేసి వెదురుబొంగును వదిలేశాడు. క్షణాలలో భూమిపైకి దూసుకొస్తున్న బిడ్డను తన రెండు చేతులతో పట్టుకున్నాడు సూర్యం. అప్పటికే నేలమీదకు పడిపోతున్న బొంగును చేతులతో పట్టుకున్నాడు రమణ. అమర పరుగెత్తుకుంటూ వచ్చి బిడ్డను తీసుకుని తన గుండెకు హత్తుకుంటూ కన్నీళ్ల మధ్య తన పెదాలను బిడ్డ బుగ్గలపై ఆన్చింది. రమణ పరుగెత్తుకుంటూ వచ్చి భార్యనూ, బిడ్డనూ తన బాహువుల మధ్య బంధించాడు.**



వెదురు బొంగును పొట్ట దగ్గరున్న గుడ్డ కుదురులో నుండి తీసి రెండు చేతులతో బిగించి పట్టుకున్నాడు.

ఈలోపు రమణ తల పైకెత్తి ఏకాగ్రతతో వెదురుబొంగునే చూస్తూ గుర్రం పక్కనే పరుగెత్త సాగాడు. సూర్యం ఓ చిన్న ఈల వేసి వెదురు బుట్టలోని బిడ్డను ఉన్నపళాన గాల్లోకి ఎగరేసి వెదురు బొంగును వదిలేశాడు. క్షణాలలో భూమిపైకి దూసుకొస్తున్న బిడ్డను తన రెండు చేతులతో పట్టుకున్నాడు సూర్యం. అప్పటికే నేలమీదకు పడిపోతున్న బొంగును చేతులతో పట్టుకున్నాడు రమణ. అమర పరుగెత్తుకుంటూ వచ్చి బిడ్డను తీసుకుని తన గుండెకు హత్తుకుంటూ కన్నీళ్ల మధ్య తన పెదాలను బిడ్డ బుగ్గలపై ఆన్చింది. రమణ పరుగెత్తుకుంటూ వచ్చి భార్యనూ, బిడ్డనూ తన బాహువుల మధ్య బంధించాడు.

సూర్యం నేలమీదికి దిగి తన రెండు చేతులనూ గాల్లోకి విసిరాడు. లేచి నిలబడ్డ ప్రేక్షకులకు కృతజ్ఞతాపూర్వకంగా అభివాదం చేశాడు. ప్రత్యేక ఆసనంపై కూర్చొని ఉండాల్సిన జమీందారు ఎప్పుడు నిలబడ్డాడో తెలీదు, ఆనందంతో తన స్థాయిని కూడా మరచిపోయి...శెభాష్... శెభాష్... అని బిగ్గరగా అరుస్తూ చప్పట్లు చరుస్తున్నాడు.

రెండు సెకన్ల తర్వాత ఒక కాగితంమీద ఏదో రాసి అనౌన్సర్ చేతికందించాడు.

“...పాతిక లక్షలను బహుమతిగా గెలుచుకున్న ఈ నాటి విజేత... సూర్యం అతని కుటుంబ సభ్యులు...” అనగానే ప్రేక్షకులు కొట్టిన చప్పట్లు జడివానను తలపించాయి. దాన్ని వింటూ సూర్యం వేగంగా పరుగెత్తికెళ్లి అమాంతం తన రెండు చేతులతో గుర్రం మెడను కౌగిలించుకుని ఉద్విగ్నతతో, అణచుకోలేని దుఃఖంతో కన్నీళ్లు పెట్టుకున్నాడు. చాలాసేపటి వరకూ దాని మెడను వదలకనే ఉండిపోయాడు. అప్పుడప్పుడూ దాని ముఖంపై ముద్దులు పెట్టాడు.

ఆ దృశ్యాన్ని చూసి తనూ కన్నీళ్ల పర్యంతమవు తున్నాడు రంగయ్య. ఇక రమణ, అమర పరిస్థితి చెప్పనక్కర్లేదు.

జమీందారు నుండి పాతిక లక్షల చెక్కును సూర్యం అందుకుంటూ ఉండగా జమీందారు అతణ్ణి ఒకే ఒక ప్రశ్న అడిగాడు. “నువ్వు కన్నీళ్లు పెట్టు కోవటానికి కారణమేమిటో తెలుసుకోవచ్చా?”

“అయ్యా, ఈ రోజు జరిగిన విన్యాసంలో అస్సలు ఏ మాత్రం తర్ఫీదు లేని ఒకే ఒక జీవి ఆ పసిబిడ్డ. ఇవ్వాళ ఈ ఫీట్ చెయ్యనున్నామని మా వదినకు ఈ ఉదయమే చెప్పాము. అప్పటినుండి ఆమె స్థిమితంగా ఉండలేకపోయింది. ఆ తల్లి హృదయం ఎంతటి భయాందోళనలకు గురైందో నేను చెప్పలేను. ఏమీ కాదని ఎంతగా ధైర్యం చెప్పినా ఆమె అంగీకరించ లేదు. చివరికి అయిష్టంగానే ఒప్పుకుంది. కానీ మేము ఆ విన్యాసం చేస్తున్నంతసేపూ తన బిడ్డ ఎక్కడ కింద పడిపోతుందేమోనని ఆ తల్లి గుండె ఎంతగానో తల్లడిల్లి ఉంటుంది. నిజానికి ఈ ఫీట్‌లో నాకన్నా ఎంతో గొప్పగా ప్రదర్శన చేసింది మాత్రం నా గుర్రమే. అది మూగజీవి. అది ఎక్కడా ఒకడుగు తడబడో, వేగంగానో, నిదానంగానో, పక్కకో పరుగెత్తలేదు. ఏ లయలో పరుగును మొదలు పెట్టిందో చివరిదాకా అదే లయను కొనసాగించింది. మేమిద్దరం నిన్నటి దాకా ఒక డమ్మీబొమ్మతో మాత్రమే ప్రాక్టీస్ చేశాం. కానీ, ఇవ్వాళ ఆ బొమ్మ స్థానంలో ప్రాణమున్న పసిబిడ్డను తెచ్చిన విషయం గుర్రానికి ఆ క్షణంలో మాత్రమే తెలుసు. మనం అనుకుంటూ ఉంటాం జంతువులకు ఏమీ తెలియదని. కానీ వాటికి అన్నీ తెలుసు. తెలుసుకుని సమయానుకూలంగా నడుచుకుంటాయి. బిడ్డకు ఏ మాత్రం ప్రమాదం జరగకూడదని అది ఎంతో జాగ్రత్తతో తన పరుగును పూర్తిచేసింది. ఆ విధంగా అదొక బిడ్డకు తల్లిలా నడుచుకున్న విధం నన్నెంతగానో కదిలించి వేసింది. అందుకే పెల్లుబుకు తున్న నాలోని దుఃఖాన్ని ఆపుకోలేకపోయాను.” అని చిన్నగా నవ్వాడు సూర్యం.

అప్పుడు ఆ ఆడిటోరియమంతా మళ్లీ చప్పట్లతో మారిమోగిపోయింది.

**వచ్చేవారం కథ..**

**అలంకారం – దర్భా లక్ష్మీఅన్నపూర్ణ**



ప్రపంచ బాక్సింగ్ లో భారత పతాకాన్ని రెపరెపలాడించిన 'బంగారు బాక్సర్' మేరీకోమ్ కథ ముగిసింది. అంతర్జాతీయ బాక్సింగ్ సమాఖ్య నిబంధనలతో నాలుగు పదుల వయసు మేరీ రెండుదశాబ్దాల బాక్సింగ్ జీవితం ముగిసి పోయింది.

# మేరీ కోమ్ 'క్రీడా' కథ అలా ముగిసింది!

టెన్నిస్, ఫుట్ బాల్, చదరంగం, బిలియర్డ్స్ లాంటి క్రీడల్లో వయసుతో ఏమాత్రం సంబంధం లేదన్నట్లుగా పలువురు అబ్బురపరచే విజయాలు సాధిస్తుంటే... ప్రాణాంతక బాక్సింగ్‌లో మాత్రం పరిస్థితి అందుకు భిన్నంగా కనిపిస్తోంది. 43 సంవత్సరాల లేటు వయసులో రోహన్ బొపన్న గ్రాండ్ స్లామ్ టెన్నిస్ టైటిల్‌తో పాటు ప్రపంచ నంబర్ వన్ ర్యాంక్‌లో నిలిస్తే... ఆరుసార్లు ప్రపంచ చాంపియన్, ఒలింపిక్ మెడలిస్ట్ మేరీకోమ్ మాత్రం 40 సంవత్సరాల వయసులో అయిష్టంగానే బాక్సింగ్‌కు వీడ్కోలు పలకాల్సి వచ్చింది.

**నిబంధనలతో మేరీ రిటైర్మెంట్!**

అపారఅనుభవం, పట్టుదల, అంకితభావం కలిగిన మేరీ కోమ్‌కు నాలుగు పదుల వయసులోనూ కెరియర్‌ను కొనసాగించాలన్న ఆసక్తి ఉంది. అయితే... అంతర్జాతీయ బాక్సింగ్ నియమ, నిబంధనల ప్రకారం బాక్సర్ ఎంత గొప్పవారైనా 40వ పుట్టినరోజు తర్వాత రిటైర్ కాకతప్పదు.

నాలుగు పదుల వయసులోనూ బాక్సర్‌గా తన కెరియర్ కొనసాగించాలన్న ఆసక్తి ఉన్నా..నిబంధనల ప్రకారం తాను రిటైర్ కావాల్సిందేనని మేరీ కోమ్ వాపోయింది. తాను అధికారికంగా బాక్సింగ్ నుంచి రిటైరవుతున్నట్లు ప్రకటించకపోయినా.. అంతర్జాతీయ బాక్సింగ్ నియమావళి ప్రకారం ఆటకు దూరమైన ట్లేనని పరోక్షంగా ప్రకటించింది.

రెండున్నర దశాబ్దాల కెరియర్‌లో మేరీ కోమ్ 2014 ఆసియాక్రీడల్లో భారత్ కు తొలి బంగారు పతకం సాధించిన తరువాత నుంచి మరి వెనుదిరిగి చూసింది లేదు.

**ట్రాక్ అండ్ ఫీల్డ్ నుంచి బాక్సింగ్ కు....**

ఈశాన్య భారత రాష్ట్రం మణిపూర్‌లోని చురాచంద్ పూర్ జిల్లాలోని కాంగ్థి గ్రామానికి చెందిన మేరీ కోమ్‌కు బాల్యం నుంచి క్రీడలంటే ఎంతో మక్కువ. ట్రాక్ అండ్ ఫీల్డ్ అంశాలైన 400 మీటర్ల పరుగు, జావలిన్ త్రో అంశాలలో మంచి అథ్లెట్‌గా గుర్తింపు తెచ్చుకోవాలన్న పట్టుదల మేరీలో ఉండేది.

అయితే 1988 బ్యాంకాక్ ఆసియాక్రీడల బాక్సింగ్‌లో బంగారు పతకం సాధించిన మణిపూర్ బాక్సర్ డింకో సింగ్ స్ఫూర్తితో మేరీకోమ్ బాక్సింగ్ వైపు దృష్టి మళ్లించింది. ఆడపిల్లలకు బాక్సింగ్ లాంటి మొరటు క్రీడ ఏంటీ? అంటూ అమ్మానాన్నలతో పాటు గ్రామస్థులూ నిరుత్సాహ పరచినా, సాధన కొనసాగించింది. జిల్లా , రాష్ట్రస్థాయిల్లో రాణించి జాతీయ, అంతర్జాతీయ స్థాయిల్లోనూ గుర్తింపు సంపాదించింది.

**మేరీ గోల్డ్' ను మరువ గలమా?**

ప్రపంచ అమెచ్యూర్ మహిళా బాక్సింగ్ లో ఆరుసార్లు విశ్వవిజేతగా బంగారు పతకాలు సాధించిన ఘనత మేరీకోమ్‌కు మాత్రమే దక్కుతుంది. వరుసగా ఏడు ప్రపంచకప్ పోటీల్లో ఆరు స్వర్ణాలు, ఓ రజత పతకం సాధించిన అరుదైన, అసాధారణ రికార్డు కూడా ఆమె పేరుతోనే ఉంది. కెరియర్ ప్రారంభంలో 45 కిలోలు, ఆ తర్వాత 46 కిలోల విభాగాలలో విశ్వవిజేతగా నిలిచి, 48 కిలోల విభాగంలో అత్యుత్తమంగా రాణించింది. ఆసియా మహిళా బాక్సింగ్ పోటీలలో సైతం ఐదు బంగారు పతకాలు గెలుచుకొన్న భారత ఏకైక బాక్సర్ ఆమె.

2003, 2005 , 2010, 2012 ఆసియా పోటీల్లో స్వర్ణ పతకాలు సాధించిన మేరీ కోమ్ 2008 ఆసియా బాక్సింగ్ పోటీలో మాత్రం రజత పతకంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది.

**లండన్ ఒలింపిక్స్‌లో కంచు మోత...**

లండన్ వేదికగా 2012 ఒలింపిక్స్‌లో తొలిసారిగా ప్రవేశపెట్టిన మహిళా బాక్సింగ్‌లో భారీ అంచనాలతో బరిలోకి దిగినా కాంస్యంతో సరిపెట్టుకోవాల్సి వచ్చింది. 2010 గాంగ్జావో ఆసియా క్రీడల్లో కాంస్యం, 2014 ఇంచియోన్ ఆసియా క్రీడల్లో బంగారు పతకాలు సాధించి, ఆ తర్వాత బాక్సింగ్ నుంచి విరామం తీసుకొంది. 2016లో రాజ్యసభ సభ్యురాలిగా ఎన్నికై, 2022 ఏప్రిల్ 24వ వరకూ సేవలు అందించిన మేరీకోమ్‌కు భారత, ఆసియా, ప్రపంచ మహిళా బాక్సింగ్ చరిత్రలో ప్రత్యేకస్థానమే ఉంటుంది.

**ముగ్గురు బిడ్డల తల్లిగా,35 ఏళ్ళ వయసులో....**


ముగ్గురు బిడ్డల తల్లిగా 2012 లండన్ ఒలింపిక్స్ బరిలోకి దిగిన మేరీ కోమ్ కాంస్య పతకం సాధించడం ద్వారా బాక్సర్‌గా తన కెరియర్‌ను పరిపూర్ణం చేసుకోగలిగింది. ప్రపంచ మహిళా బాక్సింగ్ చరిత్రలో ఓ తల్లి హోదాలో మేరీకోమ్ సాధించినన్ని విజయాలు, పతకాలు మరే క్రీడాకారిణి సాధించలేదంటే అతిశయోక్తి కాదు.

2012 లండన్ ఒలింపిక్స్‌లో కాంస్య పతకం నెగ్గడం ద్వారా చరిత్ర సృష్టించిన మేరీ 2013లో తన మూడో బిడ్డకు జన్మనిచ్చింది. ఆ తర్వాత జరిగిన 2014 ఆసియాక్రీడలు, 2018 కామన్వెల్త్ గేమ్స్ పోటీలలో బంగారు పతకాలు గెలుచుకోడం ద్వారా అరుదైన ఘనతను సొంతం చేసుకొంది. 2019 ప్రపంచ అమెచ్యూర్ బాక్సింగ్ టోర్నీలో కాంస్యం నెగినా, 2020 టోక్యో ఒలింపిక్స్‌లో సఫలం కాలేకపోయింది.

**అవార్డులే అవార్డులు....**

2003లో అర్జున అవార్డు, 2006లో పద్మశ్రీ, 2009లో దేశ అత్యున్నత క్రీడాపురస్కారం రాజీవ్ గాంధీ ఖేల్ రత్న, 2013లో పద్మభూషణ్ అవార్డులు పొందిన మేరీకోమ్, మణిపూర్ రాజధాని ఇంఫాల్ లో ఓ బాక్సింగ్ అకాడమీని నిర్వహిస్తోంది. ముగ్గురు బిడ్డల తల్లిగా, పార్లమెంట్ సభ్యురాలిగా, భారత బాక్సింగ్ పరిశీలకురాలిగా, అంతర్జాతీయ బాక్సర్‌గా బహుముఖ బాధ్యతలు నిర్వర్తిస్తున్న మేరీ కోమ్ భారత మహిళలకే గర్వకారణంగా, స్ఫూర్తిదాయకంగా నిలిచిపోతుంది.

ఓవైపున టెన్నిస్ డబుల్స్ స్టార్ రోహన్ బొపన్న 43 సంవత్సరాల వయసులో ప్రపంచ నంబర్ వన్ ర్యాంక్‌తో పాటు ఆస్ట్రేలియన్ ఓపెన్ గ్రాండ్ స్లామ్ టైటిల్ సాధించడం ద్వారా ప్రతిభకు వయసు ఏమాత్రం అవరోధం కాదని చాటి చెబితే..మేరీ కోమ్‌కు 40 ఏళ్ల వయసు నిబంధన అడ్డంకిగా మారటం దురదృష్టం కాక మరేమిటి. ★



క్రీడా కృష్ణ, 84668 64969
సీనియర్ జర్నలిస్ట్

సినిమా

**అరుణ**

'ది కశ్మీర్ ఫైల్స్', 'కేరళ స్టోరీ', 'ఆర్టికల్ 370' వంటి హిందీ చిత్రాలను చూసినప్పుడు నిజాం నిరంకుశ పాలన, రజాకార్ల అరాచకాలు, ప్రాణాలను పణంగా పెట్టి వారితో పోరాడిన యోధుల గురించి ఎవరైనా తెలుగులో ఒక సినిమా తీస్తారా? తీసినా అది వెలుగు చూస్తుందా? అనే సందేహం కోట్లాది మందికి కలుగుతుండేది. దానికి సమాధానంగా యాటా సత్యనారాయణ దర్శకత్వంలో గూడురు నారాయణరెడ్డి 'రజాకార్' పేరుతో సినిమా నిర్మించారు. మార్చి 15వ తేదీ ఆ చిత్రం విడుదలైంది. హైదరాబాద్ అజ్ఞాత చరిత్ర పుటలను కళ్లకు కట్టినట్టు చూపిన 'రజాకార్' ఇప్పుడు థియేటర్లలో ప్రదర్శితమౌతోంది.



# నగ్నసత్యాలకు వాస్తవరూపం
# రజాకార్

భారతదేశానికి 1947 ఆగస్ట్ 15న స్వాతంత్ర్యం సిద్ధించినా... నిజాం ఏలుతున్న హైదరాబాద్ సంస్థానానికి మాత్రం అది ఓ కాళరాత్రి. ప్రత్యేక ఇస్లాం రాజ్య స్థాపన కోసం నిజాం నవాబు భారత స్వాతంత్రానికి ముందే కృతనిశ్చయుడై ఉన్నాడు. అగ్నికి ఆజ్యం తోడైనట్టుగా నిజాం ఆలోచనలను కార్యరూపంలో పెట్టడానికి ప్రైవేట్ సైన్యం రజాకార్ నేత ఖాసీం రజ్వీ జతకలిశాడు. దాంతో నిజాం ఏలుబడిలోని ప్రాంతాలలోని సాధారణ ప్రజానీకానికి, రైతులకు కంటి మీద కునుకు లేకుండా పోయింది. రాజాకార్ సైన్యం ఏ క్షణాన తమ గ్రామాల మీద దాడి చేస్తుందో, తమవారి మాన ప్రాణాలను ఎలా అపహరిస్తుందో తెలియదు, అలాంటి సంకట స్థితిలో జనం నిజాం పోలీసులతో, రజాకార్లతో శాయశక్తుల పోరాడారు. ఆ పోరాట చరిత్రే 'రజాకార్' చిత్రం.

భారతదేశానికి స్వాతంత్రం వచ్చిన దగ్గర నుండి నిజాం నవాబు స్వతంత్ర రాజ్య స్థాపన కోసం వేసిన ఎత్తులు, వాటిని అమలు చేయడానికి పాటుపడ్డ అప్పటి ప్రధాని లాయక్ అలీ, ఖాసీం రజ్వీల కుట్రలు కుతంత్రాలే ఈ సినిమా. ఈ ముగ్గురు మూర్ఖుల చర్యలను, పన్నాగాలను ఎప్పటికప్పుడు కేంద్రంలోని హోం మంత్రి సర్దార్ వల్లభ్ భాయ్ పటేల్‌కు ఇక్కడి భారత ప్రభుత్వ ఏజెంట్ జనరల్ కె.ఎం. మున్షి విన్నవించడం, తత్ఫలితంగా పటేల్ పోలీస్ చర్యకు దిగడం, తలవంచడమే ఎరుగని నిజాం రాజు ఉస్మాన్ అలీఖాన్... పటేల్ ముందు తలదించి, రెండు చేతులు జోడించి నమస్కారం పెట్టి తన రాజ్యాన్ని భారత యూనియన్‌లో విలీనం చేస్తానని ప్రకటించడంతో సినిమా ముగిసింది. ఈ దేశం వదిలి పాకిస్తాన్ పారిపోవాలని ప్రయత్నించిన ఖాసీం రజ్వీని సైనికాధికారులు అరెస్ట్ చేసి జైలుకు పంపడంతో శుభం కార్డు పడింది.

'రజాకార్' సినిమాను చూసే ఈ తరానికి ఇవన్నీ నమ్మలేని సంఘటనలుగా అనిపిస్తాయి. మరీ ఇంత దారుణంగా నిజాం ప్రభువు, అతని అధికారులు, రజాకార్ సైన్యం ప్రవర్తించి ఉంటారా? అనే సందేహం వస్తుంది. ప్రేక్షకుల భావోద్వేగలను రెచ్చగొట్టడానికి సినిమాటిక్ లిబర్టీ తీసుకుని దర్శకుడు వీటిని తీశాడేమో అనిపిస్తుంది. ఎందుకంటే... ఈ వాస్తవిక చరిత్ర ఈ తరానికి ఏ పాఠశాలలోనూ, ఏ కాలేజీలోనూ విద్యార్థులకు చెప్పలేదు. మత సామరస్యానికి ఎక్కడ భగం జరుగుతుందో అనే సందేహంతో, అతి తెలివితో నిజమైన చరిత్రను దాచిపెట్టారు. ఏదో సినిమాలో చెప్పినట్టు 'చరిత్ర అనేది చింపేస్తే చిరిగిపోదు, చెరిపేస్తే చెరిగిపోదు'. ఏ తరానికైనా కాస్తంత శోధిస్తే నిజం కచ్చితంగా తెలుస్తుంది. అది తెలిసిన రోజున వాళ్ళు జాగరుకులై ముందుకు సాగగలుగుతారు. వీరోచిత గాథలను మరుగున పడేసి, నిజాం పాలన స్వర్ణమయం అనే భ్రమను కలిగించే ఎవరైనా... వాస్తవాలు వెలికి వచ్చినప్పుడు చరిత్ర హీనులైపోతారు. ఈ సినిమాలో నిజాం పాలనలోని నగ్నసత్యాలను తెర మీద చూపించారు. వాస్తవం చెప్పాలంటే... కొన్ని ఘటనలను యథాతథంగా చూపిస్తే, ప్రేక్షకులు తట్టుకోలేరనే భావనతో వాటి ప్రభావాన్ని తక్కువ చేసి చూపించారు.

దురదృష్టం ఏమంటే... ఈ ఘోరకలిని ప్రత్యక్షంగా చూసిన వారు, వాస్తవాలు తెలిసినవారు సైతం రాజకీయంగా పబ్బం గడుపు కోవడానికి బధిరాంధులుగా మారిపోయారు. ఇప్పుడు కూడా కేంద్ర సెన్సార్ బోర్డ్ అన్ని రకాలుగా పరిశీలించి 'రజాకార్' మూవీకి సర్టిఫికెట్ జారీ చేసినా... దీని విడుదలను అడ్డుకోవడానికి కొందరు కుట్ర పన్నారు. మొన్నటి వరకూ అధికారంలో ఉన్న నేతలైతే... ఏదో రకంగా ఈ సినిమాను ఆపేయాలని చూశారు. ట్రైలర్ విడుదలైనప్పుడే నానా రకాలుగా దుష్ప్రచారం చేశారు. అలాంటి చర్యల కారణంగానే వారు అధికారాన్ని కోల్పోయారు.

ఈ చిత్రంలో ఎంతోమంది పేరున్న నటీనటులు కీలక పాత్రలు పోషించారు. ప్రేమ, ఇంద్రజ, వేదిక, అనసూయ, బాబీ సింహా, మకరంద్ దేశ్‌పాండే, అనుష్య త్రిపాఠి, రాజ్ అర్జున్, తేజ్ సప్రూ, తలైవాసల్ విజయ్ వంటి వారు అద్భుత నటన ప్రదర్శించారు. భీమ్స్ నేపథ్య సంగీతం, సుద్దాల అశోక్ తేజ గీతాలు రోమాంచితులను చేశాయి. దర్శకుడు యాటా సత్యనారాయణకు టీవీ సీరియల్ దర్శకుడిగా అనుభవం ఉంది. నిజాం నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా యేడాది పాటు ఊరూవాడా జరిగిన ఉద్యమాన్ని రెండున్నర గంటల సినిమాగా తీయడం సాధ్యమయ్యే పనికాదు. ఎంత చెప్పినా, మరెంతో మిగిలిపోతుంది. ఇలాంటి చారిత్రక ఘట్టాలను వెబ్ సీరిస్‌గా తీస్తేనే న్యాయం చేసినట్టు అవుతుంది. రాబోయే రోజుల్లో అలాంటి ప్రయత్నం కూడా జరుగుతుందని, జరగాలని కోరుకుందాం. రాగద్వేషాలకు అతీతంగా వాస్తవాలను కళ్లకు కట్టినట్టుగా చూపించిన దర్శక నిర్మాతలు యాటా సత్యనారాయణ, గూడూరు నారాయణ రెడ్డి అభినందనీయులు. ఇలాంటి చిత్రాలను ఆదరించడం ప్రతి ఒక్కరి బాధ్యత. ★

# సజ్జనశక్తి ఐక్యతే సామాజిక పరివర్తనకు పునాది

**సామాజిక సమరసత అన్నది వ్యూహం కాదు, విశ్వాసానికి సంబంధించిన ఒక అంశం. తమ సామూహిక కృషి ద్వారా 'సజ్జన శక్తి'ని ఐక్యం చేయడం ద్వారానే సామాజిక పరివర్తన సాకార మవుతుంది. సామాజిక పరివర్తన దిశగా పురోగ మించేందుకు ఈ మొత్తం సమాజంతో కలిసి పని చేస్తామని రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ (ఆర్ఎస్ఎస్) వాగ్దానం చేసిందని సర్‌కార్యవాహ దత్తాత్రేయ హొసబలె నాగ్‌పూర్‌లో జరిగిన ప్రతినిధి సభ సందర్భంగా మీడియా ప్రతినిధులతో మాట్లాడుతూ అన్నారు. మూడు రోజులపాటు సాగిన అఖిల భారతీయ ప్రతినిధి సభ వార్షిక సమావేశాలలో దత్తాత్రేయ సబలెను రానున్న మూడేళ్లకు (2024-2027) తిరిగి సర్‌కార్యవాహగా ఎన్నుకున్నారు.**




రామలల్లా ప్రాణప్రతిష్ఠ అన్న చారిత్రిక సందర్భంలో సమాజం అందులో చురుకుగా పాలు పంచుకున్న విషయం అందరి అనుభవంలోకి వచ్చిందేనన్నారు. ఎన్నికలపై విలేకరులు అడిగిన ఒక ప్రశ్నకు సమాధానమిస్తూ, ఎన్నికలనేవి ప్రజా స్వామ్యానికి పెద్ద పండుగ వంటివని సర్‌కార్యవాహ పేర్కొన్నారు. దేశ ఐక్యతను, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేయడం, పురోగతి వేగాన్ని నిలిపి ఉంచడం అత్యవసరమన్నారు. నూటికి నూరు శాతం పోలింగ్ గురించి సంఘ స్వయంసేవకులు సమాజంలో జన జాగరణను నిర్వహిస్తారు. వేర్పాటు వాదం, వైరం లేదా ఐక్యతకు వ్యతిరేక దిశలో జరిగే విభజనవాద యత్నాలకు అవకాశం లేకుండా సమాజం కూడా అప్రమత్తంగా ఉండాలని ఆయన అన్నారు.

ఆర్ఎస్ఎస్ చేసే పని దేశ వ్యాప్త జాతీయవాద ఉద్య మమని, ఒకే సమాజానికీ, ఒకే దేశానికి చెందిన ప్రజలం మనం అని ఆయన అన్నారు. విజయదశమి 2025 నాటికి పూర్ణనగర్, పూర్ణ మండల్, పూర్ణఖండ్ అన్న లక్ష్యాన్ని సాధించేందుకు సంఘ్ రోజువారీ శాఖలు, సాప్తాహిక్ మిలన్‌లకు ప్రణాళికలు సిద్ధం చేసింది. నేటి సమాజంపై ఆర్ఎస్ఎస్ చేసిన పని ప్రభావం సుస్పష్టంగా కనిపిస్తోంది కూడా అని ఆయన పేర్కొన్నారు. సంఘం పట్ల సమాజానికి గల అనుబంధానికి మేం ఎంతో కృతజ్ఞతాభావంతో ఉంటామన్నారు. సమాజం సంపూర్ణంగా ఐకమత్యం కావడమే సంఘం కల.

పర్యావరణ పరిరక్షణ, సామాజిక సమరసత వంటి కీలక అంశాలు మొత్తం సమాజం కోసమని, ప్రత్యేకించి ఏదో ఒక సంస్థ కోసం కాదని ఆయన పేర్కొన్నారు. సామాజిక వివక్ష, అస్పృశ్యత వంటి ఘటనలు సమాజంలో చోటు చేసుకుంటున్న విషయాన్ని గమనించామన్నారు. అయితే, వాటి ప్రభావం పట్టణ ప్రాంతాలపై అత్యంత స్వల్పం. చెరువులు, బావులు, ఆలయాలు, స్మశాన వాటికల

# అహల్యాబాయి హోల్కర్ త్రిశతాబ్ది జయంతి ఉత్సవాలు

*అహల్యాబాయి హెూల్కర్ త్రిశతాబ్ది జయంతి ఉత్సవాలను మే 31, 2024 నుంచి ఏప్రిల్ 2025 వరకు నిర్వహించనున్నారు. ధార్మిక స్థలాలను పునర్నిర్మించి, అణగారిన వారి ఆర్థిక స్వావలంబన కోసం తీవ్రంగా కృషి చేసిన అహల్యాబాయి గురించి సమాజానికి పెద్దగా తెలియదు. ఆమె పాలనకు సమాజంలోని అన్ని వర్గాల అభివృద్ధి, భద్రత గౌరవాన్ని కల్పించే సామరస్య ఆధారిత దార్శనికతే పునాది. కేవలం రాజ్యం, పాలనా వ్యవహారాలకే పరిమితం కాకుండా, అహల్యాబాయ్ దేశవ్యాప్తంగా ఉన్న ఆలయాలలో ధూపదీప నైవేద్యాలు, ఆర్థిక నిర్వహణ కోసం ఏర్పాట్లు చేశారు. శంకర భగవానుడి ప్రతినిధిగా పాలన సాగించిన ఆమె రాజముద్ర 'శంకర ఆజ్ఞవరున్' (శంకరుని ఆజ్ఞ మేరకు). దండయాత్రకు వచ్చిన ముష్కరులు ధ్వంసం చేసిన ఆలయాలను ఆమె పునరుద్ధరించారు. ఉత్తరాన*



*బద్రీనాథ్‌నుంచి దక్షిణాన రామేశ్వరం వరకు, పశ్చిమాన ద్వారక నుంచి తూర్పున పూరీ వరకూ ఆమె అనేక ఆలయాలను పునరుద్ధరించారు. దండయాత్రల కారణంగా ప్రాచీనకాలం నుంచి సంప్రదాయంగా వస్తున్న పుణ్యక్షేత్రాలు పునరుద్ధ రింపబడగా, తీర్థయాత్రికులు ఆమె కృషితో ఊపిరి పీల్చుకున్నారు. ఆమె చేసిన మహత్తరమైన కృషి కారణంగానే 'పుణ్యశ్లోక' బిరుదాంకితురాలయ్యారు. దేశవ్యాప్తంగా గల ఈ పవిత్ర ప్రదేశాల అభివృద్ధి ఆమెకు జాతీయ దృష్టిని ప్రతిబింబిస్తుంది.*

*అహల్యాబాయి గురించి దేశవ్యాప్తంగా అవగాహన కల్పించే ఉద్దేశ్యంతో పనులు ప్రారంభమయ్యాయని సర్‌కార్యవాహ దత్తాత్రేయ హొసబలె తెలిపారు. ఈ సందర్భంగా జరుగుతున్న అన్ని కార్యక్రమాలలో స్వయంసేవకులు, దేశవాసు లందరూ పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. అహల్యాబాయి చూపిన నిరాడంబరత మార్గాన్ని అవలంబించడం, సచ్ఛీలత, ధార్మికభావాలు, జాతీయతను అనుసరించడమే అహల్యాబాయికి నిజమైన నివాళి అని వారన్నారు.* ★

వంటి బహిరంగ ప్రాంతాల అందుబాటుకు సంబంధించి సమాజంలో వివక్ష ఉండ కూడదని ఆయన అన్నారు.

సందేశ్‌ఖాలీ ఘటనకు సంబంధించి అడిగిన ప్రశ్నకు సమాధానమిస్తూ, బాధిత మహిళల ప్రతినిధులు, ఈ దారుణ ఘటనలకు బాధ్యులైన వారి పట్ల కఠిన చర్య తీసుకోవాలని డిమాండ్ చేస్తూ భారత రాష్ట్రపతిని కలుసుకుని నివేదించిన విషయాన్ని తెలిపారు. సంఘ స్వయంసేవకులు, సంఘం స్ఫూర్తితో నడిచే సంస్థలన్నీ కూడా వారి న్యాయమైన డిమాండ్‌ను సమర్థిస్తున్నాయన్నారు. మైనారిటీ అన్న పదాన్ని విస్తృతంగా ఉపయోగించడం గురించి మాట్లాడుతూ, రాజకీయాలలో మైనార్టీవాద రాజ కీయాలను సంఘం వ్యతిరేకిస్తుందన్నారు. రెండవ సర్‌సంఘచాలక్ నుంచి సర్‌సంఘ్‌చాలక్ లందరూ కూడా ముస్లింలు, క్రైస్తవులతో చర్చల ద్వారా సమన్వయం సాధించేందుకు పని చేశారాన్నరు.

ఇటీవలే మణిపూర్‌లో చోటు చేసుకున్న అల్లర్లు, దారుణాలు అత్యంత బాధాకరమైనవని, అవి లోతైన గాయాలను చేశాయన్నారు. ఈ ఘటనలలో ప్రమేయం ఉన్న మైతీలు, కూకీలు అన్న రెండు సమాజాలతో ఆర్‌ఎస్ఎస్ కలిసి పనిచేస్తోందన్నారు. ఇరు వర్గాలకు చెందిన నాయకులతో చర్చల ద్వారా పరిస్థితులను సాధారణీకరించేందుకు ప్రయత్నించామని, అవి విజయవంతం కూడా అయ్యాయని ఆయన అన్నారు.

**సేవికా సమితి భాగస్వామ్యం:**

ప్రతినిధి సభలో రాష్ట్ర సేవికా సమితి ప్రతినిధులు కూడా చురుకుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా, సమితి కార్యకలాపాలకు సంబంధించిన వివరాల నివేదిక అందించారు. మహిళా సమన్వయ కార్యంలో భాగంగా రాష్ట్ర సేవికా సమితి సహా వివిధ సంస్థల



లోని క్రియాశీలక మహిళా కార్యకర్తలు 44 ప్రాంతాలలో 460మహిళా సదస్సులు నిర్వహించగా, ఇందులో సుమారు 5లక్షల 61వేల మంది మహిళలు పాల్గొన్నారు. సంఘ శతాబ్ది సంవత్సరానికి జరుగుతున్న సన్నాహక కోణంలో ఇది ముఖ్యమైంది. భారతీయ ఆలోచన, సామాజిక మార్పుకు జరుగుతున్న కృషిలో మహిళలకు చురుకైన భాగస్వామ్యాన్ని పంచడం దీని వెనుక ఉన్న లక్ష్యం. ★

# రామమందిరం నుంచి జాతీయ పునరుజ్జీవనం వరకు

**ఆర్‌ఎస్ఎస్. అఖిల భారతీయ ప్రతినిధుల సమావేశం మార్చి 15 నుంచి 17వరకు నాగపూర్‌లో జరిగింది. ఈ ప్రతినిధి సభ అయోధ్యలో శ్రీరామ్‌లల్లా విగ్రహ ప్రతిష్ఠకు సంబంధించిన తీర్మానాన్ని ఆమోదించింది. ఆ తీర్మాన పాఠాన్ని అందిస్తున్నాం.**

పుష్య శుక్ల ద్వాదశి, యుగాబ్ది 5125 (22 జనవరి 2024) నాడు శ్రీ రామజన్మభూమిలో శ్రీ రామ్‌లల్లా విగ్రహ పవిత్ర, ఘనమైన ప్రాణ ప్రతిష్ఠ అన్నది ప్రపంచ చరిత్రలోనే ఒక అపూర్వమైన సువర్ణ ఘట్టం. వందల సంవత్సరాల హిందూ సమాజ అవిశ్రాంత పోరాటం, త్యాగం, గౌరవనీయులైన సాధుసంతులు, దార్శనికుల మార్గదర్శకత్వంలో దేశవ్యాప్త ఉద్యమాలు, సమాజంలోని వివిధ వర్గాల సమిష్టి సంకల్పం ఫలితంగా ప్రతిఘటన కాలంలో ఒక సుదీర్ఘ అధ్యాయానికి సంతృప్తికర పరిష్కారం లభించింది.

పరిశోధకులు, పురావస్తు శాస్త్రవేత్తలు, మేధావులు, న్యాయప్రముఖులు, మీడియా, అమరవీరులైన కరసేవకులు, ప్రభుత్వం, పాలనా యంత్రాంగం సహా ఆందోళనలో పాల్గొన్న మొత్తం హిందూ సమాజాన్ని స్మరించుకోదగిన ఘట్టమిది. తమ జీవితంలో ఇంతటి మహత్తరమైన, పవిత్రమైన రోజును చూసే ఈ ఉత్కృష్టమైన అవకాశం కలగడం కూడా విశేషంగా ప్రస్తావించదగినది. ఈ పోరా టంలో ప్రాణాలర్పించిన అమరవీరులందరికీ అఖిల భారతీయ ప్రతినిధి సభ నివాళులు అర్పిస్తూ, పైన పేర్కొన్న ఇతరులందరికీ కృతజ్ఞతలు తెలుపుతోంది.

శ్రీరామమందిరంలో అభిమంత్రిత అక్షతల వితరణ ప్రచారంలో సమాజమంతా చురుకుగా పాల్గొన్నది. లక్షలాదిమంది రామభక్తులు అన్ని పట్టణాలు, గ్రామాలలోని కోట్లాది కుటుంబాలను కలుసుకుని పలకరించారు. జనవరి 22, 2024న కేవలం భారత్‌లోనే కాక ప్రపంచవ్యాప్తంగా ఘనమైన ఉత్సవాలను నిర్వహించారు. చిన్న చిన్న వీధుల్లో, గ్రామాల్లో ఊరేగింపుల వంటి స్వచ్ఛంద కార్య క్రమాలు, ఇంటింటా దీపోత్సవాలను నిర్వహించి, కాషాయజెండాలను అలంకరించడం, దేవాలయాలు, ధార్మిక ప్రదేశాలలో ప్రార్థనా వేడుకలు తదితర కార్యక్రమాలు సమాజంలో కొత్త శక్తిని నింపాయి.

ప్రాణ ప్రతిష్ఠనాడు అన్ని విశ్వాసాలు, వర్గాలు, సంప్రదాయాలకు చెందిన సాధు సంతులతో పాటుగా, సామాజిక జీవితంలో ధార్మిక, రాజకీయ రంగాలకు చెందిన అగ్రనాయకులు హాజరు కావడాన్ని శ్రీ అయోధ్య ధామ్ వీక్షించింది. ఇది శ్రీరాముని విలువల ఆధారంగా సమరసమైన, వ్యవస్థీకృతమైన జాతీయ జీవితాన్ని నిర్మించడానికి తగిన వాతావరణాన్ని సూచిస్తుంది. ఇది భారతదేశ జాతీయ పునరుజ్జీవన యుగ ప్రారంభానికి ఒక గొప్ప నాంది కూడా. శ్రీ రామ జన్మభూమిలో రామ్‌లల్లా ప్రాణ ప్రతిష్ఠతో సమాజం అనుభవించిన పరాయి పాలన, దానిపై వ్యతిరేక పోరాటంలోనూ తలెత్తిన ఆత్మవిశ్వాస లేమి, ఆత్మవిస్మృతి నుండి సమాజం బయటపడుతున్న సంకేతాలు కనిపించాయి. మొత్తం సమాజం హిందూత్వ స్ఫూర్తిలో మునిగి, తన 'స్వ' (స్వీయత్వం)ని గుర్తించి, తదనుగుణంగా జీవిం చేందుకు సిద్ధమవుతున్నది.

సామాజిక బాధ్యతలకు కట్టుబడి ఉంటూ సమాజం, దేశం కోసం త్యాగం చేయడానికి మర్యాద పురుషోత్తముడైన శ్రీరాముని జీవితం మనకు ప్రేరణను ఇస్తుంది. విశ్వజనీనమైన, సర్వకాలాలకు వర్తించే శాశ్వతమైన ఆదర్శాలతో కూడిన ఆయన పాలన ప్రపంచ చరిత్రలోనే "రామరాజ్యం"గా వాసికెక్కింది. క్షీణిస్తున్న జీవిత విలువలు, మానవు లలో తగ్గుతున్న సంవేదనశీలత (సున్నితత్వం), పెరుగుతున్న విస్తరణవాద హింస, క్రూరత్వం వంటి సవాళ్లను ఎదుర్కొనేందుకు యావత్ ప్రపంచం నేటికీ అనుసరించదగిన భావన ఈ రామరాజ్య కల్పన.

శ్రీరామమందిర పునర్నిర్మాణ లక్ష్యం అర్థవంతం, సార్థకం అయ్యేలా, మర్యాదా పురుషోత్త ముడు శ్రీరాముని ఆశయాలను మన జీవితంలో నింపుకుని, ఆచరించేందుకు మొత్తం సమాజం సంకల్పించుకోవాలని ప్రతినిధి సభ అభిప్రాయ పడింది. శ్రీరాముని జీవితంలో ప్రతిఫలించిన త్యాగం, అనురాగం, న్యాయం, శౌర్యం, సద్భావన, నిజాయితీ తదితర శాశ్వత ధార్మిక విలువలను సమాజంలో తిరిగి నింపడం అత్యవసరం. వివిధ రకాల పరస్పర కలహాలు, భేదభావాలను రూపు మాపడం ద్వారా సామరస్యం ఆధారంగా పురు షార్థంతో కూడిన సమాజాన్ని నిర్మించడమే శ్రీరామునికి నిజమైన ఆరాధన అవుతుంది. సోదరభావంతో కర్తవ్య నిష్ఠ, విలువల ఆధారిత జీవనం, సామాజిక న్యాయాన్ని నిర్ధారించే సమర్థ వంతమైన భారత్‌ను నిర్మించవలసిందిగా అఖిల భారతీయ ప్రతినిధి సభ భారతీయులందరికీ పిలుపునిచ్చింది. దీని ఆధారంగా, సార్వత్రిక సంక్షేమానికి హామీ ఇచ్చే ప్రపంచ క్రమాన్ని పెంపొం దించడంలో భారతదేశం ప్రముఖ పాత్ర పోషిస్తుంది. ★

# బాల జాగృతి

## తెలుసుకుందాం

## పల్లికొండేశ్వర స్వామి ఆలయం - తిరుపతి



ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతి జిల్లా సురుటుపల్లె గ్రామంలో నెలకొని ఉన్న అతి పురాతనమైన శైవ క్షేత్రం శ్రీ పల్లికొండేశ్వర స్వామి ఆలయం. ఇక్కడ శివుడు లింగ రూపంలో కాక సశరీర రూపధారుడుగా దర్శనమివ్వడం విశేషం. పైగా సదా శివుడు కూడా శ్రీ మహావిష్ణువులా శయన భంగిమలో కనిపిస్తాడు. పరమశివుడు హాలాహలాన్ని సేవించినపుడు కొద్దిసేపు పార్వతీ దేవి ఒడిలో పడుకున్నట్లుగా ఇక్కడ విగ్రహం ఉంటుంది. విజయనగర సామ్రాజ్య పాలకులైన హరిహరబుక్కరాయలు క్రీ.శ. 1344-47 మధ్యకాలంలో ఈ ఆలయాన్ని నిర్మించినట్లు చారిత్రక ఆధారాల ద్వారా తెలుస్తోంది

## కథ | రాగి బిందె మహాత్మ్యం



గంగాపురం గ్రామంలో రామయ్య, సీతమ్మ అనే భార్యభర్తలు ఉండేవారు. వారికి కొంత పొలం ఉండేది.

వాళ్లిద్దరూ ఆ పొలంలో సాగు చేసుకుంటూ వచ్చిన ఆదాయంతో కష్టపడి జీవించేవారు.

కరణం దగ్గర తీసుకున్న అప్పు తీర్చవలసి రావడంతో వాళ్లకు ఏమీ మిగిలేది కాదు.

ఒకరోజు రామయ్య, సీతమ్మ పొలం దున్నుతుండగా నాగలికి గట్టిగా ఏదో తగిలింది. కష్టపడి మరికొంత తవ్వగా నేలలో ఒక రాగిబిందె దొరికింది. వాళ్లు ఆ బిందెను ఇంటికి తీసుకుని వచ్చారు.

బిందె మూత తెరవగానే అందులో నుంచి ఒక గంధర్వుడు బయటకు వచ్చి 'శాపవశాత్తూ నేను ఇందులో ఉండిపోయాను. నాకు విముక్తి కలిగించినందుకు మహిమ గల ఈ రాగిబిందెను మీకు కానుకగా ఇస్తున్నాను. ఇందులో మీరు కష్టపడి సంపాదించిన డబ్బువేస్తే మరుసటి రోజుకు అది రెట్టింపు అవుతుంది. అక్రమంగా, అన్యాయంగా సంపాదించిన డబ్బు వేస్తే మరుసటి రోజుకు అది సగం అయిపోతుంది. అదే ఈ రాగిబిందె మహాత్మ్యం' అని చెప్పి అదృశ్యమైపోయాడు.

ఆ రోజు రామయ్య, సీతమ్మ కష్టపడి సంపాదించిన డబ్బును అందులో వేశారు. మరుసటి రోజుకు అది రెట్టింపు అయింది. ఆ

## పద్యము

ఎడ్డెమనుష్యుఁడేమెఱుఁగు నెన్ని దినంబులు గూడియుండినన్
దొడ్డ గుణాఢ్యునందుఁగల తోరపు వర్తనలెల్లఁబ్రజ్ఞ నే
ర్పడ్డ వివేకి రీతి రుచిపాకము నాలుకగా కెఱుఁగనే?
తెడ్డది కూరలోఁగలయ ద్రిమ్మరుచుండిననైన భాస్కరా!

**భావం :** భాస్కరా! మూఢాత్ముడు గుణవంతుని వెంట తిరుగుచున్ననూ అతని సద్గుణములతో కూడిన నడవడికలు గుర్తించలేడు, జ్ఞాని గుర్తించగలడు. ఎలాగంటే కూరలో తిరుగుచున్న తెడ్డు ఆ రుచిని గుర్తించలేదు. కూర రుచి నాలుక గుర్తించును.

## శ్లోకము

'షడేతే మమ బాంధవాః'

'సత్యం మాతా పితా జ్ఞానం
ధర్మో భ్రాతా దయా స్వసా
శాంతిః పత్నీ క్షమా పుత్రః
షడేత మమ బాంధవాః'

**భావం :** సత్యం తల్లి, జ్ఞానమే తండ్రి, ధర్మమే సోదరుడు, దయయే సోదరి, శాంతియే పత్ని, క్షమా గుణమే పుత్రుడు. ఆ ఆరు లక్షణాలే నా బంధువులు.

## జత పరచండి

ఇక్కడున్న పదాలకు పక్కనున్న పదాల్లో ఏవి సరిపోతాయో కనుక్కోండి.

| | |
|---|---|
| ఆదరా | వాదోడు |
| చీకు | వెలుగులు |
| చేదోడు | బాదరా |
| చీకటి | మాటికీ |
| చీటికీ | చింత |

జవాబులు : ఆదరా-బాదరా, చీకు-చింత, చేదోడు-వాదోడు, చీకటి-వెలుగులు, చీటికీ-మాటికీ.

## భారత స్వాతంత్ర్య సమరయోధులు

### ప్రభుదాస్ పట్వారీ



ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధుడు, రాజకీయ నాయకుడు, గాంధేయవాది. 1909లో గుజరాత్ రాష్ట్రంలో జన్మించారు. మహాత్మా గాంధీ పిలుపు మేరకు క్విట్ ఇండియా ఉద్యమంలో చేరారు. ఉద్యమంలో భాగంగా అనేకసార్లు అరెస్ట్ అయ్యారు. స్వాతంత్ర్యానంతరం 1977–1980 మధ్యకాలంలో తమిళనాడు రాష్ట్రానికి గవర్నర్‌గా పనిచేశారు. గవర్నర్‌గా అట్టడుగు వర్గాల మహిళలకు సహాయం చేయడానికి, బాల్య వివాహాలను నిరోధించడానికి అనేక సంస్థలను ప్రారంభించడంలో సహాయం చేశారు. 1985లో తుదిశ్వాస విడిచారు.

## జనరల్ నాలెడ్జ్

1. భారత రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము ఏ రాష్ట్రానికి చెందిన వారు?
2. ధ్వని వ్యాప్తిని ఏ యూనిట్‌లో కొలుస్తారు?
3. ప్రపంచంలో అతి చిన్న దేశం ఏది?

జవాబులు : 1. ఒడిశా 2. డెసిబెల్స్ 3. వాటికన్ సిటీ



విధంగా వాళ్లు కష్టపడి సంపాదించిన డబ్బు రోజూ రెట్టింపు కావడంతో కొంత కాలానికి వాళ్లు ధనవంతులై సొంత ఇల్లు, పొలం, బంగారం అన్నీ కొనుక్కున్నారు.

ఈ విషయం తెలిసి రామయ్య దూరపు చుట్టం శరభయ్య చుట్టపుచూపుగా వచ్చి తిష్టవేసి, రహస్యంగా ఆ రాగిబిందెను ఎత్తుకుపోయాడు. శరభయ్య అందర్నీ మోసం చేసి అధిక వడ్డీలు వసూలు చేసి, అక్రమంగా సంపాది స్తుండేవాడు. నిరుపేదల దగ్గర వడ్డీలు గుంజి అన్యాయంగా సంపాదించిన డబ్బు రాగి బిందె లో వేయగా మరుసటి రోజుకు అది సగం అయిపోయింది. శరభయ్య లబోదిబోమంటూ మొత్తుకుంటూ మరికొంత డబ్బు వేయగా డబ్బుతో సహా బిందె మాయం అయిపోయింది. ★

## మెదడుకు మేత

**ఆకాశాన కొడవళ్లు వేలాడుతూ ఉంటాయి.. ఏమిటది?**

జవాబు : గబ్బిలాలు


## మంచిమాట

**మనలో ఆవేశం ముందడుగు వేసిన ప్రతిసారి, ఆలోచన రెండడుగులు వెనక్కి వేస్తుంది!**




# వారఫలాలు

25 -31 మార్చి 2024



సింహంభట్ల సుబ్బారావు
6300674054

**మేషం : అశ్విని, భరణి, కృత్తిక 1వ పాదం**

ప్రారంభంలో కొద్దిపాటి ఒడుదొడుకులు, సమస్యలు ఎదురైనా సర్దుబాటుకాగలవు. ఆదాయానికి లోటు ఉండదు. దీర్ఘకాలిక వివాదాలు పరిష్క రించుకుంటారు. వాహనాలు, ఇళ్లు కొనుగోలు చేస్తారు. వ్యాపారులకు లాభాలు కొంతమేర అందుతాయి. పారిశ్రామికవేత్తలు, కళాకారులకు ఆకస్మిక విదేశీపర్యటనలు. 25,26తేదీల్లో అనుకోని ప్రయాణాలు. మానసిక అశాంతి. కాలభైరవాష్టకం పఠించండి.

**వృషభం : కృత్తిక 2,3,4 పాదాలు, రోహిణి, మృగశిర 1,2 పాదాలు**

రాబడి సంతృప్తినిచ్చినా కొంతవరకూ అప్పులు కూడా చేయాల్సివస్తుంది. ఒక ఆసక్తికర సమాచారం అందుతుంది. విద్యార్థులు కోరుకున్న అవకాశాలు అందుకుంటారు. వ్యాపారులకు కొత్త భాగస్వాములు సమకూరతారు. ఉద్యోగులకు విధుల్లో ప్రతి బంధకాలు తొలగుతాయి. క్రీడాకారులు, రచయితలకు మరింత అనుకూలం. 27,28 తేదీల్లో దూర ప్రయాణాలు. కుటుంబంలో ఒత్తిళ్లు. నృసింహ స్తోత్రాలు పఠించండి.

**మిథునం : మృగశిర 3, 4 పాదాలు, ఆర్ద్ర, పునర్వసు 1, 2, 3 పాదాలు**

పరిచయాలు మరింత పెరిగి ఉత్సాహంగా గడుపుతారు. ఆలోచనలు కార్యరూపం దాలుస్తాయి. మీ పట్టుదలకు ప్రశంసలు అందుకుంటారు. ఉద్యోగార్థుల యత్నాలు సఫలం. వ్యాపారులకు లాభాలు ఉత్సాహాన్నిస్తాయి.ఉద్యోగులకు కలిసివచ్చే సమయం. రాజకీయవేత్తలు, కళాకారులకు అంచనాలు నిజం కాగలవు. 28,29తేదీల్లో వృథా ఖర్చులు. శారీరక రుగ్మతలు.లక్ష్మీనారాయణ స్తోత్రాలు పఠించండి.

**కర్కాటకం: పునర్వసు 4వ పాదం, పుష్యమి, ఆశ్లేష**

ఆదాయానికి మించిన ఖర్చులుఉంటాయి. అనుకున్న కార్యాలలో ఆటంకాలు. స్థిరాస్తి విషయంలో కొంత చికాకులు. శారీరక రుగ్మతలు బాధిస్తాయి. సోదరులనుంచి ఒత్తిళ్లు పెరుగుతాయి. విద్యార్థులు, నిరుద్యోగులు ఆశించిన ఫలితాలు రాక నిరాశచెందుతారు. కళాకారులు, సాంకేతిక నిపుణులకు సమస్యలు. 27,28 తేదీల్లో శుభవార్తలు. పాత స్నేహితులను కలుసుకుంటారు. గాయత్రీస్తోత్రాలు పఠించండి

**సింహం : మఖ, పుబ్బ, ఉత్తర 1వ పాదం**

అన్ని విధాలా అనుకూల సమయం. కొత్త కాంట్రాక్టులు అనూహ్యంగా దక్కించుకుంటారు. ఇంటి నిర్మాణాలు చేపడతారు. వ్యాపారులు పెట్టుబడులు అందుకుంటారు. ఉద్యోగులకు సంతోషకరమైన సమాచారం. పారిశ్రామికవేత్తలకు అరుదైన ఆహ్వానాలు. కళాకారులు, క్రీడాకారుల ఆశలు ఫలిస్తాయి. 30,31 తేదీల్లో ఆస్తివివాదాలు. ఆకస్మిక ప్రయాణాలు. సుబ్రహ్మణ్యాష్టకం పఠించండి.

**కన్య : ఉత్తర 2, 3, 4 పాదాలు, హస్త, చిత్త 1,2 పాదాలు**

కుటుంబంలో శుభకార్యాల హడావిడి. విద్యార్థుల నైపుణ్యం వెలుగులోకి వస్తుంది. ముఖ్య కార్యక్రమాలు అనుకున్న విధంగా సజావుగా సాగుతాయి. భూములు, వాహనాలు కొనుగోలు చేస్తారు. పరిశోధకులు, క్రీడాకారులు తమ నైపుణ్యతను నిరూపించుకుంటారు. 25,26 తేదీల్లో మనశ్శాంతి లోపిస్తుంది. అనారోగ్యం.నవగ్రహస్తోత్రాలు పఠించండి.

**తుల : చిత్త 3,4 పాదాలు, స్వాతి, విశాఖ 1,2,3 పాదాలు**

రాబడి కొంత అనుకూలిస్తుంది. ముఖ్య కార్యాలలో అవరోధాలు తొలగుతాయి. బంధువులతో సఖ్యత నెలకొంటుంది. ఆధ్యాత్మిక చింతన పెరుగుతుంది. స్థిరాస్తిపై అగ్రిమెంట్లు చేసుకుంటారు. ఉద్యోగులు విధుల్లో ఆటంకాలు అధిగమిస్తారు. కళాకారులు, సాంకేతిక నిపుణులు అనుకున్నది సాధిస్తారు. 29,30 తేదీల్లో వృథా ఖర్చులు. శారీరక రుగ్మతలు. అంగారక స్తోత్రాలు పఠించండి.

**వృశ్చికం : విశాఖ 4వ పాదం, అనూరాధ, జ్యేష్ఠ**

సానుకూల పవనాల మధ్య ముందడుగు వేస్తారు. ఆత్మీయులు, శ్రేయోభిలాషుల సలహాలు, సూచనల మేరకు కొన్ని కార్యాలు పూర్తి చేస్తారు. వ్యాపారులు పురోగతి సాధిస్తారు, పెట్టుబడులు అందుతాయి. పారిశ్రామిక, రాజకీయవేత్తలకు శ్రమానంతరం ఫలితం ఉంటుంది. రచయితలు పురస్కారాలు అందుకుంటారు. 29,30 తేదీల్లో దూరప్రయాణాలు. శారీరక రుగ్మతలు. శివాష్టకం పఠించండి.

**ధనుస్సు : మూల, పూర్వాషాఢ, ఉత్తరాషాఢ 1వ పాదం**

చేపట్టిన కార్యాలలో కొంత జాప్యంతో పూర్తి కాగలవు. ఆదాయం ఆశాజనకంగా ఉంటుంది. విద్యార్థులు ప్రతిభను చాటుకుంటారు. ఆస్తుల విషయంలో అగ్రిమెంట్లు చేసుకుంటారు. వ్యాపారులు కొంతమేర లాభాలు ఆర్జిస్తారు. క్రీడాకారులు, పారిశ్రామికవేత్తలకు అవకాశాలు పెరుగుతాయి. 25,26 తేదీల్లో బంధువిరోధాలు. మానసిక అశాంతి. దేవీస్తోత్రాలు పఠించండి.

**మకరం : ఉత్తరాషాఢ 2,3,4 పాదాలు, శ్రవణం, ధనిష్ఠ 1, 2 పాదాలు**

కొత్త వ్యక్తులతో పరిచయాలు సంతోషం కలిగిస్తాయి. వాహనయోగం. విద్యార్థులు ఆశించిన అవకాశాలు దక్కించుకుంటారు. వ్యాపారులు పెట్టుబడులు సమకూర్చుకుంటారు. ఉద్యోగులకు కొత్త హోదాలు వచ్చే అవకాశం. రాజకీయవేత్తలు, సాంకేతిక నిపుణులకు సమస్యలు కొన్ని తీరతాయి. 27.28 తేదీల్లో మానసిక అశాంతి. కుటుంబంలో ఒత్తిడులు. శ్రీకృష్ణాష్టకం పఠించండి.

**కుంభం : ధనిష్ఠ 3,4 పాదాలు, శతభిషం, పూర్వాభాద్ర 1,2,3 పాదాలు**

ముఖ్యమైన కార్యాలు సమయానికి పూర్తి కాగలవు. రాబడి ఆశాజనకంగా ఉంటుంది. కొన్ని ఇబ్బందులు, సమస్యల నుంచి బయటపడతారు. దైవారాధనలో పాల్గొంటారు. ఉద్యోగులకు ప్రమోషన్లు. కళాకారులకు అప్రయత్న కార్యసిద్ధి. క్రీడాకారులు, పరిశోధకులకు శుభవార్తలు అందుతాయి. 28,29 తేదీల్లో ఆరోగ్య సమస్యలు. ఖర్చులు అధికం. కనకదుర్గాదేవి స్తోత్రాలు పఠించండి.

**మీనం : పూర్వాభాద్ర 4వ పాదం, ఉత్తరాభాద్ర, రేవతి**

ప్రముఖుల నుంచి ముఖ్య సందేశం అందుతుంది. రాబడి సంతృప్తికరంగా ఉంటుంది. విద్యార్థులకు అనుకున్న ఫలితాలు దక్కే అవకాశం. భూములు, వాహనాలు సమకూర్చుకుంటారు. వ్యాపారులు మరింతగా లాభాలు ఆర్జిస్తారు. పారిశ్రామికవేత్తలు, కళాకారులకు సత్కారాలు. క్రీడాకారులకు మరింత అనుకూల పరిస్థితులు ఉంటాయి. 30,31 తేదీల్లో మానసిక అశాంతి. శారీరక రుగ్మతలు. శ్రీరామరక్షా స్తోత్రాలు పఠించండి.

# పదరసం-457

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | | | 2 | | | 3 | | 4 | 5 |
| | | | 6 | 7 | | | | | |
| 8 | | 9 | | | | | | 10 | |
| | | | | | 11 | | | | |
| | 12 | | | 13 | | | | 14 | 15 |
| 16 | | | | | | | 17 | | |
| 18 | 19 | | 20 | | 21 | | | | |
| | | | | | | | 22 | | |
| 23 | | | | | 24 | | | | |
| | | | 25 | | | | 26 | | |

## ఆధారాలు

**అడ్డం**

1) చేసిన కష్టానికి లభించేది (4)
4) మామిడి (2)
6) ఒక తెలుగుపద్య వృత్తం (5)
8) కంటి అంజనం (3)
10) సువాసన (2)
11) పూర్తి సమగ్రం సరిగాలేదు (4)
12) ప్రతిదానికి సరేనంటే ఇలా అంటారు (5)
14) తిరగబడ్డ తిలకం (2)
18) ..తప్పకుండా అంటే దేనినీ వదలకుండా (2)
20) పిలవకుండానే జొరబడే అపరిచిత వ్యక్తి (5)
22) నిరాధారమైన కల్పిత కథ అయితే బిబి పురాణం అంటారు (3)
23) వేగం, దిశల నియంత్రణకోసం నౌకలకు ఉండేది (4)
24) కాంక్ష (3)
25) .. ముంచడమంటే నమ్మించి ద్రోహం చేయడం (3)
26) ప్రణాళిక సరిగాలేదు (3)

**నిలువు**

1) పగ తీర్చుకోవడం (4)
2) పనిచేయడానికి అక్రమంగా తీసుకునే సొమ్ము (2)
3) రాక్షసత్వం లాంటిది (4)
5) విస్తారం (3)
7) ఖాతా (2)
9) ..ధోరణి అంటే విషయం పూర్తిగా చెప్పకుండా తప్పించుకోవడం (4)
10) కుదువ (3)
11) పిల్ల (2)
13) చప్పట్లతో పిల్లల్ని మురిపిస్తూ ఇలా అనడం రివాజు (3)
15) ఇంచుమించు సరి సమానంగా ఉంటే ఇలా అంటారు (4)
16) లోకజ్ఞానం తెలియని పల్లెవ్యక్తి (2)
17) అర్థందాగిఉన్న చిక్కు ప్రశ్న (5)
19) చాకచక్యమైన తెలివి (4)
20) ఎడతెగని ఆలోచన, సంగీత సాధనలోని విశేషం (4)
21) సుల్తానులతో జరిగిన బిబి యుద్ధం విజయనగర సామ్రాజ్య అంతానికి దారి తీసింది (4)

## పదరసం - 456 సమాధానాలు

| | | | | | | | | | |
|---|---|---|---|---|---|---|---|---|---|
| పే[1] | రో | ల | గం[2] | | క[3] | ఠో | రం[4] | | స్థా[5] |
| చీ | | | ద[6] | ప్ప | ళం | | పు | | వ |
| క్రో[7] | రం | టి[8] | కం | | కం[9] | డ[10] | కా | వ | రం |
| రు | | ప్ప | | తో[11] | | అం | | | |
| | పై[12] | ణి | కు | డు | | | | ఎ[13] | ర |
| | ఢూ | | | దొం | | ఓ[14] | ర | గా | |
| శా[15] | ర్యం | | అం[16] | గ | లా | ర్చు | | ది | |
| న | | న[17] | | లు | | క్రొ[18] | ర | గా | ని[19] |
| కు[20] | చే | లు | డు | | బో[21] | ను | | | వా |
| డు | | డు | | కే[22] | లు | | ర[23] | వ | ళి |

## 'జాగృతి' నిర్వహించిన స్వర్గీయ కొండపాక కిషన్‌రావు స్మారక నవలల పోటీలో ప్రథమ బహుమతి పొందిన రచన

జీవన శైలి మార్పు ఫలితం ఏమిటి? తీరిక లేని జీవితాలలో మిగిలినదేమిటి?
అద్దె గర్భాల అన్వేషణ ఆధునిక కాలానికి అనివార్యమా?






ధారావాహికగా అతి త్వరలో
మీ ముందుకు వస్తోంది...

రచన: సంబరాజు లీల (లట్టుపల్లి)



# లాఠ్‌మార్

మనం ఏ పండుగ జరుపుకున్నా దానికి లోతైన భావన ఉంటుంది. ఒక పరమార్థం ఉంటుంది. హోలీ పండుగ కూడా అలాంటిదే. శ్రీమహా విష్ణువు హిరణ్యకశిపుని మీద విజయం సాధించినందుకు గుర్తుగా ఆ పండుగను ఆనందోత్సాహాలతో జరుపుకుంటాం. అంటే చెడు మీద మంచి సాధించిన విజయానికి గుర్తుగా పండుగ చేస్తారు. పైగా భారతీయ వైవిధ్యానికి తగ్గట్టు ఒక్కొక్క చోట ఒక్కొక్క ప్రాధాన్యం కనిపిస్తుంది. అందుకు చక్కని ఉదాహరణ లాఠ్‌మార్ హోలీ. ఉత్తర ప్రదేశ్‌లోని మధుర అంటే శ్రీకృష్ణభగవానుడు నడయాడిన చోటని మన నమ్మకం. అక్కడే ఉన్న నందగావ్, బార్సానా గ్రామాల వారు మాత్రమే ఈ లాఠ్‌మార్ హోలీ జరుపుకుంటారు. మిగతా దేశంలో ఏ రోజు హోలీ ఉంటుందో ఇక్కడా అదే రోజు ఈ పండుగ జరుగుతుంది. ఈ ఉత్సవంతో రాధాకృష్ణుల ప్రేమగాథ ముడిపడి ఉంది. బార్సానాలోనే రాధ ఉండేది. ఆమెను, ఆమె స్నేహితురాండ్రను ఆటపట్టించడానికి కృష్ణుడు నందగావ్ నుంచి వచ్చేవాడనీ, వీరి ఆటలు సాగనివ్వకుండా వెనక్కి పంపించేవారనీ కథ. ఇప్పుడు కూడా ఏటా హోలీకి ఇదే దృశ్యాన్ని రెండు గ్రామాల వారు ప్రదర్శిస్తూ ఉంటారు. కానీ ఇప్పుడు చిన్న మలుపు మాత్రం ఉంది. నందగావ్ నుంచి వచ్చి బార్సానా వారిని ఆటపట్టించబోయి తానే దొరికి పోయిన పురుషులు ఎవరైనా ఉంటే ఒక పని చేయాలి. మహిళ వేషం ధరించి అందరి ఎదుట నర్తించాలి.




పాఠకులకు, ఏజెంట్లకు
రచయితలకు
ప్రకటనకర్తలకు
హిందూ బంధువులకు
హోలీ
శుభాకాంక్షలు



From: JAGRITI Telugu Weekly
Jagriti Bhavan, H.No.3-4-228/4/1, Lingampally,
Kachiguda, Hyderabad-500027; email: jagritiweekly@gmail.com


Publishing on Every Thursday; Posting on Every Friday & Saturday
Postal Regn. No. HSE/1052/2024-2026; RNI Regd. No. 3270/57.
Volume : 76 Issue : 20



# జాతీయ భావాలను మేల్కొల్పే ఉత్తమ సాహిత్యం
# మీరు తప్పక చదివి, పదిమందిచే చదివించదగిన పుస్తకాలు
















వెల : ₹.220/- | వెల : ₹.200/- | వెల : ₹.390/- | వెల : ₹.250/- | వెల : ₹.250/-
















వెల : ₹.360/- | వెల : ₹.90/- | వెల : ₹.200/- | వెల : ₹.100/- | వెల : ₹.150/-












వెల : ₹.999/- | వెల : ₹.395/- | వెల :₹.495/- | వెల : ₹.799/- | వెల : ₹.599/-

**పై పుస్తకములకు మరియు క్రొత్త, పాత నవయుగ భారతి ప్రచురణలకై సంప్రదించండి**

ఫోన్ ద్వారా మీకు కావలసిన పుస్తకాలు తెలియజేయండి! రిజిష్టరు పోస్టులో అందుకోండి!!

సాహిత్య నికేతన్ : 3-4-852, కేశవనిలయం, బర్కత్‌పురా, హైదరాబాద్ -27.
040-27563236, 9290127329

సాహిత్య నికేతన్ : ఏలూరు రోడ్, గవర్నరు పేట, విజయవాడ - 2, దూరవాణి : 8333812687